అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 10-02-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

www.navatelangana.com

సంపుటి : 8 సంచిక : 340 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 10 పేజీలు | వెల : 6.50



అమృత కాలం కాదు..విష కాలం

మతం ఆయుధంగా రాజ్యాంగంపై బీజేపీ దాడి



- ఆహార సబ్సిడీకి బడ్జెట్‌లో 90 వేల కోట్ల కోత : బృందా కరత్

న్యూఢిల్లీ : అమృత కాలం అంటూ బీజేపీ చేస్తున్న నినాదంపై సీపీఐ(ఎం) స్పందించింది. దీనిని విష కాలంగా అభివర్ణించాలని తెలిపింది. రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని ఆయుధంగా వాడుకుంటూ దేశ రాజ్యాంగంపై దాడిని బీజేపీ ప్రారంభించిందని ఆరోపించింది. " తమ ప్రభుత్వం పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నదని ప్రధాని మోడీ చెప్తున్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఆహార సబ్సిడీకి రూ. 90 వేల కోట్ల కోత విధించారు. ఇది అమృత కాలం కాదు.. విష కాలం" అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్ అన్నారు. త్రిపురలోని అమర్‌పుర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. వారు (బీజేపీ) రాజకీయాలతో మతాన్ని కలుపుతున్నారని అన్నారు. వారి హిందూత్వ భావజాలానికి హిందూ మతానికి సంబంధం లేదని తెలిపారు. ఎన్నికల్లో ప్రయోజనాల కోసం మన ప్రజల మధ్య విభజన తీసుకురావడానికి ఇది ఒక రాజకీయ ఆయుధం అని అన్నారు. రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేస్తూ అధికార బీజేపీ బుల్డోజర్ రాజకీయాలను నడిపిందని ఆరోపించారు. భారత దేశ ప్రజాస్వామ్య పునాదిని కాషాయ పార్టీ నాశనం చేస్తున్నదన్నారు. అనామక ఎలక్టోరల్ బాండ్లను జారీ చేస్తూ బీజేపీ కోట్ల రూపాయలను పోగు చేసుకుంటున్నదని బృందా కరత్ ఆరోపించారు.

"ఆదివాసుల హక్కుల కోసం ...5లో

లోపాలుంటే సరిచేస్తాం..

ధరణిని రద్దుచేయం

ప్రగతిభవన్‌ను బాంబులతో పేల్చడమే కాంగ్రెస్ విధానమా? : శాసనసభలో మంత్రి కేటీఆర్

- పద్దులపై చర్చ సందర్భంగా శ్రీధర్‌బాబుపై మంత్రి ఫైర్





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ధరణి పోర్టల్‌లో ఏమైనా లోపాలుంటే సరిచేస్తాం గానీ, దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయబోమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. ఆర్టీఐ చట్టాన్ని కమీషన్ల వసూలు కోసం వాడుకుంటున్నవారికి, దాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వాన్ని, ప్రయివేటు వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేసేవాళ్లకు ధరణి పోర్టల్ ఇబ్బందిగా మారిందని ఎద్దేవాచేశారు. అందుకే వారు గొంతులు చించుకుంటున్నారని విమర్శించారు. ఆ పోర్టల్ రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉందని చెప్పారు. గురువారం శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతుండగా మంత్రి కేటీఆర్ జోక్యం చేసుకుని మాట్లాడారు. దీంతో పరిస్థితి కేటీఆర్ వర్సెస్ దుద్దిళ్ల అన్నట్టుగా తయారైంది. కేటీఆర్ మాట్లాడుతూ.. ధరణిని రద్దు

...2లో

సింగరేణిపై కేంద్రం కుట్రలను భగ్నం చేస్తాం..

కార్మికులు, రాజకీయ పక్షాలతో కలిసి ఐక్య ఉద్యమాలు...

- బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తాం :అసెంబ్లీలో మంత్రి కేటీఆర్

వివరాలు 2లో..

జైలుకైనా పోతాం..

జాగాలను వదలం

ఎన్నికలకు ముందే..ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలి





- డబుల్ ఇండ్లు ఎప్పుడిస్తారో చెప్పాల్సిందే
- పోడు భూములపై దాగుడుమూతలొద్దు : ప్రజాసంఘాల పోరాట వేదిక ధర్నాలో వక్తలు
- అసెంబ్లీ ముగిసేలోపే సమస్యలు పరిష్కరించాలి :ఎస్ వీరయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'పోరాడుదాం..పేదలకు ఇండ్లు, ఇంటి జాగాలు ఇచ్చేంత వరకు.. పోరాడుదాం, పోరాడుదాం.. ఇవ్వాలి అందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు .. ఇవ్వాలీ, ఇవ్వాలి..ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న పేదలందరికీ పట్టాలు..ఇవ్వాలి.. ఇవ్వాలీ..కష్టజీవులపై పోలీసు నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడుదాం..పోరాడుదా'మంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు.. సర్కారిచ్చిన హామీలు అమలు చేయకపోతే ఉద్యమం తప్పదంటూ హెచ్చరికలు.. ముందస్తు అరెస్టులా? సిగ్గు..సిగ్గు అంటూ స్లోగన్స్. పేదలంటే అలుసా?..పెద్దలంటే ప్రేమా? అంటూ పిడికిళ్లు బిగించి గొంతెత్తిన మహిళలు.. తమ బతుకు బాధలతో ఉయ్యాల, బతుకమ్మ పాటలు పాడుతూ ఆడిన స్త్రీలు. వెరసి..పేదల బాధలన్నీ హైదరాబాద్‌కు మోసుకొచ్చిన శ్రమజీవుల నినాదాలతో గురువారం ధర్నా చౌక్ దద్దరిల్లింది. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపులో భాగంగా నిర్వహించిన ధర్నాలో ప్రజాసంఘాల నేతలు మాట్లాడారు. వేదిక నాయకులు చుక్కా రాములు, జి నాగయ్య, పోతినేని సుదర్శన్, కెఎన్ ఆశాలత అధ్యక్ష వర్గంగా ఉన్నారు.ఇంటి జాగాలు, సాగు భూముల కోసం పేదలు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని నెలలుగా పోరాడుతున్నారని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య చెప్పారు. వరంగల్‌లో ప్రారంభమైన

...5లో

మోగిన ఎమ్మెల్సీ నగారా

తెలుగు రాష్ట్రాల్లో 14 స్థానాలకు ఎన్నికలు



- తొమ్మిది స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- తెలంగాణలో చెరొక స్థానానికి పోలింగ్

వివరాలు 5లో..

ఆయిల్ ట్యాంకు శుభ్రం చేస్తుండగా..

ఏపీలో ఊపిరాడక ఏడుగురు కార్మికులు మృతి

2లో..





ఉత్తరాఖండ్‌లో పేపర్ లీక్ నిరసనపై

లాఠీచార్జ్..

ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై సీబీఐ దర్యాప్తునకు నిరుద్యోగ యువత డిమాండ్

- అవకతవకలపై ఆందోళనకారుల్లో పెల్లుబికిన ఆగ్రహం
- పోలీసుల వీరంగం..పలువురికి గాయాలు



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో నిరుద్యోగ యువత ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకులకు వ్యతిరేకంగా వారు చేసిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ ఆందోళనల్లో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. నిరుద్యోగ యువత ఆందోళన చేస్తున్న డెహ్రాడూన్‌లోని గాంధీ పార్క్ వద్దకు పోలీసులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టడానికి పోలీసులు వారిపై లాఠీచార్జ్ జరిపారు. పోలీసు చర్యతో పలువురు యువకులు గాయపడ్డారు. ఉత్తరాఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన వివిధ నియామక పరీక్షలలో చోటు చేసుకున్న అవకతవకలపై సీబీఐ ద్వారా దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ యువత డెహ్రాడూన్‌లో బుధవారమే ధర్నాకు దిగింది. నియామక పరీక్షల్లో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా వారు నినాదాలు వినిపించారు. అయితే, వారి ధర్నాను బలవంతగా ఎత్తివేయడానికి పోలీసులు ప్రయత్నించారు. పోలీసుల చర్య నిరసనకారుల్లో ఆగ్రహాన్ని తెప్పించింది. తమ డిమాండ్లను వినిపించడానికే డెహ్రాడూన్ రోడ్డును దిగ్బంధించినట్టు రాష్ట్ర నిరుద్యోగ సంఘం అధ్యక్షుడు బాబీ పన్వార్ తెలిపారు. " యువత చాలా ఆగ్రహంగా ఉన్నది. పోలీసులు లాఠీ చార్జీ చేశారు. కొందరిని నిర్బంధించి విడిచిపెట్టారు. రాష్ట్రంలో రిక్రూట్‌మెంట్ స్కామ్‌లలో, నియామక సంస్థలపై సీబీఐ దర్యాప్తునకు మేము

...5లో

కేంద్రం ఆర్టీసీని

అమ్మేయమంటోంది



ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రశ్నకు ఆర్థికమంత్రి హరీశ్‌రావు సమాధానం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వరంగంలోని ఆర్టీసీని అమ్మేస్తే, ప్రోత్సాహకాలు ఇస్తామని కేంద్రప్రభుత్వం పదే పదే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాస్తున్నదని ఆర్థిక మంత్రి టీ హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం ఉన్నది కాబట్టే, ఆర్టీసీకి ఏటా రూ.1,500 కోట్లు గ్రాంటుగా ఇస్తూ సంస్థను పరిరక్షిస్తున్నామని చెప్పారు. గురువారం శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆర్టీసీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీల చెల్లింపు, కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తున్న స్క్రాప్ చట్టం ద్వారా ఆర్టీసీలో 3వేలకు పైగా బస్సులు తగ్గిపోతున్న అంశాలను సభలో ప్రస్తావించి, ఆర్థికమంత్రి సమాధానం ఇవ్వాలని కోరారు. దీనిపై మంత్రి హరీశ్‌రావు పై విధంగా స్పందించారు.

రాష్ట్రంలో కేసీఆర్ లేకుండా ఇంకే ప్రభుత్వం ఉన్నా, ఆర్టీసీని ఇప్పటికే అమ్మేసి ఉండేవారని వ్యాఖ్యానించారు. కానీ సీఎం కేసీఆర్ ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకు కట్టుబడి ఉన్నారని చెప్పారు.



ఈ సీజన్‌లో పసుపు ధర అమాంతం పడిపోయింది. గతేడాదితో పోల్చితే ఏకంగా సగానికి రేటు పడిపోవడం రైతన్నలను తీవ్రంగా కలిచివేస్తోంది. గతేడాది ఈ సమయానికి రూ.8,500 పలికిన క్వింటా ధర.. ప్రస్తుతం కేవలం రూ.4000-రూ.4200 పలుకుతోంది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు.. ఈ యేడాది భారీ వర్షాల వల్ల పంట దిగుబడి తగ్గిపోయిందని దిగులు చెందుతున్న రైతులకు మార్కెట్‌లో ధర తీవ్ర కలవరం పెడుతోంది.

పసుపు రేటు ఢమాల్

సగానికి పడిపోయిన పసుపు ధర

- రెండు విధాలుగా రైతాంగానికి నష్టం
- ఈ యేడు తగ్గిన దిగుబడి
- సాగు తగ్గించుకుంటాం : రైతన్నలు



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రస్తుతం నిజామాబాద్ మార్కెట్‌లో గరిష్టంగా క్వింటాకు కేవలం రూ.5910 మాత్రమే పలకడం గమనార్హం. ఒక పసుపు డ్రమ్ము ఉడికించే వరకు రైతుకు అన్నీ ఖర్చులు కలుపుకుని రూ.3,700 అవుతుంటే.. మార్కెట్‌లో ప్రస్తుతం రూ.2,500 వరకు మాత్రమే వస్తోందని రైతులు వాపోతున్నారు. ఈ విధంగా డ్రమ్ము పసుపుకు రూ.1200 వరకు నష్టపోతున్నామని, ఇకపై మెల్లిమెల్లిగా సాగు తగ్గిస్తామని రైతులు పేర్కొంటున్నారు. నిజామాబాద్ జిల్లాలో ఈ యేడాది 30 వేల ఎకరాల్లో పసుపు పంట సాగయ్యింది. సాధారణంగా 35 వేల ఎకరాల వరకు పంట సాగవ్వాల్సి ఉండగా.. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. అయితే ఈ యేడాది అధిక వర్షాలు రైతును నిండాముంచాయి. అధిక వర్షాల వల్ల పంటలోకి నీరు చేరి దుంప తెగుళ్లు సోకి ఆ ప్రభావం దిగుబడిపై పడింది. ఏదో విధంగా పంటను కాపాడుకుని తీరా మార్కెట్‌కు పంట తీసుకొస్తే మార్కెట్‌లో ధరలు అమాంతం పడిపోయాయి. ఓ వైపు పెద్దఎత్తున పంట వచ్చి మార్కెట్ చేరుతుంటే.. మరోవైపు మార్కెట్‌లో ధర తగ్గింది. ప్రస్తుతం నిజామాబాద్

...2లో

హైకోర్టుల్లో దాదాపు

60 లక్షల కేసులు పెండింగ్

సుప్రీంలో 69 వేలకు పైనే : రాజ్యసభలో కేంద్రం



న్యూఢిల్లీ : భారత్‌లోని ఉన్నత న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు లక్షల సంఖ్యలో పేరుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా 25 హైకోర్టులలో దాదాపు 60 లక్షల వరకు కేసులు, సుప్రీంకోర్టులో 69 వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని కేంద్రం రాజ్యసభలో వెల్లడించింది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారాన్ని పేర్కొంటూ కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెణ్ రిజిజు లిఖితపూర్వక సమాధానాన్ని ఇచ్చారు. ఈ సమాచారం ప్రకారం.. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నాటికి భారత సర్వోన్నత న్యాయస్థానంలో 65,511 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే, హైకోర్టులలో 59,87,477 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అలహాబాద్ హైకోర్టులో అత్యధికంగా 10.30 లక్షల కేసులు తుది తీర్పు కోసం ఎదురు చూస్తున్నాయి. సిక్కిం హైకోర్టులో అత్యల్పంగా 171 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

నవతెలంగాణ

లోపాలుంటే సరిచేస్తాం.. ధరణిని రద్దు చేయం

(మొదటిపేజీ తరువాయి)

చేయడం, ప్రగతి భవన్‌ను బద్దలు కొట్టడం, బాంబులతో పేల్చేయాలనడం కాంగ్రెస్ విధానామా? అని కాంగ్రెస్ సభ్యులను ప్రశ్నించారు. ఆరేండ్లలో 30 లక్షల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు అయ్యాయనీ, ధరణి తెచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 23.92 లక్షల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ పూర్తయ్యాయని వివరించారు. ధరణిలోని చిన్నచిన్న లోపాలను భూతద్దంలో పెట్టి చూపించడాన్ని మానుకోవాలని హితవు పలికారు. ధరణిని రద్దు చేయడమే కాంగ్రెస్ పార్టీ విధానమైతే స్పష్టం చెప్పాలని అడిగారు. ఆ పార్టీ హయాంలో లంచం లేకుండా రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయకుండా రైతులను రాక్షసంగా ఇబ్బంది పెట్టినట్టే ఇప్పుడు కూడా ఇబ్బంది పెట్టాలనుకుంటున్నారా? అదే అయితే చెప్పండి? అని ప్రశ్నించారు. ఏదో అవకాశం దొరికింది..రాజకీయంగా చేయాలిగనుక విమర్శ చేద్దామనుకునే ధోరణి విడనాడి అర్థవంతంగా చర్చలో పాల్గొనాలని హితవు పలికారు. ఫార్మాసిటీకి రైతుల నుంచి రూ.8 లక్షల భూమిని తీసుకుని రూ.1.38 కోట్లకు ప్రభుత్వం ఎక్కడ అమ్మిందో ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు. సభను పక్కదోవ పట్టించే వ్యాఖ్యలు చేయొద్దన్నారు. అసత్యపు మాటల్ని వెనక్కి తీసుకోవాలని దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరారు. ఒకవేళ ఆయన వెనక్కి తీసుకోకపోతే రికార్డుల నుంచి తొలగించాలంటూ స్పీకర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రగతి భవన్‌ను పేల్చేయాలని ఆ పార్టీ అధ్యక్షుడు దుర్మార్గంగా మాట్లాడుతున్నారనీ, ఆయన్ను సమర్థించేలా సభలో కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతున్నారని విమర్శించారు. అసలు ఆ పార్టీకి అంటూ ఒక వైఖరి ఉందా?అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల నోట్లో నుంచి ఒక్క పాజిటివ్ మాట కూడా రావడం లేదని విమర్శించారు. అందుకే అది ఎక్కడా కాకుండా పోతుందనీ, వారికి ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావడం లేదని చెప్పారు. ఇప్పటికైనా ఆ పార్టీ తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు.

టైటిల్ గ్యారంటీ యాక్టు తేవాలి : దుద్దిళ్ల

రాష్ట్రంలో టైటిల్ గ్యారంటీ యాక్టు తేవాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. ధరణి సమస్యల పరిష్కారంపై సూచనలు, సలహాల కోసం అఖిలపక్షం సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. మాజీ సైనికుల భూములను నిషేధితజాబితా నుంచి తొలగించాలని కోరారు. ఆధార్ అనుసంధానం లేకుండా హక్కుల మార్పిడి జరగడం లేదని చెప్పారు. ఒకే డాక్యుమెంట్ ద్వారా గిఫ్ట్ ఇచ్చేలా చూడాలన్నారు. గుంట భూమి వివాదంలో ఉన్నా మొత్తం ఆ సర్వేనెంబర్లన్నింటినీ బ్లాక్‌లిస్టులో పెట్టడం తగదన్నారు. అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరించాలని కోరారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన భూములను తీసుకుని ఆక్షన్ చేయడం సరిగాదన్నారు. హరితహారం కోసం అసైన్డ్ భూములు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం భూములను లాక్కుని కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నదని ఆరోపించారు. ఫార్మాసిటీలో రూ.8 లక్షలకు సేకరించిన భూమిని రాష్ట్ర సర్కారు రూ.కోటీ 38 లక్షలకు అమ్ముకున్నదని ఆరోపించారు. ప్రభుత్వం సేకరించిన భూములను తిరిగి రైతులకు అప్పగించాలని కోరారు. ల్యాండ్ సర్వే కోసం కేంద్ర ప్రభుత్వం రూ.83 కోట్లను రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిందనీ, ఇంత వరకు సర్వే ఎందుకు మొదలు పెట్టలేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ల్యాండ్ సర్వే దాదాపు పూర్తికావచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్తరేషన్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. రైసుమిల్లర్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి కొనుగోళ్ల ప్రక్రియ జరుగుతున్నదని వాపోయారు. రైతులను మిల్లర్లు దోచుకుంటున్న తీరును సభలో వివరించారు. ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయాలనీ, ఇసుక లారీలు తిరగటం వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో రోడ్లకు మరమ్మతు చేయాలని కోరారు.

ఇసుకతో రూ.800 కోట్ల ఆదాయమొచ్చింది : ప్రశాంత్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఇసుక ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.40 కోట్ల ఆదాయమొస్తే..టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అది రూ.800 కోట్లకు చేరిందని మంత్రి ప్రశాంత్‌రెడ్డి వివరించారు. ఇప్పుడు అదే కాంగ్రెస్ సభ్యులొచ్చి ఇసుక మాఫియా అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆ డబ్బులు ఎక్కడకు పోయాయి? అని ప్రశ్నించారు. పద్దులపై చర్చించకుండా ప్రతిదాన్ని రాజకీయం చేయడం ఆ పార్టీ సభ్యులకు అలవాటైపోయిందని విమర్శించారు.

దుద్దిళ్ల వ్యాఖ్యలను తొలగిస్తున్నాం : స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్టు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఆ వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని ఆయన్ను పదేపదే సూచించినా వెనక్కి తగ్గకపోవడం సరిగాదన్నారు.'సమయం ఇవ్వటం లేదంటారు. ఇస్తే వినియోగించుకోరు. నిమిషం అంటారు ఐదు నిమిషాలు మాట్లాడుతున్నరు. నేను మంత్రి ఉన్నప్పుడు భూముల సమస్యపై దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎప్పుడు, ఎక్కడ మాట్లాడాడో నాకైతే తెలియదు. మాట్లాడినట్టు చెప్పడం సరిగాదు' అని స్పీకర్ అన్నారు.

చలో హైదరాబాద్‌కు వెళ్లకుండా అరెస్ట్
ఎక్కడికక్కడ నాయకుల అడ్డగింత



నవతెలంగాణ- విలేకరులు

ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన పేదలు, ప్రజాసంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అడ్డగించి ముందస్తు అరెస్టులు చేశారు. కేవీపీఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్‌ను బుధవారం రాత్రి ఇంటి వద్ద అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పెనుబల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం), సీపీఐ, ప్రజాపంథా పార్టీ నాయకులను అరెస్టు చేశారు. నల్లగొండ పట్టణంలోని కతాలగూడలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్యను అరెస్టు చేసి వన్‌టౌన్‌కు తరలించారు. నాంపల్లిలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళిని అరెస్టు చేశారు. మర్రిగూడలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ పాండురంగారావులను అరెస్టు చేశారు. దామరచర్లలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మాలోతు వినోద్ నాయక్, ప్రజా సంఘాల నాయకులు పాపానాయక్, వినోద్, సుబాని, రవి, పిచ్చయ్యను ముందస్తు అరెస్టు అయ్యారు. పెద్దపల్లి జిల్లాలో సీపీఐ(ఎం), సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, పట్నం తదితర ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల కుమార స్వామి, ఎ.ముత్యంరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, అధ్యక్షుడు ప్రశాంత్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్‌ను అరెస్టు చేశారు. రాజ న్న సిరిసిల్ల జిల్లాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కమిటీ సభ్యుడు కోడం రమణ, నాయకులు ఎలిగేటి రాజశేఖర్‌ను అరెస్టు చేశారు.

పసుపు రేటు ధమాల్

(మొదటిపేజీ తరువాయి)

మార్కెట్‌కు ప్రతిరోజూ ఐదు వేల క్వింటాళ్ల పసుపు వచ్చి చేరుతోంది. గతేడాది గరిష్ఠ ధర రూ.9800 వరకు పలకగా.. ప్రస్తుతం గురువారం రైతు లకు వచ్చిన గరిష్ఠ ధర రూ.5910 కావడం గమనార్హం. ఇక కనిష్ఠంగా రూ.4000 పలుకుతోంది. సగటున రూ.5050 వరకు ధర వస్తోంది. మెజార్టీ రైతులకు రూ.4500 నుంచి రూ.5000 వరకు మాత్ర మే ధర పలుకుతోంది. దీంతో రైతు లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారి పంట మార్కెట్‌కు రాగానే ధరలు తగ్గిపోతున్నాయని వాపోతు న్నారు. ప్రస్తుత ధరతో ద్రమ్ముకు రూ.1200 వరకు నష్టపోతున్నామని చెబుతున్నారు. నిజామాబాద్ మార్కెట్‌కు ఆర్మూర్ డివిజన్‌తో పాటు జగిత్యాల, మెట్‌పల్లి నుంచి కూడా రైతులు పసుపు తీసుకొస్తున్నారు. చివరకు తమకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదని చెబుతున్నారు.

ఈ-నామ్ ఉన్నా ధరలు సున్నా..

ఈ-నామ్ విధానంతో రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుందని అధికారులు, నాయకులు చెబుతున్నప్పటికీ.. ఆ ప్రయోజనం పసుపు రైతులకు దక్కడం లేదు. దేశంలో ఎక్కడి నుంచైనా వ్యాపారులు తమ పంటలను కొనుగోలు చేస్తారన్నది ఉత్తమాటగానే మిగిలింది. ఈ యేడాది పసుపు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

క్వింటాకు రూ.4060 మాత్రమే వచ్చింది : ఈ లింగారెడ్డి, ఇబ్రహింపట్నం, జగిత్యాల

ఈ సంవత్సరం రెండు ఎకరాల 5 గుంటల్లో పసుపు పంట సాగు చేశాను. నిజామాబాద్ మార్కెట్‌కు పంట విక్రయానికి తీసుకొస్తే క్వింటాకు కేవలం రూ.4060 మాత్రమే పలికింది. గతేడాది క్వింటాకు రూ.8400 ధర వచ్చింది.

పంట సాగు తగ్గిస్తాం : రాజిరెడ్డి

పసుపు పంటతో ప్రతియేడాది లాభాల కన్నా నష్టాలు ఎక్కువ అవుతున్నాయి. పంట చేతికి వచ్చిన సమయంలో రేట్లు పడిపోతున్నాయి. ఇది ఓ తంతుగా జరుగుతోంది. అందుకే పసుపు పంట సాగు తగ్గిస్తున్నాం. గతేడాది మూడు ఎకరాల్లో పంట సాగు చేస్తే.. ఈ రెండు ఎకరాలకు తగ్గించాను. వచ్చే యేడాది పూర్తిగా మానేస్తాను. క్వింటాకు రూ.4500 ధర పలికింది.

సింగరేణిపై కేంద్రం కుట్రలను భగ్నం చేస్తాం..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సింగరేణి సంస్థను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు చూస్తున్న కేంద్రం కుట్రలను భగ్నం చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హెచ్చ రించారు. గురువారం శాసనసభలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనులను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలంటూ సీఎం కేసీఆర్, ప్రధాని మోడీకి లేఖ రాస్తే.. వాటిని వేలం వేస్తు న్నామంటూ మోడీ చెప్పారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో కార్మికుల కోసం అవసరమైతే ఎంత దూరమైనా పోతాం.. కేంద్రం కుట్రలను అడ్డుకుంటామని స్పష్టంచేశారు. కార్మికులను, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకుని ఐక్య ఉద్య మానికి శ్రీకారం చుడతామని చెప్పారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ విషయంలో కేంద్రం నిస్సిగ్గుగా మాట తప్పిందని విమర్శించారు. అక్కడ ఉక్కు నిక్షేపాలు లేవంటూ కేంద్ర మంత్రి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

హెచ్ఈఓ పోస్టులపై
జీవోను విడుదల చేయాలి

- కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన కళాశాల ఎదుట విద్యార్థుల ధర్నా



నవతెలంగాణ-రాజేంద్రనగర్

ఉద్యాన రంగాల్లో హెచ్ఈఓ పోస్టుల భర్తీకై వెంటనే జీవోను విడుదల చేయాలని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన కళాశాల ఎదుట విద్యార్థులు గురువారం ధర్నా నిర్వహించారు. హెచ్ఈఓ పోస్టుల భర్తీకై ప్రభుత్వం స్పష్టమైన హామీ వచ్చే వరకూ ధర్నా విరమించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఉద్యానవన యూనివర్సిటీ పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉద్యోగాల నియామకాలకు ఎలాంటి నోటిఫికేషన్ రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగాలు లేకపోతే తాము చదివి ఏం లాభం అని వాపోతున్నారు. వ్యవసాయం, వెటర్నరీలలో విస్తరణ అధికారులను ప్రభుత్వం నియమించి ఉద్యానవన రంగంలో ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ధర్నా విరమించకపోవడంతో యూనివర్సిటీ అధికారులు హాస్టల్, మెస్‌కు తాళం వేశారు. అయినా విద్యార్థులు ధర్నా కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విస్తరణ సంచాలకులు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగాల భర్తీ విషయం తమ పరిధిలో లేదని, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు.

ఆయిల్ ట్యాంకు శుభ్రం చేస్తుండగా..
ఏపీలో ఊపిరాడక ఏడుగురు కార్మికులు మృతి



కాకినాడ : కాకినాడ జిల్లాలో బుధవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పెద్దాపురం మండలం జి.రాగంపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఆయిల్ కంపెనీకి చెందిన పరిశ్రమలో ఆయిల్ ట్యాంకర్ క్లీన్ చేయడానికి దిగి ఊపిరి ఆడక ఏడుగురు కార్మికులు మృతి చెందారు. వీరిలో ఐదుగురు అల్లూరి సీతారామరాజు జిల్లాకు, మిగిలిన ఇద్దరూ కాకినాడ జిల్లాకు చెందినవారు. తోటి కార్మికులు, స్థానికులు, మృతుల బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పెద్దాపురం మండలం జి.రాగంపేటలో అంబటి సుబ్బన్న అండ్ కో ఆయిల్ కంపెనీకి చెందిన పరిశ్రమను ఏడాది క్రితం నిర్మించారు. అప్పటి నుంచి ఉత్పత్తిని ప్రారంభించారు. బుధవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో ఫ్యాక్టరీలోని ఐదో నెంబరు ఆయిల్ ట్యాంకును శుభ్రం చేసేందుకు ప్యాకింగ్ సెక్షన్‌కు చెందిన ఇద్దరు కార్మికులను అందులోకి యాజమాన్యం దింపింది. 25 అడుగుల ఎత్తున్న ఈ ట్యాంకులోకి ఎలాంటి భద్రతా పరికరాలు ఇవ్వకుండా కార్మికులను పంపింది. వారు రాకపోయే సరికి మరో ఇద్దరిని, ఆ తర్వాత మరో ఇద్దరిని ఇలా విడత విడతలుగా ఏడుగురుని ట్యాంకులోకి దింపింది. ట్యాంకులో దిగిన కార్మికుల్లో ఏ ఒక్కరూ బయటకు రాకపోవడంతో తోటి కార్మికులు అనుమానం వచ్చి చూసేసరికి అందులో వారు విగత జీవులుగా పడి ఉన్నారు. ఘాటైన వాయువుల వల్ల ఊపిరాడక మృతి చెందారని తోటి కార్మికులు తెలిపారు. ట్యాంకు కింది భాగాన్ని కట్ చేసి మృతదేహాలను బయటకు తీశారు. మృతుల్లో పాడేరుకు చెందిన వెచ్చంగి కృష్ణ (35), వెచ్చంగి నరసింహ (38), వెచ్చంగి సాగర్ (20), కురతాడు బంజుబాబు (26), కుర్ర రామారావు (43), కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన కట్టమూరి జగదీష్ (25), యల్లమిల్లి దుర్గాప్రసాద్ (27) ఉన్నారు. వీరిలో కృష్ణ, నరసింహ, సాగర్ ఒకే కుటుంబానికి చెందిన వారు. ప్రమాద విషయం తెలియగానే పొలిమేరు గ్రామం నుంచి మృతులు బంధువులు ఫ్యాక్టరీకి చేరుకున్నారు. వారి రోదనలతో అక్కడ తీవ్ర విషాదం నెలకొంది. ఘటనా స్థలాన్ని కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ రవీంద్రనాథ్ బాబు, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తదితరులు సందర్శించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌కు పోలీసులు తరలించారు.. ఈ ఘటనకు యాజమాన్య నిర్లక్ష్యమే సీపీఐ(ఎం) సీఐటీయూ (ఏపీ)లు కారణమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మృతులకు సంబంధించి ఒక్కొక్క కుటుంబానికీ ప్రభుత్వం రూ.25 లక్షల చొప్పున, ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.25 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించాయి. మొత్తంగా ఒక్కొక్క కుటుంబానికీ రూ.50 లక్షలు నష్టపరిహారం అందనుందని కలెక్టర్ తెలిపారు.

ఆన్‌లైన్ మూల్యాంకనంతో విప్లవాత్మక మార్పు


- టీజీవో ఇంటర్ విద్యాఫోరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనమనేది ఒక విప్లవాత్మక మార్పు అని టీజీవో ఇంటర్ విద్యాఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వర్లు, ఎండీ ఇస్మాయిల్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సస్పెండైన మధుసూదన్‌రెడ్డి ఇంటర్ విద్యా కమిషనర్‌పై కక్షపూరిత ధోరణితో నిరాధార ఆరోపణలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆన్‌లైన్ మూల్యాంకనంపై భయాందోళనలు సృష్టించడం సరైంది కాదని పేర్కొన్నారు. సాంకేతిక విద్యాశాఖలో మూడేండ్ల నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం కొనసాగుతున్నదని వివరించారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న మధుసూదన్‌రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శ్రీశైలంలో 50 టీఎంసీలే..

- విద్యుత్‌కు వినియోగిస్తే.. సాగు, తాగునీటికి కష్టం
- ముచ్చుమర్రి దగ్గర ఆగని నీటి వాడకం
- కనీస స్థాయికి పడిపోయిన నీటి నిల్వలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వేసవితోపాటే తాగు, సాగు నీటి సమస్య దగ్గరవుతోంది.. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు రబీలో సాగునీరందించే కల్వకుర్తి ఎత్తిపోతలకు నీరు ఇచ్చే శ్రీశైలం రిజర్వాయరు వట్టిపోతోంది. 215 టీఎంసీలకు ఇప్పుడు మిగిలింది 50 టీఎంసీలు మాత్రమే. ఆవిరి, లీకేజీలు పోను మిగిలేది 40 టీఎంసీలు మాత్రమే. తెలుగు రాష్ట్రాలు ఇప్పటికీ విద్యుత్ తయారీ ఆపకపోవడం వల్ల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు తాగు, సాగు నీటి కష్టాలు తప్పడం లేదు. ఉమ్మడి జిల్లాలో క్రమంగా రిజర్వాయర్లలో నీరు తగ్గిపోతోంది. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరిచ్చేందుకు సైతం రిజర్వాయర్లలో నీరు అందుబాటులో ఉండే అవకాశాలు లేవు. ప్రధానంగా శ్రీశైలం రిజర్వాయరులో 215 టీఎంసీలకు ప్రస్తుతం 50 టిఎంసీలు మాత్రమే మిగిలి ఉన్నాయి. గతేడాది వేసవిలో తగిన నీరు అందుబాటులో లేక శ్రీశైలం నుంచి దిగువకు పోయిన నీటిని తిరిగి పంపింగ్ చేసుకొని వాడుకొనే పరిస్థితి వచ్చింది. ఈసారి ఇప్పటికే రిజర్వాయరులో నీటిమట్టం కనీస స్థాయికి పడిపోయాయి. అయినా.. తెలుగు రాష్ట్రాలు విద్యుత్ తయారీ ఆపడం లేదు. 30 టీఎంసీల డెడ్ స్టోరేజీ దగ్గర నీటి నిల్వను నిలిపేయాల్సింది. మిగిలిన నీటిని విద్యుత్‌కు గాకుండా తాగు, సాగు నీటికి ఉపయోగించాల్సి ఉన్నది. వేసవిలో తాగునీటితోపాటు పంటలు ఎండి పోకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా శ్రీశైలం ఎగువన ముచ్చుమర్రితో పాటు పోతిరెడ్డి పాడు ద్వారా నిబంధనలకు విరుద్ధంగా నీటిని వాడటం వల్ల వేసవిలో నీటి సమస్య వస్తుందనే విమర్శలు ఉన్నాయి.

ప్రధాన నీటి వనరులదీ అదే పరిస్థితి

జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టులైన ఎల్లూరులో 8.865 టీఎంసీల నీరు ఉంది. జూరాల 1.4, కోయిల్ సాగర్ 1.3, రామన్‌పాడు 1.2, గోపల్‌దిన్నే 0.110, శంకర్‌సముద్రం 0.120 టీఎంసీల నీటి నిల్వలున్నాయి. ఇవి ప్రస్తుతం సాగు నీటితోపాటు తాగునీటికి ఉపయోగ పడుతున్నాయి. జిల్లాలో 71 మండలాలు 2137 ఆవాసాలకు అవసరమైన తాగు నీటిని అందించాల్సి ఉంది. ఐదు జిల్లాలకు వేసవి మూడు 14 టీఎంసీల నీరు అవసరముంటుంది.

రబీ సాగుకు తప్పని కష్టాలు

ఉమ్మడి జిల్లాలో ఏటా రబీ సాగుకు కష్టాలు తప్పడం లేదు. వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలో వరి పంట అధికంగా సాగువుతోంది. ఎక్కువ మంది రైతులు మిర్చి, వేరుశనగ పంటలను కెఎల్ఐ కాల్వల ద్వారా వచ్చే నీటి ఆధారంగా సాగు చేశారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గడం వల్ల సాగు నీరు ఇవ్వడం కష్టమని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే వనపర్తి, కోల్లాపూర్ పరిధిలో ఉండే భూములకు వచ్చే జూరాల నీటికి వారబందీ పెట్టారు. వారం రోజులు సాగు నీళ్ల వస్తే.. మరో వారం రోజులు నిలిపేస్తారు. ఇక బీపనగండ్ల, పెబ్బేరు, చిన్నంబావి వంటి చివరి ఆయకట్టుకు సాగునీరు రావడం లేదు. దాంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట చేతికొచ్చేవరకు పొలాలకు సాగునీరు విడుదల చేసి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పాలక వర్గాలకు ముందు చూపు కరువు
నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే నాగం జనార్ధన్‌రెడ్డి

రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీటి విషయంలో ఒక విధానం అంటూ లేకుండా పోయింది. నీళ్లు ఉన్నప్పుడు విచ్చలవిడిగా వాడటం సరికాదు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి విద్యుత్ ఉత్పత్తి వల్ల సాగు, తాగునీటి సమస్య తీవ్రంగా మారనున్నది. ఈ సమస్య నుంచి బయటపడే మార్గం చూడాలి.

హుస్సేన్‌సాగర్‌లో అతిపెద్ద ఫ్లోటింగ్ మ్యూజికల్ ఫౌంటెన్

- రూ.17.2 కోట్లతో ఏర్పాటు చేసిన హెచ్ఎండీఏ
- ప్రారంభించిన మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

జంట నగరాలను కలిపే చారిత్రాత్మక హుస్సేన్‌సాగర్ బుద్ధ పూర్ణిమ ప్రాజెక్ట్ (బిపిపి) పరిసరాలను అత్యంత ఆకర్షణీయంగా, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. హుస్సేన్‌సాగర్, లుంబినీ పార్క్ సమీపంలో రూ.17.2 కోట్ల వ్యయంతో హెచ్ఎండీఏ రూపొందించిన ఫ్లోటింగ్ మ్యూజికల్ ఫౌంటెన్‌ను మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ గురువారం ప్రారంభించారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయరెడ్డి, ఎంఏయూడీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ అరవింద్ కుమార్‌తో కలిసి మ్యూజికల్ ఫౌంటెన్‌ను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరానికి అపూర్వ ఆదరణ ఉందని, ట్యాంక్ బండ్ పరిసరాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మంత్రి కేటీఆర్ ఆలోచనలకనుగుణంగా హెచ్ఎండీఏ అధికారులు ఫ్లోటింగ్ మ్యూజికల్ ఫౌంటెన్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని అభినందించారు. ఇప్పటివరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మంత్రి కేటీఆర్ ఆదేశాలతో మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మెట్రోపాలిటన్ కమిషనర్ అరవింద్‌కుమార్ పర్యవేక్షణలో అతి తక్కువ సమయంలో హుస్సేన్ సాగర్‌లో అతిపెద్ద ఫ్లోటింగ్ మ్యూజికల్ ఫౌంటెన్ రూ.17.2 కోట్లతో హెచ్ఎండీఏ ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటికే ట్యాంక్‌బండ్ సుందరీకరణ (బ్యూటిఫికేషన్) పనులను హెచ్ఎండీఏ విజయవంతంగా పూర్తి చేసిన విషయం తెలిసిందే. పీవీ మార్గ్ (నెక్లెస్ రోడ్)వెంట మరికొన్ని ఆకర్షణీయమైన అంశాలను చేకూర్చేందుకు హెచ్ఎండీఏ సన్నాహాలు చేస్తోందన్నారు.

రాష్ట్రంపై కేంద్రం వివక్ష అయినా ఆగని సంక్షేమం, అభివృద్ధి

- మండలిలో మంత్రి హరీశ్ రావు
- ఆదివారానికి మండలి వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష చూపిస్తూ ఆర్థిక సహకారం అందించకపోగా, హక్కుగా రావాల్సిన వాటిని ఇవ్వకుండా వేధిస్తున్నదని ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. శాసనమండలిలో బడ్జెట్‌పై రెండు రోజుల పాటు జరిగిన చర్చకు గురువారం ఆయన సమాధానమిచ్చారు. వివక్ష చూపిం చినా...రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆగలేదని తెలిపారు. దేశంలో మిగిలిన రాజకీయ పార్టీలకు బీఆర్ఎస్ భిన్నమైందనీ, ఆ పార్టీలు ఎన్నికలప్పుడు హామీలిచ్చి మరిచిపోతాయనీ, బీఆర్ఎస్ ఇవ్వని హామీలను కూడా అమలు చేసిందని తెలిపారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర పథకాలతో రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మార్గదర్శకంగా నిలిచిందని చెప్పారు. రైతులపై కేంద్రం కక్ష కట్టిందనీ, ఆ వర్గానికి సంబంధించిన పలు పథకాలకు కోత విధిం చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయింపులో కోతలను కేంద్ర కొనసాగించిందని తెలిపారు. రాష్ట్రం సమ్మిళిత బడ్జెట్‌ను ప్రవేశపెడితే, కేంద్రం కార్పొరేట్లకు దోచి పెట్టే బడ్జెట్ పెట్టిందని విమర్శించారు.

కేంద్రం చేసిన అప్పుల కన్నా రాష్ట్రం తక్కువగా అప్పులు చేసిం దని తెలిపారు. రాష్ట్రానికి హక్కు గా రావాల్సిన వాటిని సాధించడంపై లేని శ్రద్ధ చూపని బీజేపీ రాష్ట్ర నాయకులు భావోద్వేగాలను రెచ్చగొట్టి లబ్ధిపొం దాలని చూస్తున్నారని విమర్శించారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న గుజరాత్‌లో ఫసల్ బీమా పథకం పనికి రాదనీ అమలు చేయడం లేదనీ, రాష్ట్రంలో బీజేపీ నాయకులు ఇక్కడెందుకు గొప్పలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల కన్నా ఎక్కువ జీతాలు

రెండో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లకు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల కన్నా అధికంగా జీతాలిస్తున్నామని రాజస్థాన్, గుజరాత్ తదితర రాష్ట్రాలతో పోల్చి మంత్రి హరీశ్ రావు వివరించారు. దసరా నాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

DETAILED PUBLIC STATEMENT UNDER REGULATIONS 13 (4), 14(3) AND 15 (2) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED, FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

NATURITE AGRO PRODUCTS LIMITED

(CIN: L01119TG1990PLC011554)

Regd. Office: Sy. No. 711-713, Lalgadi, Malakpet (V), Shamirpet, Telangana-500 078

Contact No.: +91 98850 11612; **Email ID:** naturiteinvestors@gmail.com; **Website:** www.naturiteagroproducts.com

Open Offer for acquisition up to 13,77,000 fully paid-up Equity Shares of face value of ₹10 each representing 26.00% of the Voting Share Capital of Naturite Agro Products Limited ("NAPL"/"Target Company") at a price of ₹21 per equity share from the Public Shareholders (as defined below) in terms of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto ("SEBI (SAST) Regulations, 2011") by Mr. Siva Dharma Teja Yadlapalli ("Acquirer"). There are no persons acting in concert ("PACs") with the Acquirer for this Open Offer.

This Detailed Public Statement ("**DPS**") is being issued by Mark Corporate Advisors Private Limited, the Manager to the Offer ("**Manager**") for and on behalf of the Acquirer, to the Public Shareholders of the Target Company, pursuant to and in compliance with Regulations 3(1) and 4 read with Regulations 13(4), 14(3), and 15(2) and other applicable regulations of SEBI (SAST) Regulations, 2011 pursuant to the Public Announcement ("**PA**") filed with BSE Limited ("**BSE**"), Securities and Exchange Board of India ("**SEBI**") and the Target Company on February 03, 2023 through e-mail and submission of hard copy with SEBI on February 06, 2023.

For the purposes of this Detailed Public Statement, the following terms shall have the meanings assigned to them below:

a) "**Public Shareholders**" shall mean all the public shareholders of the Target Company, excluding the members of the Promoter/Promoter Group of the Target Company, the parties to the Underlying Transaction (as defined below), and any person deemed to be acting in concert with the parties to the Agreement, pursuant to and in compliance with the SEBI (SAST) Regulations, 2011;

b) "**Promoter Sellers**"/"**Selling Shareholders**" shall mean (i) Mr. Vallabh Reddy Gaddam; (ii) Mrs. Usha Gaddam; (iii) Mrs. Gaddam Vandana Reddy; and (iv) Mr. Chandrupatla Sreekanth Reddy.

c) "**Voting Share Capital**" means the expected total voting equity share capital of the Target Company as of the 10th (Tenth) Working Day from the closure of the Tendering Period for the Offer;

d) "**Working Day**" means any working day of the Securities and Exchange Board of India ("SEBI").

I. ACQUIRER, SELLERS, TARGET COMPANY AND OFFER:

A. Information about the Acquirer:

1) Information about Mr. Siva Dharma Teja Yadlapalli ("Acquirer")

1.1. Mr. Siva Dharma Teja Yadlapalli, S/o Mr. Venkateswar Rao Yadlapalli, aged about 39 years, is presently residing at 12-1-65/1, Khadar Basha Street, Bhadrachalam, Dist. Khammam, Telangana-507111. His Permanent Account Number under Indian Income Tax Act is ABYPY8674M. He holds a degree in Bachelor of Computer Applications from Andhra University. He has around 17 years of experience in Technology and import export of Agricultural Commodities. His Contact No. is +91 98483 11171 and Email ID is ysdteja99@gmail.com.

1.2. The Acquirer is not part of any group.

1.3. As on date, the Acquirer does not hold any Equity Share of the Target Company. However, the Acquirer has entered into a Share Purchase Agreement ("**SPA**") on February 03, 2023 to acquire 36,56,900 Equity Shares representing 69.05% of the Voting Share Capital of the Target Company from the Selling Shareholders.

1.4. The Acquirer has not been prohibited by SEBI from dealing in securities, in terms of directions issued under section 11B of the SEBI Act, 1992, as amended, or any other Regulations made under the SEBI Act.

1.5. The Net worth of the Acquirer is ₹1425.21 Lakhs as on December 31, 2022 as certified by CA Rohit Gudniye (Membership No.: 252327), Partner, M/s Gudniye & Co., Chartered Accountants (FRN: 021180S) having his office at 3-6-883, Street No. 15, Himayath Nagar, Hyderabad-500029 vide certificate dated February 03, 2023. His Contact No. is +91 86396 85746 and Email ID is rohit@gudniye.com.

1.6. The Acquirer has not been categorized or declared as: (i) a 'wilful defaulter' issued by any bank, financial institution, or consortium thereof in accordance with guidelines on wilful defaulters issued by Reserve Bank of India in terms of Regulation 2(1)(ze) of SEBI (SAST) Regulations, 2011; or (ii) a fugitive economic offender under Section 12 of Fugitive Economic Offenders Act, 2018 (17 of 2018) in terms of Regulation 2(1)(ja) of SEBI (SAST) Regulations, 2011.

1.7. There are no Persons Acting in Concert in relation to the Offer within the meaning of Regulation 2(1)(q)(1) of the SEBI (SAST) Regulations, 2011.

1.8. Neither the Acquirer nor any of the entities with whom he is associated, are in Securities related business and registered with SEBI as a Market Intermediary.

1.9. As on date, the Acquirer is not having any relationship with/interest in the Target Company, except for the proposed acquisition of 36,56,900 Equity Shares representing 69.05% of the Voting Share Capital of the Target Company through Share Purchase Agreement. As on date, neither the Acquirer nor any of his representatives are on the Board of the Target Company.

B. Information about the Promoter Sellers/Selling Shareholders:

1) Pursuant to the Share Purchase Agreement ("**SPA**") entered into between Acquirer and the Selling Shareholders on February 03, 2023, the Acquirer has agreed to acquire 36,56,900 Equity Shares of face value of ₹10 each at a price of ₹20 per equity share representing 69.05% of the Voting Share Capital from the following shareholders of the Target Company ("**Promoter Sellers**"/"**Selling Shareholders**"):

Sr. No.	Name, PAN & Address	Part of Promoter Group (Yes/No)	Details of Shares/Voting Rights held by the Selling Shareholders			
			Pre-Transaction		Post Transaction	
			No of Shares	% vis a vis total Voting Share Capital	No of Shares	% vis a vis total Voting Share Capital
1)	**Mrs. Gaddam Vandana Reddy*** *PAN*: AAMPG9180F *Permanent Address*: 3-4-508, Barkatpura, Himayath Nagar, Kachiguda, Hyderabad-500 027 *currently residing at*: 1700 Jimmi Fox Path, Harnando, Florida-34442, USA	Yes	8,28,700	15.65%	Nil	N.A.
2)	**Mrs. Usha Gaddam** *PAN*: AAMPG9181E *Address*: 3-4-508, Barkatpura, Himayath Nagar, Kachiguda, Hyderabad-500 027	Yes	4,77,100	9.01%	Nil	N.A.
3)	**Mr. Vallabh Reddy Gaddam** *PAN*: ACVPG2167M *Address*: 3-4-508, Barkatpura, Himayath Nagar, Kachiguda, Hyderabad-500 027	Yes	7,72,000	14.58%	Nil	N.A.
4)	**Mr. Chandrupatla Sreekanth Reddy*** *PAN*: BYBPR4819L *Permanent Address*: 3-4-508, Barkatpura, Street No. 12, Lane beside More Super Market, Himayath Nagar, Kachiguda, Hyderabad-500 027 *currently residing at*: 1700 Jimmi Fox Path, Harnando, Florida-34442, USA	Yes	15,79,100	29.82%	Nil	N.A.
	TOTAL		**36,56,900**	**69.05%**	**Nil**	**N.A.**

N.A. - Not Applicable.

** The Share Purchase Agreement ("SPA") is signed by duly constituted Power of Attorney ("PoA") holder, Mr. Vallabh Reddy Gaddam.*

2) The total purchase consideration for the above-mentioned SPA is ₹7,31,38,000. The Acquirer has paid an Earnest Money Deposit ("**EMD**") of ₹2,00,00,000, being 27.345% of the total Purchase Consideration to the Selling Shareholders on execution of the SPA. The balance amount of ₹5,31,38,000 after adjusting the EMD will be paid to the Selling Shareholders upon completion of the takeover formalities/payment of consideration to the shareholders who have validly surrendered their shares in the Open Offer.

3) The above-mentioned Equity Shares are lying in the Demat Account of the Selling Shareholders, which may be transferred to the demat account of the Acquirer in compliance with SEBI (SAST) Regulations, 2011. The duly signed Delivery Instruction Slips are in the custody of the Manager to the Offer.

4) The Selling Shareholders have not been prohibited by SEBI from dealing in securities, in terms of directions issued under Section 11B of the SEBI Act, 1992, as amended or under any other Regulations made under the SEBI Act, 1992.

C. Information about the Target Company-Naturite Agro Products Limited (hereinafter referred to as ("NAPL"/"Target Company"):

1) The Target Company, bearing CIN L01119TG1990PLC011554 was incorporated on August 06, 1990 in the name of 'Naturite Agro Products Private Limited' and a Certificate of Incorporation was issued by Registrar of Companies, Andhra Pradesh. Thereafter, the name of the company was changed to 'Naturite Agro Products Limited' and a fresh Certificate of Incorporation was issued on December 13, 1995 by Asst. Registrar of Companies, Andhra Pradesh, Hyderabad. There has been no change in the name of the Company during the last three years.

2) The Registered Office is presently situated at Sy. No. 711-713, Lalgadi, Malakpet (V), Shamirpet, Telangana-500078. The Registered Office was shifted to the present address on April 01, 1998 and since then there has been no change in the Registered Office of the Target Company.

3) The Target Company is engaged in the business of manufacturing, supplying and exporting Spice Oils & Oleoresin such as Capsicum, Paprika Oleoresin, Turmeric Oleoresin, Curcumin Powder & Solanesol.

4) The Authorized Share Capital of the Target Company is ₹6,00,00,000 comprising of 60,00,000 Equity Shares of face value of ₹10 each. The Paid-Up Equity Share Capital of the Target Company is ₹5,29,60,000 comprising of 52,96,000 Equity Shares of ₹10 each fully paid up.

5) The Equity Shares of the Target Company is listed on BSE Limited, Mumbai ("**BSE**") having a scrip code as 538926. The Equity Shares of the Target Company are infrequently traded within the meaning of explanation provided in Regulation 2(j) of the Regulations. The ISIN of the Target Company is INE223R01014.

6) As on date, the Target Company is fully compliant with the listing requirements. Further, there has not been any penal/punitive action taken by BSE.

7) The key financial information of the Target Company based on the Certified Un-Audited Financial Statements for the Six months period ended September 30, 2022 and Audited Financial Statements for Financial Year ended March 31, 2022, March 31, 2021 and March 31, 2020 are as follows:

(Amount in Lakhs, except EPS)

Particulars	As on September 30, 2022	FY 2021-2022	FY 2020-2021	FY 2019-2020
	Unaudited	Audited	Audited	Audited
Total Revenue (including Other Income)	607.39	1,119.40	1,269.66	1,199.50
Profit/(Loss) for the year/period	(92.68)	28.07	62.66	4.82
EPS (₹ per share)	(1.75)	0.53	1.18	0.09
Net Worth/Shareholders' Fund	1,253.95	1,340.19	1,312.13	1,249.47

D. Details of the Offer:

1) The Acquirer is giving this Open Offer to acquire up to 13,77,000 Equity Shares of face value of ₹10 each, representing 26.00% of the Voting Share Capital of the Target Company at a price of ₹21 per Equity Share ("**Offer Price**") aggregating to ₹2,89,17,000, payable in cash, subject to the terms and conditions set out in the Public Announcement ("**PA**"), this Detailed Public Statement ("**DPS**") and the Letter of Offer ("**LoF**"), which will be sent to the Public Shareholders of the Target Company.

2) All owners of the Equity Shares of the Target Company registered or unregistered except the Acquirer and Selling Shareholders are eligible to participate in the Offer in terms of Regulation 7(6) of the Regulations.

3) As on date, there are no other statutory approvals required to acquire the Equity Shares tendered pursuant to this Offer. If any other statutory approvals are required or become applicable at a later date before the completion of the Offer, the Offer would be subject to the receipt of such other statutory approvals. The Acquirer will not proceed with the Offer in the event such statutory approvals are refused in terms of Regulation 23 of the Regulations.

4) This Offer is not conditional upon any minimum level of acceptance by the Equity Shareholders of the Target Company in terms of Regulation 19(1) of the SEBI (SAST) Regulations, 2011.

5) This is not a competing offer in terms of Regulation 20 of the SEBI (SAST) Regulations, 2011.

6) The Equity Shares of the Target Company which will be acquired by the Acquirer are fully paid up, free from all liens, charges and encumbrances and together with the rights attached thereto, including all rights to dividend, bonus and rights offer declared thereof.

7) As on date, there are no instruments pending for conversion into Equity Shares.

8) The Manager to the Offer viz., Mark Corporate Advisors Private Limited does not hold any Equity Shares in the Target Company as on the date of appointment to act as Manager to the Offer. They declare and undertake that they shall not deal in the Equity Shares of the Target Company during the period commencing from the date of their appointment as Manager to the Offer till the expiry of 15 days from the date on which the payment of consideration to the shareholders who have accepted the Open Offer is made, or the date on which the Open Offer is withdrawn as the case may be.

9) The Acquirer does not have any plans to alienate any significant assets of the Target Company whether by way of sale, lease, encumbrance or otherwise for a period of two (2) years except in the ordinary course of business. The Target Company's future policy for disposal of its assets, if any, within two (2) years from the completion of Offer will be decided by its Board of Directors, subject to the applicable provisions of the law and subject to the approval of the shareholders through Special Resolution passed by way of postal ballot in terms of Regulation 25(2) of the Regulations.

10) As per Regulation 38 of Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements), 2015 ("**SEBI (LODR) Regulations, 2015**") read with Rule 19A of the Securities Contract (Regulation) Rules, 1957, as amended ("**SCRR**"), the Target Company is required to maintain at least 25% public shareholding, on continuous basis for listing. If, as a result of the acquisition of Equity Shares in this Open Offer, pursuant to the SPA, the public shareholding in the Target Company falls below the minimum level required as per Rule 19A of the SCRR, the Acquirer will ensure that the Target Company satisfies the minimum public shareholding set out in Rule 19A of the SCRR in compliance with other applicable laws.

II. BACKGROUND TO THE OFFER:

1) The Acquirer has entered into a Share Purchase Agreement ("**SPA**") on February 03, 2023 with the existing Promoters/members of the Promoter Group ("**Promoter Sellers**"/"**Selling Shareholders**") to acquire the Equity Shares held by them i.e. 36,56,900 Equity Shares of face value of ₹10 each representing 69.05% of the Voting Share Capital of the Target Company at a price of ₹20 each, aggregating to a sum of ₹7,31,38,000, payable in cash.

2) Pursuant to SPA, the Acquirer is making this Open Offer in terms of Regulations 3(1) and 4 of the SEBI (SAST) Regulations, 2011 to acquire up to 13,77,000 Equity Shares of face value of ₹10 each, representing 26.00% of the Voting Share Capital of the Target Company at a price of ₹21 per Equity Share ("**Offer Price**"), payable in cash, subject to the terms and conditions set out in the PA, this DPS and the LoF that will be sent to the Public Shareholders of the Target Company.

3) The Offer Price is payable in cash, in accordance with Regulation 9(1) of SEBI (SAST) Regulations, 2011.

4) At present, the Acquirer does not have any plans to make major changes to the existing line of business of the Target Company except in the ordinary course of business. The Acquirer may diversify into new businesses like contract farming activities and other incidental activities with the prior approval of the Shareholders. The Acquirer may reorganize the present Capital structure of the Company and also further strengthen the Board.

5) The Object of the takeover is substantial acquisition of Shares/Voting Rights and taking control over the Management of the Target Company.

III. SHAREHOLDING AND ACQUISITION DETAILS:

The current and proposed Equity Shareholding of the Acquirer in the Target Company and the details of his acquisitions are as follows:

Particulars	Shareholding as on PA date		Shares agreed to be acquired through SPA		Shares acquired between PA date and the DPS date		Shares proposed to be acquired in the Offer (assuming full acceptance)		Post Offer shareholding as on 10th working day after closing of Tendering Period	
	No of Shares	%	No of Shares	%	No of Shares	%	No of Shares	%	No of Shares	%
Acquirer	Nil	N.A.	36,56,900	69.05	Nil	N.A.	13,77,000	26.00	50,33,900	95.05
TOTAL	**Nil**	**N.A.**	**36,56,900**	**69.05**	**Nil**	**N.A.**	**13,77,000**	**26.00**	**50,33,900**	**95.05**

IV. OFFER PRICE:

1) The Equity Shares of the Target Company are presently listed on BSE Limited, Mumbai ("**BSE**") having Scrip Code as 538926. The ISIN of the Target Company is INE223R01014.

2) The annualized trading turnover of the Equity Shares of the Target Company during Twelve (12) calendar months preceding the month of PA (February 2022 to January 2023) on the Stock Exchange on which the Equity Shares of the Target Company are listed is given below:

Name of the Stock Exchange	Total Number of shares traded during the preceding 12 calendar months prior to the month of PA	Total No. of Equity Shares listed	Annualized trading turnover (as % of total number of listed shares
BSE Limited	5	52,96,000	Negligible

(Source: www.bseindia.com)

3) Based on the above, the equity shares of the Target Company are infrequently traded during twelve (12) calendar months preceding the calendar month in which PA is made within the meaning of explanation provided in Regulation 2(j) of the Regulations.

4) The Offer Price of ₹21 is justified in terms of Regulation 8(2) of the Regulations on the basis of the following:

Sr. No.	Particulars		Amount (In. ₹)
a)	Negotiated Price as per Share Purchase Agreement	:	₹20.00
b)	The volume-weighted average price paid or payable per Equity Share for acquisition by the Acquirer, during 52 weeks immediately preceding the date of Public Announcement	:	Not Applicable
c)	The highest price paid or payable for any acquisition by the Acquirer, during 26 weeks immediately preceding the date of the Public Announcement	:	Not Applicable
d)	The volume-weighted average market price of Equity Shares of the Target Company for a period of sixty (60) trading days immediately preceding the date of PA as traded on BSE, being the Stock Exchange where the maximum volume of trading in the shares of the Target Company are recorded during such period, being infrequently traded	:	Not Applicable
e)	Where the shares are not frequently traded, the price determined by the Valuer taking into account Valuation Parameters per Equity Share including Book Value, Comparable Trading Multiples and such other parameters as are customary for Valuation of Equity Shares	:	₹20.43

The Fair Value of per Equity Share of the Target Company is ₹20.43 as certified vide Valuation Report dated February 03, 2023 issued by CA Annamreddy Sravanthi (Registration Number: 1BBI/RV/05/2019/12377) having office at Plot No.: 35, Flat No. T3, Kalagara Residency, V V Nagar, Kukatpally, Hyderabad-500 072, Tel. No.: +91 97043 38847, Email ID: sravanthi.annamreddy@gmail.com.

5) In view of the parameters considered and presented in the table above and in the opinion of the Acquirer and Manager to the Offer, the Offer Price of ₹21 per Equity Share is justified in terms of Regulation 8 of the SEBI (SAST) Regulations, 2011.

6) There have been no corporate actions in the Target Company warranting adjustment of relevant price parameters.

7) As on date, there is no revision in the Offer Price or Offer Size. In case of any revision in the Offer Price or Offer Size, the Acquirer shall comply with Regulation 18 of the SEBI (SAST) Regulations, 2011 and all the provisions of the SEBI (SAST) Regulations, 2011 which are required to be fulfilled for the said revision in the Offer Price or Offer Size.

8) If the Acquirer acquires or agrees to acquire any Equity Shares or Voting Rights in the Target Company during the offer period, whether by subscription or purchase, at a price higher than the Offer Price, the Offer Price shall stand revised to the highest price paid or payable for any such acquisition in terms of Regulation 8(8) of Regulations. Provided that no such acquisition shall be made after the third working day prior to the commencement of the tendering period and until the expiry of the tendering period. Further, in accordance with Regulations 18(4) and 18(5) of the Regulations, in case of an upward revision to the Offer Price or to the Offer Size, if any, on account of competing offers or otherwise, the Acquirer shall (i) make public announcement in the same newspapers in which this DPS has been published; and (ii) simultaneously notify to SEBI, BSE and the Target Company at its Registered Office. Such revision would be done in compliance with other formalities prescribed under the Regulations.

9) If the Acquirer acquires Equity Shares of the Target Company during the period of twenty-six weeks after the tendering period at a price higher than the Offer Price, the Acquirer shall pay the difference between the highest acquisition price and the Offer Price, to all shareholders whose shares have been accepted in the Offer within sixty days from the date of such acquisition. However, no such difference shall be paid in the event that such acquisition is made under another Open Offer under Regulations, or pursuant to SEBI (Delisting of Equity Shares) Regulations, 2021, as amended, or open market purchases made in the ordinary course on the Stock Exchange, not being negotiated acquisition of shares of the Target Company in any form.

10) If there is any revision in the offer price on account of future purchases/competing offers, or any other ground it will be done only up to the period prior to three (3) working days before the date of commencement of the Tendering Period and would be notified to the shareholders.

V. FINANCIAL ARRANGEMENTS:

1) The total funds required for the implementation of the Offer (assuming full acceptance), i.e., for the acquisition of 13,77,000 fully paid-up Equity Shares of face value ₹10 each at a price of ₹21 per Equity Share is ₹2,89,17,000 ("**Maximum Consideration**").

2) In accordance with Regulation 17 of SEBI (SAST) Regulations, 2011, the Acquirer has opened a Cash Escrow Account under the name and style of "**NAPL OPEN OFFER ESCROW AC**" ("Escrow Account") with Yes Bank Limited ("**Escrow Banker**") bearing account number 000166200002924 and deposited an amount of ₹1,50,00,000, in cash, being 51.87% of the Maximum Consideration. The Acquirer has authorized the Manager to the Offer to operate and realize the value of the Escrow Account in terms of the Regulations. The cash deposit in the Escrow Account has been confirmed vide the Certificate dated February 09, 2023 issued by the Escrow Banker.

3) The Acquirer has adequate financial resources and have made firm financial arrangements for implementation of the Open Offer, in terms of Regulation 25 (1) of the SEBI (SAST) Regulations, 2011. The Open Offer obligation shall be met by the Acquirer through his own resources and no borrowings from any bank and/or financial institution are envisaged. CA Rohit Gudniye (Membership No.: 252327), Partner, M/s Gudniye & Co., Chartered Accountants (FRN: 021180S), having his office at 3-6-883, Street No. 15, Himayath Nagar, Hyderabad-500029. Contact No. is +91 86396 85746 and Email ID is rohit@gudniye.com has certified vide certificate dated February 03, 2023 that sufficient resources are available with the Acquirer for fulfilling the obligations under this 'Offer' in full.

4) Based on the above, the Manager to the Offer is satisfied, (i) about the adequacy of resources to meet the financial requirements of the Offer and the ability of the Acquirer to implement the Offer in accordance with the SEBI (SAST) Regulations, 2011; and (ii) that firm arrangements for payment through verifiable means are in place to fulfill the Offer obligations.

5) In case of upward revision of the Offer Price and/or the Offer Size, the Acquirer shall deposit additional appropriate amount into an Escrow Account to ensure compliance with Regulation 18(5) of the SEBI (SAST) Regulations, 2011, prior to effecting such revision.

VI. STATUTORY AND OTHER APPROVALS REQUIRED FOR THE OFFER:

1) As of the date of this DPS, to the best of the knowledge of the Acquirer, there are no Statutory Approvals required by the Acquirer to complete the underlying transaction and this Open Offer. In case, if any Statutory Approval(s) are required or become applicable at a later date before the closure of the Tendering Period, this Open Offer shall be subject to the receipt of such Statutory Approval(s). The Acquirer shall make the necessary applications for such Statutory Approvals.

2) In the event of non-receipt of any of such Statutory Approvals which may become applicable prior to completion of Open Offer are not received, for reasons outside the reasonable control of the Acquirer, the Acquirer shall have the right to withdraw this Open Offer in accordance with the provisions of Regulation 23(1) of the SEBI (SAST) Regulations, 2011.

In the event of withdrawal of this Offer, the Acquirer (through Manager to the Open Offer) shall issue a Public Announcement within two (2) working days of such withdrawal stating the grounds for the withdrawal in accordance with Regulation 23(2) of the SEBI (SAST) Regulations, in the same newspapers in which this DPS has been published and copy of such Public Announcement will also be sent to SEBI, Stock Exchange(s) and to the Target Company at its Registered Office.

3) In case of delay in receipt of any Statutory Approval(s), pursuant to Regulations 18(11) of the Regulations, SEBI may, if satisfied, that delay in receipt of requisite Statutory Approval(s) was not attributable to any willful default, failure or neglect on the part of the Acquirer to diligently pursue such approvals, may grant an extension of time for the purpose of the completion of this Offer, subject to Acquirer agreeing to pay interest for the delayed period, provided where the Statutory Approval(s) extend to some but not all Equity Shareholders, the Acquirer has the option to make payment to such Shareholders in respect of whom no Statutory Approval(s) are required in order to complete this Open Offer. Further, in case the delay occurs on account of wilful default by the Acquirer in obtaining any Statutory Approval(s) in time, the amount lying in the Escrow Account will be liable to be forfeited and dealt with pursuant to Regulation 17(10)(e) of the Regulations.

4) If the holders of the Equity Shares who are not persons resident in India (including NRIs, OCBs and registered FPIs and FIIs require any approvals (including from Reserve Bank of India ("**RBI**"), the Foreign Investment Promotion Board or any other regulatory body) in respect of the Equity Shares held by them, they will be required to submit such previous approvals, that they would have obtained for holding the Equity Shares, to tender the Equity Shares held by them in this Open Offer, along with the other documents required to be tendered to accept this Open Offer. In the event such approvals are not submitted, the Acquirer reserves the right to reject such Equity Shares tendered in this Open Offer.

VII. TENTATIVE SCHEDULE OF ACTIVITIES PERTAINING TO THE OFFER:

Nature of Activity	Day & Date
Date of the Public Announcement	Friday, February 03, 2023
Date of publishing the Detailed Public Statement	Friday, February 10, 2023
Last date for filing of Draft Letter of Offer with SEBI	Friday, February 17, 2023
Last date of a Competing Offer	Friday, March 03, 2023
Latest date by which SEBI's observations will be received	Monday, March 13, 2023
Identified Date*	Wednesday, March 15, 2023
Last date by which the Letter of Offer will be dispatched to the Shareholders (*Except the Acquirer and the Selling Shareholders*) as on the Identified date	Thursday, March 23, 2023
Last date by which the recommendation of the committee of Independent Directors of the Target Company will be given and published	Monday, March 27, 2023
Last Date for revising the Offer Price/number of shares	Tuesday, March 28, 2023
Date of Public Announcement for Opening the Offer	Wednesday, March 29, 2023
Date of Commencement of the Tendering Period ("**Offer Opening date**")	Friday, March 31, 2023
Date of Closing of the Tendering Period ("**Offer Closing date**")	Tuesday, April 18, 2023
Last date for communicating rejection/acceptance and payment of consideration for accepted Equity Shares/credit of unaccepted shares to demat account	Wednesday, May 03, 2023

** Identified Date is only for the purpose of determining the names of the Public Shareholders (except the Acquirer and the Selling Shareholders) as on such date to whom the Letter of Offer will be sent. It is clarified that all the Public Shareholders (registered or unregistered) of the Target Company, are eligible to participate in this Offer any time during the tendering period of the Offer.*

VIII. PROCEDURE FOR TENDERING THE SHARES IN CASE OF NON-RECEIPT OF LETTER OF OFFER:

1) Persons who have acquired Equity Shares but whose names do not appear in the register of members of the Target Company on the Identified Date i.e., the date falling on the 10th Working Day prior to the commencement of Tendering Period, or unregistered owners or those who have acquired Equity Shares after the Identified Date, or those who have not received the Letter of Offer, may also participate in this Offer. Accidental omission to send the Letter of Offer to any person to whom the Offer is made or the non-receipt or delayed receipt of the Letter of Offer by any such person will not invalidate the Offer in any way.

2) In the event that the number of Equity Shares validly tendered by the Public Shareholders under this Offer is more than the number of Equity Shares agreed to be acquired in this Offer, the Acquirer shall accept those Equity Shares validly tendered by such Public Shareholders on a proportionate basis in consultation with the Manager to the Offer.

3) The Open Offer will be implemented by the Acquirer subject to applicable laws, through the stock exchange mechanism made available by the stock exchanges in the form of a separate window ("**Acquisition Window**"), as provided under the SEBI (SAST) Regulations, 2011 and SEBI circular bearing number CIR/CFD/POLICY/CELL/1/2015 dated April 13, 2015, as amended from time to time, read with the SEBI circular bearing number CFD/DCR2/CIR/P/2016/131 dated December 09, 2016, as amended from time to time ("**Acquisition Window Circulars**") issued by SEBI. In such case:

(a) BSE Limited, Mumbai ("**BSE**") shall be the Stock Exchange for the purpose of tendering the Equity shares in the Open Offer.

(b) The Acquirer has appointed S W Capital Private Limited ("**Buying Broker**") for the Open Offer through whom the purchases and settlement of the Shares tendered in the Open Offer shall be made.

The Contact Details of the Buying Broker are mentioned below:

S W Capital Private Limited
4th Floor, Sunteck Centre, 37/40, Subhash Road, Near Garware House, Vile Parle (E), Mumbai - 400 057, Maharashtra, India
Tel No.: + 91 22 4268 7451/39
Contact Person: Mr. Hemant Shah

All the Public Shareholders, holding Equity Shares whether in dematerialized form or physical form, registered or unregistered, are eligible to participate in this Offer at any time during the Tendering Period for this Offer.

All Public Shareholders who desire to tender their Equity Shares under the Offer would have to intimate their respective stock brokers ("**Selling Broker**") within the normal trading hours of the secondary market, during the Tendering Period.

4) As per the provisions of Regulation 40(1) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended and SEBI's press release dated December 3, 2018, bearing reference no. PR 49/2018, requests for transfer of securities shall not be processed unless the securities are held in dematerialised form with a depository with effect from April 01, 2019. However, in accordance with the circular issued by SEBI bearing reference number SEBI/HO/CFD/ CMD1/CIR/P/2020/144 dated July 31, 2020, shareholders holding securities in physical form are allowed to tender shares in an open offer. Such tendering shall be as per the provisions of the SEBI (SAST) Regulations. Accordingly, Public Shareholders holding Equity Shares in physical form as well are eligible to tender their Equity Shares in this Open Offer as per the provisions of the SEBI (SAST) Regulations, 2011.

5) Equity Shares should not be submitted/tendered to the Manager to the Open Offer, the Acquirer or the Target Company.

6) The Draft Letter of Offer would be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

IX. THE DETAILED PROCEDURE FOR TENDERING THE SHARES IN THE OFFER WILL BE AVAILABLE IN THE LETTER OF OFFER.

X. OTHER INFORMATION:

1) For the purpose of disclosures in this DPS relating to the Target Company, the Acquirer has relied on the publicly available information and information provided by the Target Company and have not independently verified the accuracy of details of the Target Company. Subject to the aforesaid, the Acquirer accepts the responsibility for the information contained in the Detailed Public Statement and also for the obligations of the Acquirer laid down in the SEBI (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments made thereof.

2) Pursuant to Regulation 12 of the Regulations, the Acquirer has appointed Mark Corporate Advisors Private Limited as Manager to the Offer.

3) The Acquirer has appointed Venture Capital and Corporate Investments Private Limited, as Registrar to the Offer having Registered Office at 12-10-167, Bharat Nagar Hyderabad-500018, Contact No.: +91 40 2381 8475/8476, Email ID: pvsrinivas@vccipl.com, Investor Grievance Email ID: investor.relations@vccipl.com; Contact Person: Mr. P V Srinivas Rao, SEBI Reg. No.: INR000001203.

4) In this DPS, any discrepancy in any table between the total and sums of the amount listed is due to rounding off and/or regrouping.

5) This DPS and the PA will also be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

Issued by Manager to the Offer:

MARK

MARK CORPORATE ADVISORS PRIVATE LIMITED
CIN: U67190MH2008PTC181996
SEBI Regn No.: INM000012128
404/1, The Summit Business Bay, Sant Janabai Road (Service Lane), Off Western Express Highway, Vile Parle (East), Mumbai-400 057.
Contact Person: Mr. Manish Gaur
Tel. No.: +91 22 2612 3207/08
Email ID: openoffer@markcorporateadvisors.com
Website: www.markcorporateadvisors.com

For and on behalf of the Acquirer:

Sd/-
Siva Dharma Teja Yadlapalli
("Acquirer")
Place : Bhadrachalam, Telangana
Date : February 10, 2023

సంపాదకీయం

మాంద్యం మేఘాలు

'పెట్టుబడి'కి పుట్టినిల్లు అయిన ఇంగ్లండ్, అమెరికా, ఫ్రాన్స్ దేశాలతో పాటు ప్రపంచమంతటా మాంద్యం మేఘాలు ఆవరించాయి. సంపద కేంద్రీకరణ వినాశకర విధానాల వల్ల ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న దశలో కోవిడ్ మహమ్మారి ముంచెత్తడం, లాక్‌డౌన్లు తదితర పరిణామాలతో మళ్లీ కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి దారీ దేశాలను కుదిపేస్తున్న ప్రజాందోళనలకు కారణం ఆయా దేశాల్లో ప్రభుత్వాలు అమలు చేస్తున్న నయా ఉదారవాద విధానాలే. సంక్షోభం అనేది 'పెట్టుబడి' విత్తులోనే దాగుందన్నది మార్క్సిజం ఏనాడో చెప్పింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత సంక్షేమ రాజ్య విధానాలు అనుసరించిన పెట్టుబడిదారీ దేశాలు.. ఆ తర్వాత థాచర్-రీగన్ సూత్రీకరణలతో ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి మార్కెట్‌కు దోచిపెట్టడమే ప్రధాన బాధ్యతగా నయా ఉదారవాద దోపిడీ మంత్రాంగాన్ని జపిస్తూవచ్చాయి.

ఎత్తుగడలనే పాలకులు అవలంబించడంతో ఎక్కడికక్కడ ఆర్థిక అసమానతలు పెరిగి సంక్షోభం మరింతగా ముదిరింది. బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం కారణంగా, రైల్వే సిబ్బంది, వైద్యులు, ఉపాధ్యాయులు, ఇతర రంగాల ఉద్యోగులు సమ్మెలతో హోరెత్తిస్తున్నారు. లక్షలాది మంది ప్రజానీకం వీధుల్లోకి వచ్చి సంఘీభావం తెలియజేస్తూ ప్రజా ఐక్యత చాటుతుండటం హర్షణీయం. ఫ్రాన్స్‌లో పెన్షన్ వయస్సును 64ఏండ్లకు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ 11లక్షల మందికి పైగా కార్మికులు రెండు వారాల్లో రెండోసారి నిరసన చేపట్టారంటే ఆర్థిక సంక్షోభ ప్రభావాలు వారిపై ఎంత తీవ్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఆస్ట్రేలియాలో రవాణా కార్మికుల సమ్మె సైతం పెట్టుబడిదారీ దోపిడీపై వెల్లువెత్తుతున్న ప్రజాగ్రహంలో నుంచి పుట్టుకొచ్చిందే. శ్రీలంక, ఆ తరువాత పాకిస్థాన్ ఇలా ఒక్కొక్కటిగా ఆసియా దేశాలు కూడా సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలతో భారత్ కూడా తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోంది. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిందే దరిమిలా మౌలిక, సేవా, ఆహార రంగాలన్నింటిని అంబానీ, అదానీలకే దోచిపెడుతున్న వైనాన్ని చూస్తున్నాం. ఇప్పుడు ప్రకంపనలు సృష్టిస్తున్న అదానీ కుంభకోణం... దానికి బ్యాంకులు, ఎల్ఐసీ వంటి విత్త సంస్థలు రూ.వేలాది కోట్లు రుణాలు కుమ్మరించినందున దేశ ఆర్థిక



వ్యవస్థపై ఇంకెంతటి ప్రభావం చూపనుందో!

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి దారీ దేశాలను కుదిపేస్తున్న ప్రజాందోళనలకు కారణం ఆయా దేశాల్లో ప్రభుత్వాలు అమలు చేస్తున్న నయా ఉదారవాద విధానాలే. సంక్షోభం అనేది 'పెట్టుబడి' విత్తులోనే దాగుందన్నది మార్క్సిజం ఏనాడో చెప్పింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత సంక్షేమ రాజ్య విధానాలు అనుసరించిన పెట్టుబడిదారీ దేశాలు.. ఆ తర్వాత థాచర్-రీగన్ సూత్రీకరణలతో ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి మార్కెట్‌కు దోచిపెట్టడమే ప్రధాన బాధ్యతగా నయా ఉదారవాద దోపిడీ మంత్రాంగాన్ని జపిస్తూవచ్చాయి. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వంటి సంస్థల మాటున రుణాలు ఎరగా వేసి పేద, వర్ధమాన దేశాలను పెట్టుబడిదారీ దేశాలు నడ్డివిరుస్తూ వస్తున్నాయి. విత్త సంస్థల షరతులతో పాలకులు మోకరిల్లడంతో శ్రామికులు, రైతులు, సాధారణ ప్రజానీకం బతుకులు అగమ్యగోచరంగా మారిన సంగతి విదితమే. స్వేచ్ఛా వాణిజ్యం మాటున పెట్టుబడిదారీ గుత్తాధిపత్యానికి అన్ని రంగాలలో స్వేచ్ఛను అనుమతించడంతో ప్రపంచంలో అసమానతలను ఆకాశమంత పెరిగిపోయాయి.

ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదలతో సహా ప్రస్తుత ఆర్థిక మాంద్యం మేఘాలు ఆవరించడానికి కోవిడ్‌ను, రష్యా-ఉక్రెయిన్ వివాదాన్ని పెట్టుబడిదారీ దేశాలు సాకుగా చెబుతున్నాయి. వాస్తవానికి 2008లో అమెరికాలో మొదలైన ప్రపంచ సంక్షోభానికి ఇది కొనసాగింపే తప్ప కొత్తగా పురుడుపోసుకున్నది కాదు. గూగుల్, ఫేస్‌బుక్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి పెద్ద టెక్ కంపెనీలన్నీ ఉద్యోగుల తొలగింపును ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. గత ఏడాది టెక్ కంపెనీలు లక్షన్నర మందికి పైగా ఉద్యోగులను ఇళ్లకు పంపినట్లు అంచనా. రోబోల కంటే హీనంగా వేతనజీవులను అమెజాన్ రాచిరంపాన పెడుతోందంటూ గతవారం బ్రిటన్‌లోని అమెజాన్ కార్మికులు సెంట్రల్ ఇంగ్లండ్‌లోని కంపెనీ గిడ్డంగి వద్ద సమ్మె చేపట్టారు. ఒక్క అమెజానే కాదు... కార్పొరేట్ కంపెనీలన్నీ ఇదే తీరుతో శ్రమదోపిడీకి పాల్పడుతున్నా..పాలకులు నోరు మెదపడం లేదు. సులభ వ్యాపార ర్యాంకింగ్‌లో పోటాపోటీగా కార్పొరేట్ సేవలో పునీతమవుతున్నారే మినహా కష్టజీవుల గోడుపట్టడం లేదు. భారత్‌లో ఆర్థిక సంక్షోభాన్ని కప్పిపుచ్చేందుకు జాతియత, మెజారిటీ మతోన్మాద ఆగడాల కత్తి దూస్తోంది. ఈ దరిమిలా విశాల ఐక్య వేదికలు నిర్మించి అటు కార్పొరేట్ దోపిడీనీ, ఇటు మతోన్మాద దాడులను తిప్పికొడితోనే ప్రజానీకానికి మనుగడ.

కుల రక్కసి కరాళ నృత్యం అంతం చేద్దాం!

నేను విప్లవ కారుణ్ణి. అన్ని దేశాలూ నావే. నిజమైన విప్లవ కారుడు ఓ అద్భుతమైన ప్రేమికుడై ఉంటాడని నేను చెప్తే మీకు కాస్త ఆశ్చర్యంగానే ఉండొచ్చు. కానీ, ప్రేమించే గుణాన్ని కోల్పోయిన వాడు ఎన్నటికీ గొప్ప విప్లవకారుడు కాలేడు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికీ అన్యాయం జరిగినా మనం గాఢంగా ప్రతి స్పందించడం చాలా అవసరం. ప్రతి వారికీ ఉండి తీరాల్సిన అద్భుతమైన లక్షణం అదే!

- చే గువేరా

కర్నూలు జిల్లాలో కులరక్కసి కరాళ నృత్యం చేస్తోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో వళ్ళు గగుర్పొడిచే నిజాలు బయటపడ్డాయి. సుమారు ఎనభైతొమ్మిది గ్రామాల్లో పదిహేను రకాల కులవివక్షలు కనిపించాయి. అరవైనాలుగు గ్రామాల్లో దళితులకు దేవాలయ ప్రవేశంలేదు. ముప్పయి గ్రామాల్లో దళితులు రచ్చబండపై కూర్చోవడానికి వీల్లేదు. ఇప్పటికీ అక్కడ ఏడు గ్రామాల్లో టీ కొట్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతూ ఉంది. ఆరు గ్రామాల్లో దళితుల్ని హెూటళ్ళలోకి అసలే అనుమతించరు. ఇరవైఏడు గ్రామాల్లో చాకలివారు దళితుల బట్టలు ఉతకరు. తొమ్మిది గ్రామాల్లో క్షురకులు దళితులకు క్షవరం చేయరు. ఈ పనుల కోసం వారు సమీపంలోని పట్టణాలకు వెళుతున్నారు.




డాక్టర్ దేవరాజు మహారాజు

"జుట్టు కత్తిరించడం మంగలి యొక్క పవిత్రమైన ధర్మం కాదు. ఇది ఒక వ్యాపారం. చెప్పులు కుట్టడం మాదిగవాడి పవిత్ర ధర్మం కాదు. అది కూడా వ్యాపారమే! ప్రదర్శించే పూజలు, హెూమాలు, ఉత్సవాలలో కూడా అది జరుగుతోంది. ఇది బ్రాహ్మణుడి పవిత్రమైన ధర్మమేమీ కాదు. అలా అనుకోవడం మన అజ్ఞానం. మన అజ్ఞానం మీదే బ్రాహ్మణుడికి తిని కూర్చునే పెద్ద వ్యాపారం జరుగుతూ ఉంది!" అని అన్నారు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆధునికులుగా మనకు తోచకపోతే పోయింది. కనీసం కొందరు మహానుభావులు చెప్పిన దాంట్లోంచి సారాంశమైన గ్రహించాలి కదా? ఇదే విషయం మీద డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ఏం చెప్పారో గమనించండి... "బ్రాహ్మణులు, కోమట్లు, షేక్‌లు, సయ్యద్‌లు పెద్ద కులాలకు చెందినవారు. కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి, సాలె, మాల, మాదిగలు చిన్న కులాల వారు. వీరి సంఖ్య 90శాతం దాకా ఉంది. కుల భేదాల వల్ల వీరి మేధస్సు బందీ అయిపోయింది. వీరిని పైకి తెస్తే తప్ప, దేశ పునర్నిర్మాణం జరగదు. కాళ్ళూ, చేతులూ కదిలించకపోతే శరీరానికి పక్షవాతం వచ్చినట్లు... దేశానికీ పక్షవాతం వచ్చింది. దేశంలోని ఈ 90శాతం ప్రజలకు రెండువేల సంవత్సరాలుగా పక్షవాతం వచ్చింది. సమాజంలో వీరిని ఎక్కడికక్కడ పాతరేసి స్థిరపరిచారు. కదలిక లేకుండా చేశారు. బానిసత్వానికి మూల కారణం ఇదే. ఇప్పటికైనా మారకపోతే మరోసారి బానిసలమయ్యే ప్రమాదముంది." ఇలాంటి హెచ్చరికల్ని మనం ఇప్పటికైనా పట్టించుకోవాలా? వద్దా? ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యాధునికులమని గొప్పలు పోవడం కాదు, అందుకు తగిన విధంగా ఆలోచనా సరళిని మార్చుకోవాల్సి ఉంది.

మంత్రాలయ మఠంలో- చదువుకున్న దళితులైనా సరే, కేవలం ఊడ్చడానికే అర్హులు! ఆ పని తప్ప మరో పని చేయనివ్వరు. బిల్లులు రాయడానికి గానీ, రిసెప్షనిస్ట్‌లుగా పని చేయడానికి గానీ వారికి అవకాశమివ్వరు. అక్కడవారు చదువుకున్న చదువు వృథా కావల్సిందే! కొన్ని ఊళ్ళలో దళితులు మోటారు వాహనాలపై తిరగకూడదు. పెళ్ళి ఊరేగింపులు సైతం వాహనాలపై చేసుకోగూడదు. కాలి నడకన వెళ్ళాల్సిందే. మంచి నీటి బావుల్లోకి సైతం దిగనివ్వరు. బావిలోంచి నీరే తోడుకోనివ్వనప్పుడు, ఇక నీళ్ళలోకి దిగి పనులు చేయనిస్తారా? దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేయడమన్నది ఊహకు అందని విషయం. మంత్రాలయ మండలంలోని బసాపురంలో పెత్తందార్ల కార్లు వెళుతూ ఉంటే ఎంతటి విద్యావంతులైన, దళితులయినా సరే... టక్కున లేచి నిలబడి వంగి నమస్కారం పెట్టాల్సిందే. కర్నూలు మండలం దేవమడ గ్రామంలోనూ ఇంకా కొన్ని చుట్టుపక్కల గ్రామాల్లోనూ గ్రామ వాలెంటీర్‌లు దళితుల ఇండ్లకు వెళ్ళరు. వాళ్ళనే తమ ఇళ్ళకు పిలిపించుకుంటారు. ఊళ్ళోని ప్రతి ఇల్లూ తిరగడమన్నది గ్రామ వాలంటీర్ల ఉద్యోగ ధర్మం. దాన్ని పక్కన పెట్టి వ్యవహరించడం ఎంత తప్పూ? అయితే వారిని అడిగేవారు లేరు. మన తెలుగు రాష్ట్రాల్లోనే ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంతటి వివక్ష కొనసాగుతూ ఉందంటే... మనుషులుగా మనమంతా తలవంచుకోవాలి. అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వోద్యోగులు, పరిపాలకులు సిగ్గుపడాలి!

కర్నాటకలో కొప్పల్ జిల్లా మయాపూర్ గ్రామంలో అగ్రవర్ణం వారు దళిత కుటుంబానికి ఇరవై అయిదు వేల రూపాయల జరిమాన విధించారు. ఎందుకంటే ఒక దళితుడు గుడి బయట నిలబడి, కళ్ళు మూసుకుని దేవుడికి దండం పెట్టుకుంటున్నాడు. ఆ సమయంలో వెంట ఉన్న అతని రెండేండ్ల కొడుకు గబుక్కున గుళ్ళోకి వెళ్ళిపోయాడు. తను దళితుడినని, తను గుళ్ళోకి వెళ్ళకూడదని ఆ పసివాడికి తెలియదు. ఆ రోజు ఆ పసివాడి పుట్టిన రోజు. అందుకే వాణ్ణి తీసుకుని తండ్రి గుడికి వెళ్ళాడు. వాణ్ణి చల్లగా చూడమని కోరుకుంటూ ఆ దళితుడు దండం పెట్టుకుంటూ ఉండగా... ఆ "ఘోర ప్రమాదం" జరిగిపోయింది. ఒక దళితుడు గుళ్ళోకి జొరబడ్డాడని, గుడి మైల పడిందనీ, దాన్ని ప్రక్షాళన చేయాలని... అందుకు 25వేలు ఖర్చు అవుతుందనీ పూజారులు బెదిరించారు. తనకు అంతశక్తి లేదని, తను ఒక నిరుపేదనని దళితుడు ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. అగ్రవర్ణ అహంకారం తగ్గలేదు. పెద్ద గలాటా జరిగింది. ప్రభుత్వాధికారుల చొరవతో విషయం సద్దుమణిగింది. ఇంగిత జ్ఞానం లేక, మానవత్వం లేక మనుషులు ప్రవర్తిస్తున్నప్పుడు - గోరుతో పోయేది గొడ్డళ్ళదాకా వస్తుంది. ఇది 2021 సెప్టెంబర్ సంఘటన. ఇలాంటి సంఘటనే తమిళనాడులో జరిగింది. ఒక గుళ్ళోకి దళిత మహిళను రానియ్యలేదు. ఆ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్‌కు తెలిసింది. వెంటనే ఆ గుడికి సంబంధించిన ఇరవైమంది పూజారుల మీద ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టించి వారిని జైలుకు పంపాడు. ఇతర రాష్ట్రాలలో కూడా అలా చేయగలిగే అవకాశం ఆయా మంత్రులకు, ముఖ్యమంత్రులకు ఉంటుంది. రాజ్యాంగం



గురించి అందరూ గొప్పగా మాట్లాడుతారు కానీ, ఎవరైనా అలా చేస్తున్నారా?

మహిళల అభ్యున్నతికై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్త్రీలకు బస్సు ప్రయాణం ఉచితం చేశాడు. ఒకరోజు కన్యాకుమారి జిల్లా వాణీయం కుడి గ్రామానికి చెందిన సెల్వం అనే డెబ్బయేండ్ల మహిళ తన చేపల బుట్టతో బస్సు ఎక్కింది. చేపలు వాసన వస్తున్నాయంటూ కండక్టర్ బలవంతంగా ఆమెను బస్సు నుండి దింపేశాడు. అవి నిలువ చేపలు కావని, ఆ రోజు పట్టినవేనని, చేపలన్నాక కొంచెం వాసనొస్తాయనీ, అయినా తను ఎక్కువ దూరమేమీ రావడం లేదని ఆ వృద్ధురాలు ఎంత మొత్తుకున్నా కండక్టర్ వినలేదు. 'పాపం పోనీయండి' - అని తోటి ప్రయాణీకులు చెప్పినా, అతను వినిపించుకోలేదు. బలవంతంగా దింపేశాడు. ఆమె కుళచ్చల్ బస్టాండ్‌లో అందరికీ తనకు జరిగిన అన్యాయం చెప్పుకుంది. ఆనోటా ఆనోటా అది సోషల్ మీడియాకెక్కింది. రవాణాశాఖ అధికారులకు, తర్వాత ముఖ్యమంత్రికీ తెలిసింది. ఆ వృద్ధురాలి హక్కును కాదన్నందుకు ఆ బస్సు కండక్టర్, డ్రైవర్‌లను సస్పెండ్ చేశాడు స్టాలిన్. అణగారిన వర్గాలకు ఎక్కడికక్కడ న్యాయం జరగాలంటే చిత్తశుద్ధి ఉన్న నాయకులు కావాలి. ఉట్టి 'భాషణ్'లిచ్చే నాయకులు వృథా కదా మిత్రో?

మనుస్మృతి ప్రకారం మహిళలందరూ శూద్రులే. మహిళలకు పుట్టిన వారంతా శూద్రులే అవుతారు కానీ, మళ్ళీ అందులో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఎలా పుట్టగలరూ? పుట్టిన వాళ్ళందరూ శూద్రులే అయినప్పుడు అగ్ర-నిమ్న వర్ణాలెందుకూ? ఇదంతా బుద్ధి తక్కువ వ్యవహారంగా అనిపించడం లేదూ? అది అలా ఉండనిచ్చి మరొక విషయం చూద్దాం. హిందూ దేవుళ్ళలో బ్రాహ్మణులు లేరు. అధిక భాగం క్షత్రియులే. అలా అయినప్పుడు బ్రాహ్మణ వర్ణానికి మొదటి స్థానం ఎవడిచ్చాడు? ఇదంతా కాదు. మహిళలు శూద్రులయినప్పుడు, ఉన్న జనాభా అంతా శూద్రులే - అందరూ సమానులే. విజ్ఞాన శాస్త్రం అదే చెప్పింది - మానవజాతి అంతా ఒక్కటే కాబట్టి, అందరూ సమానులే - అని అంది. మనుధర్మ శాస్త్ర ప్రకారం కూడా మనుషులంతా సమానులే- అని మనం అర్థం చేసుకోవాలి.

మనుస్మృతి ప్రకారం మహిళలందరూ శూద్రులే. మహిళలకు పుట్టిన వారంతా శూద్రులే అవుతారు కానీ, మళ్ళీ అందులో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఎలా పుట్టగలరూ? పుట్టిన వాళ్ళందరూ శూద్రులే అయినప్పుడు అగ్ర-నిమ్న వర్ణాలెందుకూ? ఇదంతా బుద్ధి తక్కువ వ్యవహారంగా అనిపించడం లేదూ? అది అలా ఉండనిచ్చి మరొక విషయం చూద్దాం. హిందూ దేవుళ్ళలో బ్రాహ్మణులు లేరు. అధిక భాగం క్షత్రియులే. అలా అయినప్పుడు బ్రాహ్మణ వర్ణానికి మొదటి స్థానం ఎవడిచ్చాడు? ఇదంతా కాదు. మహిళలు శూద్రులయినప్పుడు, ఉన్న జనాభా అంతా శూద్రులే - అందరూ సమానులే. విజ్ఞాన శాస్త్రం అదే చెప్పింది - మానవజాతి అంతా ఒక్కటే కాబట్టి, అందరూ సమానులే - అని అంది. మనుధర్మ శాస్త్ర ప్రకారం కూడా మనుషులంతా సమానులే- అని మనం అర్థం చేసుకోవాలి. మనమంతా బాల్యంలో బాలకులం. యవ్వనంలో యువకులం. వృద్ధాప్యంలో పండుటాకులం... అంతే! మనువును తిరస్కరిస్తేనే ఎవరికైనా కాస్త బుద్ధిజ్ఞానం పెరుగుతుంది. రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఒక పెద్దాయన పక్కనున్న యువకుణ్ణి ఊహించని ప్రశ్న అడిగాడు. మీ కేస్ట్ ఏమిటీ అని! యువకుడు అందగాడే కాదు తెలివైనవాడు కూడా. విషయం గ్రహించి వెంటనే 'సాఫ్ట్‌వేర్' అండీ అన్నాడు.

"భలే జోకులేస్తావు బాబూ నేను అడిగింది వేరు. నువ్వు చెప్పేది వేరు. పోనీ, మీ నాన్నగారి కులమేమిటీ" అని మళ్ళీ అడిగాడు పెద్దాయన.

"ఆయనా? ఆయన ఎలక్ట్రికల్ అండీ" అన్నాడు యువకుడు.

'పోనీలే - నీకు చెప్పాలని లేనట్లుంది! ఈ మధ్య ఏమిటో కుర్రవాళ్ళు చిత్రమైన జవాబులు చెపుతున్నారు. కులం చెప్పుకుంటే నామోషీయేమో" - అని ముఖం మాడ్చుకుని, ముఖం కూడా తిప్పుకున్నాడు.

"మీరు పెద్దవారు. మీకు తిక్కతిక్కగా సమాధానాలు చెప్పాలని నాకు లేదు. విషయేమిటంటేనండీ... భగవద్గీతలోని నాలుగో అధ్యాయంలో పదమూడవ శ్లోకం ఒకసారి నెమరు వేసుకోండి. మీకే అర్థమవుతుంది!" అన్నాడు.

"అవునూ ఏముంది అందులో?" ఈ కుర్రాడికి గీతలోని విషయాలు కూడా తెలుసా? అని ఆశ్చర్యపోతూ అడిగాడు.

"గుర్తులేకపోతే ఫరవాలేదు. ఇంటికెళ్ళాక చూసుకోండి!" నవ్వుతూ బదులిచ్చాడు యువకుడు.

"సరే బాబూ చెబుదూ అందులో ఏముందో" అన్నాడు పెద్దాయన.

"ఏముందంటే... కులమనేది పుట్టుకతో కాదు, చేసే వృత్తితో వస్తుంది- అని ఉంది. దాని ప్రకారమే చెప్పానండీ అంతే - మిమ్మల్ని ఆటపట్టించాలని కాదు - మీకేమో కోపం వచ్చేసింది" అని నవ్వుకొనసాగించాడు. పెద్దాయనకు ఎక్కడో కలుక్కుమంది. 'జ్ఞానం' వయసు పెరిగితే రాదు - బుద్ధి పెరిగితేనే వస్తుందని అప్పుడే తెలుసుకున్నాడు. పాత తరహాలో ఇక మాట్లాడగూడదని కూడా అనుకున్నాడు.

మనుస్మృతి ప్రకారం- (త్రిన్న;9/93) పురుషులు 24-30ఏళ్ళ వయసులో 8-12ఏళ్ళ వయసులో ఉన్న బాలికల్ని పెండ్లి చేసుకోవాలి. ఇదే కాదు 3-4 ఏళ్ళ బాలికలకు 7-8ఏళ్ళ బాలురకు కూడా పెళ్ళిళ్ళు చేసిన ఆచారం ఈ దేశంలో కొనసాగింది. మరి సమకాలీనంలో దాన్ని కొనసాగించడం లేదు కదా? అందుకే సంప్రదాయం ముసుగులో పనికిరాని ఆచారాల్ని వదిలేయాలి. అన్నీ ఆలోచించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేశాడన్న విషయం గుర్తుంచుకోవాలి!

- వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.



ధనిక రాష్ట్రంలో వేతన కష్టాలు

తెలంగాణ ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.2.90 లక్షల కోట్లతో బాహుబలి బడ్జెట్‌ను శాసనసభలో ఈనెల 6న ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం గురించి ఆర్థికశాఖ మంత్రి కితాబునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు కీలక భాగస్వామ్యం వహిస్తున్నారని, వారి సంక్షేమమే పరమావధి అని చెప్పారు. దేశంలో ఎక్కడలేని విధంగా అత్యధిక వేతనాలు ఇస్తున్నామని, వారి ప్రయోజనాల విషయంలో ఏనాడు తక్కువ చేయలేదంటూ పేర్కొ న్నారు. ఎక్కువ జీతాలేమోగానీ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతినెల జీతంకోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత రెండేండ్లుగా వేతనాల చెల్లింపు విషయంలో జాప్యం జరుగుతున్నది. మరోపక్క ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక బిల్లులన్ని నిలిచిపోయాయి. రుణాలు, అడ్వాన్సులు, రీయంబర్స్‌మెంట్ బిల్లులకు గత కొన్ని నెలలుగా మోక్షం లభించడం లేదు. ఖజానా కార్యాలయం నుంచి టోకెన్లు జనరేట్ అవుతున్నాయే తప్ప 'ఈ-కుబేర్' నుంచి డబ్బులు మాత్రం ఉద్యోగుల ఖాతాల్లో జమ కావడం లేదు.

ఒకప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీన జీతాలు వచ్చేవి. సాధారణ పరిపాలన శాఖ ఏప్రిల్ 1990లో ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వు నెం.223 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతభత్యాలు చెల్లించాలి. కానీ గత రెండేండ్లుగా ధనిక రాష్ట్రంలో జీతాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో సచివాలయం ఉద్యోగులకు ఒకటో తేదీన జీతంవస్తే ఆయా శాఖాధిపతి కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు 2వ తేదీ నుండి 5వ తేదీ లోపు జీతాలు అందుతాయి. కానీ మిగతా జిల్లాల్లో ఏ తేదీన జీతాలు జమవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రతి నెలా పలాన తేదీన జీతం వస్తుందని నమ్మకాన్ని ఉద్యోగులకు ప్రభుత్వం కల్పించడం లేదు. వివిధ మార్గాల ద్వారా వస్తున్న రాబడులు సంక్షేమ పథకాల సబ్సిడీలు, వడ్డీల చెల్లింపులకే సరిపోతుండడంతో ఉద్యోగులకు ప్రతినెలా జీతాలు చెల్లించడం కష్టమవుతున్నది. సరైన సమయానికి జీతాలురాక ఇంటి అద్దెలు, నిత్యావసర వస్తువుల కొనుగోళ్లు, ఈఎంఐల చెల్లింపులకు ఉద్యోగులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి దాపురించింది.

ఉద్యోగుల బిల్లులన్నీ పెండింగ్...

ఉద్యోగుల సరెండర్ లీవ్, మెడికల్ రీయంబర్స్‌మెంట్, టీఎస్ జీఎల్ఐ క్లైములు, జీపీఎఫ్, పీఆర్సీ బకాయిలు మొదలైన బిల్లులన్నీ ట్రెజరీశాఖలో గత కొన్ని నెలలుగా నిలిచిపోయాయి. జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) కింద ప్రతి ఉద్యోగ మూలవేతనం నుంచి ప్రభుత్వం 6శాతం మినహాయింపులు చేస్తుంది. దీని సొమ్ము రాష్ట్ర ప్రభుత్వ ట్రెజరీశాఖలో జమవుతుంది. 20ఏండ్ల సర్వీస్ పూర్తయిన ఉద్యోగ ఉపాధ్యాయులు జీపీఎఫ్ ఖాతాల నుండి పాక్షిక ఉపసంహరణ కింద సొమ్ము తీసుకుంటారు. ఈ విధంగా తీసుకుంటున్న జీపీఎఫ్ బిల్లులు గత కొన్ని నెలలుగా అనేక జిల్లాల్లో నిలిచిపోయాయి. ఫలితంగా గృహ నిర్మాణం, ఆరోగ్య సంబంధ విషయాలు, వివాహ శుభకార్యాలు, పిల్లల చదువులు మొదలైన వాటికి ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు జమ చేసుకున్న సొమ్ము ప్రభుత్వం తమ అవసరాలకు వాడుకోవడం వల్ల అవసరాల నిధి అక్కరకు రాకుండాపోయింది. అలాగే పీఆర్సీ ఏరియర్స్ బిల్లులు, సిపిఎస్ ఉద్యోగుల డి.ఏ బకాయిలు చాలా నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. సమయం ముగిసిన లైఫ్ ఇన్సూరెన్స్ బాండ్ల క్లైముల యొక్క బిల్లులు అందక రిటైరైన ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉద్యోగుల వైద్యానికి సంబంధించిన రూ.2లక్షల లోపు అత్యవసర మెడికల్ బిల్లులు కూడా మంజూరు కావడం లేదు.

నూతన పద్ధతిలో నేరుగా ఖాతాలోనికే...

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వం బిల్లుల చెల్లింపుల కోసం ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం (ఐఎఫ్ఎంఐఎస్) రూపొందించింది. దీని ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన బిల్లులను డిడిఓలు తయారుచేసి ఎస్‌టిఓ కార్యాలయాలకు పంపిస్తారు. ఆ వెంటనే టోకెన్ నెంబర్ జనరేట్ అవుతుంది. దాని ఆధారంగా సొమ్ము మంజూరు కావాలి. ఇంతకు ముందు టోకెన్ జనరేట్ అయినా కొన్ని రోజులకే ఉద్యోగుల ఖాతాల్లో బిల్లుల సొమ్ము జమయ్యేది. కానీ ప్రస్తుతం బిల్లు క్లియర్ కావాలంటే ఆర్థికశాఖ అనుమతి ఉండాల్సిందే. ట్రెజరీశాఖకు చెందిన ఆడిట్ అధికారులు ఆడిట్ చేసిన అనంతరం బిల్లులు ఈ-కుబేర్ పోర్టల్‌లో అప్ లోడ్ చేస్తారు. ఖజానా శాఖకు వస్తున్న రాబడుల ఆధారంగా బిల్లులను మంజూరు చేస్తారు. ఓ నెలలో రైతుబంధు... ఇంకో నెలలో ఇంకో పథకం... ఇలా ప్రతి నెలలో సంక్షేమ పథకాలకే వచ్చిన నిధులన్నీ ఖర్చవుతున్నాయి. జీతాల కోసం నిధులు సమకూర్చుకోవడంలో ఆలస్యం జరగడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు సమయానికి వేతనాలు రావడం లేదు. ప్రయివేట్ సెక్టార్‌లో పనిచేసే ఉద్యోగులకు ఆయా సంస్థలు ఒక తేదీని నిర్ణయించి జీతాలు జమ చేస్తాయి. కానీ ప్రభుత్వోద్యోగులకు అలా ఎందుకు ఇవ్వడంలేదనే ప్రశ్నలు వారి నుండి వ్యక్తమవుతున్నాయి. ధనిక రాష్ట్రంలో జీతాల కోసం, బిల్లుల మంజూరు కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి వేతన జీవుల వెతలు తీర్చాల్సిన అవసరముస్నది.




అంకం నరేష్

సెల్: 6301650324

ప్రభుత్వ బీమా రంగంపై ముప్పేట దాడి... ఉద్యోగుల ముందున్న కర్తవ్యం

దేశానికి ఏటా దాదాపు రూ.4లక్షల కోట్ల మేరకు నిధులు అందించే ప్రభుత్వ బీమా పరిశ్రమకు 2023-24 బడ్జెట్ ప్రతిపాదనలు ఏమాత్రం ఉపయోగకరంగా లేవు. ఎల్.ఐ.సి సంస్థకు, పాలసీ దారులకు భారంగా మారిన బీమా ప్రీమియం పైన అన్యాయంగా విధిస్తున్న 18శాతం జీఎస్‌టీ ఏమాత్రం తగ్గించలేదు. పైపెచ్చు ఏప్రిల్, 2023 తరువాత తీసుకునే పాలసీల ఏడాది ప్రీమియమ్ రూ.5 లక్షలు దాటితే, వాటి మెచ్యూరిటీపై పన్ను వేసే విధంగా పద్ధతి ప్రతిపాదించారు. అంటే దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇఇఇ పద్ధతికి స్వస్తి పలికి, ఈఈటి (Exempt, Exempt, Tax) పద్ధతి తీసుకొస్తున్నారు. ఆరోగ్య బీమా చేస్తే ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితులు మరింత పెంచాలన్న విజ్ఞప్తులను పెడచెవిన పెట్టారు. దేశీయ పొదుపు ప్రస్తుతం దేశ జీడీపీలో 28శాతం నుండి 29శాతం మధ్యలో ఉంది. కొన్ని ఏండ్ల క్రితం ఇది 37శాతం ఉండేది. ప్రజల పొదుపు సామర్థ్యం పడిపోవడం, ఉద్యోగాల లేమి, మితిమీరిన ద్రవ్యోల్బణం, గ్యారెంటీలేని ఉద్యోగాల వలన దేశీయ పొదుపు క్రమేపీ క్షీణిస్తూ వస్తోంది. దేశీయ పొదుపు మూడు విధాలుగా ఉంటుంది. 1. కుటుంబ పొదుపు 2. కార్పొరేట్ పొదుపు 3. ప్రభుత్వ రంగ సంస్థల పొదుపు.



పి. సతీష్
9441797900


1. కుటుంబ పొదుపు - ఇది మొత్తం దేశీయ పొదుపులో సుమారు 60శాతం ఉంటుంది. ఇందులో రెండు భాగాలు. ఆర్థిక పొదుపు (అంటే బ్యాంక్, బీమా, పీఎఫ్, పెన్షన్, పోస్ట్ ఆఫీస్‌లలో చేసే పొదుపు). భౌతిక పొదుపు (బంగారం, భూములు, రియల్ ఎస్టేట్ తదితర పొదుపు)

2022-23లో సుమారు రూ.17లక్షల కోట్లు ఆర్థిక పొదుపు రూపేణా సమీకరించబడగా, 2023-24 నాటికి అది రూ.25 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఈ సొమ్మంతా ప్రభుత్వ పెట్టుబడులకు ఉపయోగపడతాయి. కార్పొరేట్ పొదుపు - ఇది మొత్తం దేశీయ పొదుపులో 34శాతం ఉంటుంది. ఇది ఆయా కార్పొరేట్‌ల సొంత ప్రయోజనాల కోసం వినియోగించబడుతుంది. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా సమీకరించబడే పొదుపు-ఇది కేవలం 5శాతం మాత్రమే. ప్రజల పొదుపు ప్రభుత్వ నియంత్రణలో ఉంటేనే, ప్రజా సంక్షేమం కోసం దానిని ఉపయోగించు కునే అవకాశం ఉంటుంది. ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో ప్రజా పొదుపు, వారికి విపరీతమైన లాభాలు తెచ్చిపెడుతుంది తప్ప, సమాజానికి ఎటువంటి ఉపయోగం లేదు. అందుకే కుటుంబ పొదుపుని ప్రోత్సహించాలి. కానీ, దానికి విరుద్ధంగా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయి.

బీమా రంగానికి ప్రత్యేక ఆదాయపు టాక్స్ స్లాబ్‌ను కల్పించాలన్న బీమా రంగ విజ్ఞప్తులను ఆర్థికమంత్రి ఏమాత్రం పట్టించుకోలేదు. పైపెచ్చు ఆదాయపు పన్ను కట్టేవారిని నూతన టాక్స్ విధానంలోకి తీసుకువచ్చే విధంగా ఈ బడ్జెట్‌లో స్లాబ్స్‌లో మార్పులు ప్రతిపాదించారు. ఈ చర్య ఆదాయపు పన్ను రాయితీ కోసం జీవిత బీమా పాలసీలు తీసుకునే వారిని నిరుత్సాహ పరిచినట్టే అవుతుంది. సార్వత్రిక సామాజిక భద్రత లోపించిన మన దేశంలో, ఇటువంటి చర్యలు ప్రజలు స్వచ్ఛందంగా కల్పించుకునే సామాజిక భద్రతను, పొదుపు అలవాటుని దెబ్బ తీస్తాయి.

ప్రభుత్వ బీమా రంగంపై అలుపెరగని దాడి!!

2021-22 బడ్జెట్‌లోనే రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను, ఒక ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీని ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయబో తున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. జీఐబిఎన్ఎ చట్టం-2021 ద్వారా ప్రభుత్వానికి అపరిమితమైన అధికారాలు లభించాయి. ప్రభుత్వం అనుకుంటే ఏ పీఎస్, జిఐ కంపెనీలోనైనా ప్రభుత్వ ఈక్విటీని 51శాతం కన్నా దిగువకు తగ్గించవచ్చు. అందువల్ల ఈ చట్టం ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీల ప్రయివేటీకరణకు మార్గం సుగమం చేసింది. అయితే, ఏఐఐఐఏ మడమ తిప్పకుండా చేసిన పోరాటాల వల్ల ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీ అమ్మకం తాత్కాలికంగా నిలుపుదల అయ్యింది. అయితే, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలలోని కొన్ని బ్రాంచ్‌లు, డివిజనల్ కార్యాలయాలను మూసివేయడానికి లేదా విలీనం చేయడానికి ఇటీవలి జరుగుతున్న ప్రయత్నాలు ప్రయివేటీకరణ దిశగా అడుగులు మాత్రమే అని గమనించాలి.



స్విస్ రే సిగ్మా అధ్యయనం ప్రకారం... ప్రపంచంలోనే పది అతిపెద్ద బీమారంగ మార్కెట్లలో ఇండియా ఒకటిగా నిలిచింది. భారతదేశంలో బీమా రక్షణ అంతరం (ఇన్సూరెన్స్ ప్రొటెక్షన్ గాప్)16.5 ట్రిలియన్ డాలర్లుగా గుర్తించింది. ఈ బీమా అంతరంలో అత్యధిక వాటాను చేజిక్కించుకోవడానికి మార్కెట్లో తీవ్రమైన పోటీ నడుస్తోంది. 2015లో మొదటిసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిమితిని 26 నుంచి 49శాతానికి పెంచారు. 2021లో దానిని 74శాతానికి పెంచారు. విదేశీ యాజమాన్యాన్ని ప్రయివేటు బీమా కంపెనీలపై వారి నియంత్రణను కూడా అనుమతించారు.

మన దేశీయ కంపెనీలపై విదేశీ పెట్టుబడి

నియంత్రణ సాధించడం వల్ల, మన దేశీయ కుటుంబ పొదుపులో అధిక వాటాను పొందాలని, తద్వారా లాభాలు పోగేసుకోవాలని వారు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. బీమారంగ పరిశ్రమలో ఈ మధ్య జరుగుతున్న పరిణామాలను గమనిస్తే రాబోయే రోజులలో దేశీయ బీమా రంగంలో కంపెనీల మిళితాలు బాగా పెరుగుతాయని తెలుస్తోంది. ఇటీవల హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఎక్సైడ్ లైఫ్‌ను రూ.6687 కోట్ల ఒప్పందం మేరకు కొనుగోలు చేసింది. ఐసిఐసిఐ లాంబార్డ్, భారతి ఆక్సా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీని కొనుగోలు చేసింది. అమెరికా ఆధారిత బీమా సంస్థ మెట్ లైఫ్, ఐజిఐ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ఎర్గో లో 15.27శాతం వాటాను పొందింది. ప్రయివేటు బీమా కంపెనీల మెర్జర్స్ ప్రభుత్వ రంగ బీమా కంపెనీల మార్కెట్ ఆధిపత్యానికి పెద్ద సవాలుగా పరిణమిస్తోంది.

సాంకేతిక అంశాల్లో నూతన సవాళ్లు!!

సాంకేతిక ఆవిష్కరణ, నవీకరణకు సంబంధించి నూతన సవాళ్లు ఎదురవుతున్నాయి. బీమా రంగం ఎక్కువగా డిజిటలైజేషన్ వైపునకు పయని స్తోంది. భారతదేశంలో బీమా వ్యాప్తి సుమారు 4శాతం ఉండగా, ఇంటర్నెట్ యొక్క వ్యాప్తి 45శాతంగా ఉంది. భారతదేశంలో 139కోట్ల మందిలో సగం మంది ఇంటర్నెట్‌ను కలిగి ఉన్నారు. క్లిక్, కొనుగోలు' సౌలభ్యం ఆన్‌లైన్ కొనుగోలుకు గణనీయమైన ఊపు వస్తోంది. భారతదేశంలో ఆన్‌లైన్ బీమా మార్కెట్ 2024 నాటికి రూ.22,000 కోట్లకు పెరగగలదని అంచనా. బీమా ఉత్పత్తుల విక్రయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగం అనేది నేడు అనివార్యమైంది. స్టాండర్డ్ అండ్ పూర్ తాజా నివేదిక ప్రకారం ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో భారతదేశం రెండవ అతిపెద్ద బీమా సాంకేతిక మార్కెట్‌గా నిలిచింది. బీమా కంపెనీలు కస్టమర్లను తమ సాంకేతిక పరిజ్ఞానంతో ఆకట్టుకునే ప్రయత్నం

బీమారంగ పరిశ్రమలో ఈ మధ్య జరుగుతున్న పరిణామాలను గమనిస్తే రాబోయే రోజులలో దేశీయ బీమా రంగంలో కంపెనీల మిళితాలు బాగా పెరుగుతాయని తెలుస్తోంది. ఇటీవల హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఎక్సైడ్ లైఫ్‌ను రూ.6687 కోట్ల ఒప్పందం మేరకు కొనుగోలు చేసింది. ఐసిఐసిఐ లాంబార్డ్, భారతి ఆక్సా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీని కొనుగోలు చేసింది. అమెరికా ఆధారిత బీమా సంస్థ మెట్ లైఫ్, ఐజిఐ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ఎర్గో లో 15.27శాతం వాటాను పొందింది. ప్రయివేటు బీమా కంపెనీల మెర్జర్స్ ప్రభుత్వ రంగ బీమా కంపెనీల మార్కెట్ ఆధిపత్యానికి పెద్ద సవాలుగా పరిణమిస్తోంది.

చేస్తున్నాయి. మెరుగైన డేటా విశ్లేషణలు, కృత్రిమ మేధస్సు (ఎఐ)ను ఉపయోగించటం ద్వారా, పాలసీదారుల అవసరాలకు అనుగుణంగా కంపెనీలు ఉత్పత్తు లను అభివృద్ధి చేస్తున్నాయి.

దేశీయ బీమా పరిశ్రమపై మిలీనియనల్స్ లేదా యువ ఉద్యోగులు ప్రభావం గణనీయంగా ఉంది. మొత్తం ఉద్యోగుల్లో వీరు 46శాతం దాకా ఉండడం విశేషం. అందువల్ల బీమా పాలసీలు అమ్మడంలో, పాలసీ సేవలు అందించడంలో కొత్త పద్ధతులు అవసరం. ఎందుకంటే... వారు ముఖాముఖీ సర్వీస్ కన్నా డిజిటల్ సర్వీస్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఫిజిటల్ మార్కెట్ ప్లేస్- భౌతిక శాఖలతో బాటు ఫోన్ ఆధారిత కాంటాక్ట్ సెంటర్లు, చాట్‌బాట్‌లు, వాట్సాప్, మొబైల్ యాప్‌లు, సామాజిక మాధ్యమాలు వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఈరోజు అనివార్యమయ్యాయి.

ఇప్పటికే మన ప్రభుత్వ రంగ బీమా సంస్థలు మరింతగా డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఇటు ఉద్యోగుల ప్రయోజనాలను, అటు సంస్థ ప్రయోజనాలను అనుసంధానిస్తూ ముందుకు సాగాలి. ప్రపంచ దేశాలలో పదవి విరమణ చేసిన వారి పొదుపు ఎక్కువగా ఉన్న దేశాలలో మన దేశం ఒకటి. కాబట్టి ప్రభుత్వ బీమా రంగ పరిశ్రమ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ దిశగా బీమా ఉత్పత్తులను అభివృద్ధి చేయాలి.

సెల్:9441797900

జుట్టు రాలుతుందా..?



ప్రస్తుతకాలంలో జుట్టు రాలే సమస్య అందరినీ వేధిస్తుంది. అయితే డెలివరీ అయిన తర్వాత ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటుంది. ప్రసవం తర్వాత చాలా మంది మహిళలు జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. అప్పటి వరకు ఒత్తుగా, పొడవుగా ఉండే జుట్టు.. డెలివరీ తర్వాత ఊడిపోవటం చూసి కొందరు భయపడి పోతుంటారు. కానీ ఈ సమస్యతో అంతగా భయపడాల్సిన పనిలేదు. ఇది పూర్తిగా సాధారణం. గర్భధారణకు ముందు, డెలివరీ తర్వాత మీ జుట్టు పెరుగుదలకు ఆటంకం కలిగించే హార్మోన్ హెచ్చు తగ్గుల కారణంగా కొందరిలో ఇలా జరుగుతుంటుంది. కానీ ఇది శాశ్వత సమస్య మాత్రం కాదు. ప్రసవం తర్వాత మొదటి కొన్ని నెలల వరకు మాత్రమే ఉంటుంది. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మీ జుట్టు యథాస్థితికి చేరుకుంటుంది.

- గర్భధారణ తర్వాత శరీరాన్ని తిరిగి బలోపేతం చేయడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ప్రసవానంతర విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉన్న పోషకాహారాన్ని తినాలి. జుట్టు రాలడాన్ని ఎదుర్కోవడంలో ఇవి చాలా సహాయపడతాయి.
- అలాగే హైడ్రేటెడ్‌గా ఉండటానికి రోజంతా పుష్కలంగా ద్రవాలను తీసుకోవటం ఉత్తమం. అలాగే వీలైనంత వరకు ఒత్తిడికి దూరంగా ఉండాలి. మెడిటేషన్ చెయ్యడం వలన ఒత్తిడిని దూరం చేసుకోవచ్చు. ఇది హార్మోన్ల అసమతుల్యతను నియంత్రించడంలో సహాయపడుతుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.
- డెలివరీ తర్వాత మీరు ఎక్కువ పోషక పదార్థాలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం కూడా బాగుంటుంది. అలాగే జుట్టు రాలి పోవడం సమస్య తగ్గిపోతుంది. ఆకు కూరలు, మోరంగడ్డలు, తాజా పండ్లు వంటివి ఎక్కువగా తీసుకోవటం మంచిది. ఆహారంతో పాటుగా హెయిర్ కేర్ ట్రీట్మెంట్ తీసుకోవడం కూడా మంచి పద్ధతి. ఎక్కువ రెస్ట్ తీసుకోవడం, మంచి నిద్ర పొందడం కూడా చాలా ముఖ్యం. మంచి నిద్రతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు.

ఇలా సేదతీరండి...



ఇంటా బయటా బాధ్యతలు నెరవేర్చే సమయంలో ఒక్కోసారి ఒత్తిడికి లోనవుతుంటాం. ఆయా పనుల్లో ఆటంకాలు ఎదురైతే.. అనుకున్న రీతిలో చేయలేకపోతే మరేవో సమస్యలెదురైతే.. నిరాశా నిస్పృహలు తప్పవు. మరి ఆ బాధ, భయాల నుంచి బయటపడేదెలా? మనకు మనమే ధైర్యం చెప్పుకొని, ఉపశమనం పొందాలి. సమస్యల్ని అధిగమించాలి. అందుకు నిపుణులు సూచిస్తున్న కొన్ని మార్గాలు చూడండి...

- దుఃఖం కలిగినప్పుడు కాసేపు ఆ విషయాన్ని పక్కనపెట్టి ఒక మంచి పుస్తకం చదవండి, లేదా చక్కని సినిమా చూడండి.

– కొంతసేపు ప్రకృతిని ఆస్వాదించండి. కుదరకపోతే మబ్బుల్ని చూస్తూ కూర్చోండి, ప్రశాంతంగా ఉంటుంది.

- దీర్ఘంగా ఊపిరి పీల్చుకుని కొంతసేపు నిలిపి.. అంతే దీర్ఘంగా శ్వాస వదలాలి. ఇలా అరగంటసేపు శ్వాస మీద ధ్యాస పెట్టారంటే మీలో ఎంత మార్పు వస్తుందో మీకే అర్థమవుతుంది. అరగంటసేపు వ్యాయామం చేయండి.
- వాట్సప్, ఫేస్‌బుక్ లాంటి సామాజిక మాధ్యమాలను వదిలేసి ఒకసారి ఆప్తులకు ఫోన్ చేసి మాట్లాడండి.
- బొమ్మలేయడం, పాట పాడటం, నృత్యం, ఎంబ్రాయిడరీ, మిమిక్రీ లాంటివేమైనా సరే.. మీకు ఇష్టమైన కళలో కొంతసేపు సాధన చేస్తే సరి.
- బంధు మిత్రులెవరినైనా ఇంటికి ఆహ్వానించండి. లేదా మీరే వారింటికి వెళ్లండి. కాసేపు ఇష్టమైన వారితో ముచ్చటిస్తే తిరిగి రీఛార్జవుతారు.
- కొంతసేపు పడుకోండి. సేదతీరాక ఆలోచించండి.

లత... కేరాఫ్ సక్సెస్

సక్సెస్... ఇది ఏ ఒక్కరి సొత్తు కాదు. అలా అని అంత సులభంగా ఎవరి వద్దకూ వచ్చి చేరదు. విజయం సాధించడాలంటే కష్టపడాల్సిందే. శ్రమనే నమ్ముకుని అంచలంచలుగా ఎదిగిన మహిళలెందరో మన కండ్ల ముందు ఉన్నారు. వారిలో లత నడుకుడ ఒకరు. ఏడవ తరగతి మాత్రమే చదువుకున్న ఆమె ఇప్పుడు ఏకంగా రెండు వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. నాలుగు గార్మెంట్స్ షోరూమ్స్ నడిపిస్తుందంటే దాని వెనక ఎంతటి శ్రమ దాగివుందో అర్థం చేసుకోవచ్చు. ఈ సక్సెస్ వెనక ఉన్న సీక్రెట్ ఏమిటో, ఎవరెవరు ఉన్నారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, యూసఫ్‌నగర్ గ్రామంలో సాదాసీదా కుటుంబంలో పుట్టింది లత. అది చిన్న పల్లెటూరు కావడంతో ఏడవ తరగతి వరకే చదువుకుంది. ఆ తర్వాత చదువుకోవాలంటే చాలా దూరం బస్సులో ప్రయాణం చేయాలి. అందుకే తండ్రి వద్దని చదువు అక్కడితో ఆపేశాడు. ఖాళీగా ఉండటంతో 2001లో టైలరింగ్‌కి వెళ్లడం మొదలుపెట్టింది. రెండేండ్లు కష్టపడి నేర్చుకుంది. టైలరింగ్‌కి ఫీజు కట్టడానికి డబ్బులు లేకపోతే తన దగ్గర ఉన్న అరతులం కమ్మలు వాళ్లకి ఫీజు కింద ఉంచుకోమని చెప్పింది.

కష్టపడితేనే ఫలితం

2003 నుండి ఇంట్లోనే బ్లౌజులు, డ్రెస్సులు కుట్టడం మొదలుపెట్టింది. తాను కుట్టడమే కాకుండా మరికొందరికి టైలరింగ్ నేర్పించి వాళ్ళు ఇచ్చిన ఫీజుతో కమ్మలు విడిపించుకుంది. అలా మొదలైన ఆమె ప్రయాణం ఇప్పుడు ఒక్కసారి వెను తిరిగి చూసుకుంటే ఇదంతా సాధించిన తనేనా అన్న ఫీలింగ్ వస్తుందట. ఏది ఏమైనా కష్టపడితేనే ఫలితం అన్నదానికి మన లత ఓ మంచి ఉదాహరణ.

భర్త ఉద్యోగం పోయింది

2005లో లతకి పెండ్లి అయింది. భర్త దేవేందర్‌తో కలిసి నిజామాబాద్‌కి వచ్చేసింది. అక్కడ రెండేండ్లు ఖాళీగా ఉంది. భర్త హోంగార్డుగా పని చేసేవారు. కొన్ని కారణాలవల్ల భర్త ఉద్యోగం పోవడంతో కాస్త దిగులు పడింది. ఎంత ప్రయత్నించినా భర్తకు మరో ఉద్యోగం దొరకలేదు. లత నిరుత్సాహ పడకుండా ధైర్యం తెచ్చుకుంది. కాలానికి ఎదురీది పోరాడింది. భర్త తెచ్చే ఆ మూడువేల రూపాయల జీతం కూడా పోవడంతో ఒక కొత్త ఆలోచన చేసింది.



అప్పు చేసి... కుట్టుమిషన్ కొని

తనకు వచ్చిన విద్య టైలరింగ్ కాబట్టి అదే మళ్ళీ మొదలుపెట్టాలనుకుంది. తన ఆలోచనను భర్తకి చెప్పింది, ఇద్దరు ఆలోచించుకున్నారు. తనకు తెలిసిన ఒక బట్టల షాపు ఓనర్ దగ్గరికి తీసుకువెళ్ళాడు. అతను పని ఇచ్చి ఇంట్లోనే కుట్టమనేవాడు. ఎలాగో అప్పు చేసి కుట్టు మిషన్ కొన్నారు. నెలకు ఏడు వేలు సంపాదించేది. పాప పుట్టింది, ఖర్చులు పెరిగాయి, అవసరాలూ పెరిగాయి. దాంతో దేవేందర్ తనకు తెలిసిన స్కూల్స్‌కి వెళ్లి ఆర్డర్స్ తెచ్చేవాడు. ముందుగా స్కూల్ బెల్టులు, టైలు, ఐడి కార్డులు ఆర్డర్ తెచ్చేవాడు. అలా మొదలైన ఆర్డర్స్ దినదినాభివృద్ధి చెందాయి. రాను రాను టైలరింగ్ బాగా డెవలప్ అయ్యింది. స్కూల్ యూనిఫామ్ ఆర్డర్స్ రావడం మొదలయ్యాయి.

ఉచిత టైలరింగ్ శిక్షణ

లత బిజీ అయిపోయింది. అంతేకాదు పదిమందికి నేర్పించడం, పని ఇచ్చి కుట్టమనడం మొదలుపెట్టింది. ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన పేరిట ఎంతో మందికి టైలరింగ్ ఉచితంగా నేర్పించింది. కుట్టు మిషిన్ కొనుక్కోవడానికి కూడా డబ్బు లేని వారికి తానే సాయం చేసి సంపాదన వచ్చిన తర్వాత తన అప్పు తీర్చమని చెప్పేది. లత చేసే ప్రతి పనికీ భర్త దేవేందర్ అండగా ఉండి ఫుల్ సపోర్ట్ చేసేవాడు. చిన్నగా మొదలైన ఆమె ఉచిత ట్రైనింగ్ పథకం రాను రాను అభివృద్ధి చెంది 50 మంది నుండి వంద మంది వరకు కుట్టు పని నేర్చుకున్నారు. భర్త అన్ని స్కూల్స్ తిరుగుతూ ఆర్డర్స్ తెస్తూ ఉంటే లత మాస్టర్స్‌ని పెట్టుకొని టైలరింగ్‌ని అభివృద్ధి చేసింది.



కరోనా మొదలవడంతో...

ఉచితంగా ఆడవారికి శిక్షణ ఇవ్వడం, ఇంటింటికీ ఒక కుట్టు మిషన్ ఇవ్వడంతో వర్కర్స్ పెరిగారు. దాంతో డ్వాక్రా మహిళా గ్రూపులో చేరి లోను తీసుకొని మంగళసూత్రం కూడా తాకట్టు పెట్టి అప్పులు చేసి బిజినెస్ డెవలప్ చేశారు ఆ భార్యాభర్తలు. పగలు రేయి కష్టపడి పనిచేయడం అలవాటు చేసుకున్నారు. ఇంతలో కరోనా మొదలైంది. మాస్కులు అవసరం పడ్డాయి అందరికీ. అనుకోని విధంగా ఆ జిల్లా కలెక్టర్ , మునిసిపాలిటీ కమిషనర్ వల్ల గవర్నమెంట్ ఆర్డర్ లత చేతికి వచ్చింది. 15 రోజులలో లక్ష మాస్కులు కుట్టి ఇవ్వమని ప్రాజెక్టు డైరెక్టర్ జరుపుల రాములు ఆర్డర్ ఇచ్చారు. ఇది లత జీవితంలో అనుకోని మార్పు.

బంగారం మొత్తం తాకట్టు పెట్టి

పెద్ద ఆర్డర్... కాకపోతే పెట్టుబడి 12 లక్షలు పెట్టాలి. దాంతో తన బంగారాన్నీ, అత్తగారి బంగారాన్నీ, తల్లి బంగారాన్నీ మొత్తం తెచ్చి పెట్టుబడి పెట్టి మూడు రోజుల్లో ఆ మొత్తాన్ని సంపాదించుకొని ఆ ఆర్డర్‌ని ఎలాగో కష్టపడి దక్కించుకున్నారు. 15 రోజుల్లో లక్ష మాస్కులు పూర్తి చేసి ఇచ్చారు. మూడు లక్షలు లాభం వచ్చింది. అంత మొత్తం కండ్ల చూడడం అదే మొదటిసారి. అందులో ఒక లక్ష మాత్రమే వాళ్ళు ఉంచుకొని మిగతా రెండు లక్షలతో పేద వర్కర్లకు పప్పులు, బియ్యం, నూనె లాంటి రేషన్ ఇచ్చారు. ఆమె సేవాగుణం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ప్రభుత్వం దృష్టిలో ఒక గొప్ప వ్యక్తి అయిపోయింది లత.

WE HUB సహకారంతో

అప్పటి నుండి అన్నీ పెద్ద ఆర్డర్సే వచ్చేవి. 2020లో పీపీ కిట్స్ కుట్టమని ఆర్డర్ ఇచ్చింది గవర్నమెంట్. అదే సమయంలో WE HUB సహకారంతో ఆన్‌లైన్ క్లాసులకు హాజరయ్యింది. అకౌంటింగ్, మార్కెటింగ్, టాక్స్‌లు ఇలా మొత్తం వ్యాపారానికి సంబంధించిన కిటుకులు అన్నీ నేర్పించారు అక్కడ. ఇది తన వ్యాపారంలో మరింత అభివృద్ధికి దోహదపడింది. కరోనా సమయంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్న ఆశా వర్కర్స్‌కు బ్లౌజులు కుట్టే ఆర్డర్ మళ్లీ లతకే వచ్చింది. 20వేల బ్లౌజెస్ ఒక నెలలో పూర్తి చేయాలని టార్గెట్ ఇచ్చారు. కొన్ని లత కట్ చేసేది మరికొన్ని వర్కర్స్‌తో చేయించేది. ఆ సమయంలోనే ఓ న్యూస్ ఛానల్ వాళ్ళు లత ఇంటర్వ్యూ తీసుకోవడం, ఓ ఇంగ్లీష్ పత్రికలో లత గురించి ఆర్టికల్ రావడంతో అందరి దృష్టిలో పడింది.

ప్రభుత్వ సహకారంతో...

జిల్లాలో ఉన్న అన్ని గవర్నమెంట్ స్కూల్ యూనిఫామ్ ఆర్డర్లు లతకే ఇస్తామని గవర్నమెంట్ సహకారం అందించింది. దాంతో మూడు లక్షల యూనిఫామ్స్‌కి ఆర్డర్ వచ్చింది. నాలుగు నెలల ప్రాజెక్టు అది. వెంటనే వర్క్ మొదలు పెట్టింది లత. 2000 మంది వర్కర్స్‌తో నాలుగు బ్రాంచ్‌లు ఓపెన్ చేసింది. 'శ్రీలత లేడీస్ టైలర్ అండ్ గార్మెంట్స్' పేరుతో అంచలంచలుగా ఎదిగిన లత స్ఫూర్తిదాయక జీవితం అందరికీ ఆదర్శం.

ట్రస్టును ప్రారంభించి

లత పట్టుదల చూసిన కేఎంసి అనే సంస్థ పది లక్షల రూపాయల విలువ గల మెటీరియల్ అప్పుగా ఇచ్చారు. ఒకప్పుడు తినడానికి తిండి లేక కష్టపడ్డ లతా, దేవేందర్లు ఇప్పుడు ఎందరికో ఉపాధి కల్పిస్తున్నారు. పేదలకు సహాయం చేయడం ఈ దంపతుల మరో ప్రత్యేకత. మీ ఫ్యూచర్ ప్లాన్స్ ఏమిటని ప్రశ్నిస్తే 'జ్ఞానోదయం' అనే ట్రస్టును స్థాపించి రోడ్డుపై అడుక్కునే ప్రతి ఒక్కరికి మంచి బట్టలు కుట్టించి ఇవ్వాలని ఒక ఆలోచన, అంతేకాదు ఒక గవర్నమెంట్ స్కూలుని అడాప్ట్ చేసుకొని వారిని చదివించి మంచి ప్రయోజకులను చేయాలని వారి ఆశయం. ఇప్పుడు వారి టౌన్ లెవల్లో ఫెడరేషన్ అధ్యక్షురాలు లత. ఇంతకంటే విజయం ఏముంటుందండి. తాజాగా కంటి వెలుగులో కూడా లత వర్క్ చేస్తుంది. లత జీవితం ఇప్పుడు ఎందరికో స్ఫూర్తిదాయకం. భవిష్యత్‌లో ఆమె మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుందాం.


లత గార్మెంట్స్ ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

– ముచ్చర్ల రజనీ శకుంతల,
9246207774

జైలుకైనా పోతాం.... జాగాలను వదలం



(మొదటిపేజీ తరువాయి)

పోరాటం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న దన్నారు. 23 జిల్లాల్లో, 47 పోరాట కేంద్రాల్లో, నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ భూముల్లో 28వేల మంది దాకా గుడిసెలేసుకున్నారనీ, సెంటు భూమి కూడా లేనివారు 78 పోరాట కేంద్రాల్లో, 11వేల ఎకరాల ప్రభుత్వ భూమిలో సాగుచేసుకుంటున్నారనీ, వాటికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి జాగా, ఇల్లులేని పేదలకు ఒక్కొక్కరికి 120 గజాల జాగాతోపాటు, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపే, సర్కారు వీటన్నింటిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం గొప్పగా చెబుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సగం కూడా పూర్తి కాలేదని వీరయ్య ఈ సందర్భంగా చెప్పారు. కట్టినిండ్లను పేదలకు ఇవ్వాలన్నారు. నిర్మాణంలో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరారు. తమకు ఇండ్లు, ఇండ్ల జాగాలు కావాలని పోరాటం చేస్తున్న పేదలపై జక్కులొద్దితో పాటు అనేక చోట్ల లాఠీ ఛార్జ్ చేశారని గుర్తు చేశారు. ఈ పోరాటంలో మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారని చెప్పారు. కష్టజీవులైన ఈ పేదలు గొంతెమ్మ కోర్కెలు కోరటం లేదన్నారు. మంది సొమ్ము అడగటం లేదని చెప్పారు. మిగులు భూములు, శిఖం భూమినే అడుగుతున్నామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోపు న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉధతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

అసెంబ్లీలో రూమ్ లేదని ఆందోళన.. పోతినేని



పేదలు, అందునా మహిళలు బట్టలు మార్చుకోటానికి చాటు లేదనీ, కన్నార్పటానికి, సేదదీరటానికి కనీసం గుడిసె లేదని ఆందోళన చేస్తుంటే.. వీటిపై మాట్లాడాల్సిన బీజేపీ శాసన సభ్యులు అసెంబ్లీలో తమకు టిఫిన్ చేయటానికి రూమ్ లేదంటూ ఆందోళన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అదానీ, అంబానీలకు రూ.19లక్షల కోట్లు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం పేదలకు ఎన్ని ఇండ్లు కట్టించిందో చెప్పాలన్నారు. బీజేపీ హయాంలో భూస్వాములకు, పెట్టుబడి దారులకే ప్రయోజనం జరుగుతున్నదని వాపోయారు.

రాజీవ్ గృహకల్ప ఇండ్లను పేదలకు పంచాలి... జూలకంటి



గత ప్రభుత్వాలు నిర్మించిన రాజీవ్ గృహకల్ప ఇండ్లను అర్హులైన పేదలకు పంచాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పలు సార్లు అధికార్ల దృష్టికి తీసుకుపోయామని గుర్తు చేశారు. 75ఏండ్ల స్వతంత్ర భారతంలో ఇప్పటికీ ఇంటి జాగా కోసం, ఇండ్ల కోసం ఆందోళన చయాల్సిన దుస్థితి రావటం బాధాకర మన్నారు. అధికారంలో ఉన్న వారు దోచుకుని దాచుకోవటం తప్ప, పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బడి ముబ్బడిగా నిత్యావసరాల ధరలు పెరుగుతుంటే పేదలెట్లా బతుకుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తులను హోల్ సెల్‌గా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు.

ఐక్యంగా ఉంటే..ఫలితం వస్తుంది.. హైమావతి



ఇండ్లు సాధించుకునే వరకు పోరాటాన్ని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి హైమావతి ఆపొద్దన్నారు. ఐక్య పోరాటాల ద్వారానే విజయాలు సిద్ధిస్తాయని చెప్పారు. సర్కారు మాటలు నీటి మూటలుగా ఉన్నా యన్నారు. ఎన్నికల సమయంలో పేదల కిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మిని ముందస్తు అరెస్టు పేరుతో నిర్బంధించటమేంటని ప్రశ్నించారు.

పేదల గోస ప్రభుత్వ పెద్దలు వినాలే.. పాలడుగు భాస్కర్



పేదల గోస ప్రభుత్వ పెద్దలు వినాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ చెప్పారు. 'మేం ప్రయి వేటు జాగాలను కబ్జా చేయలే..ప్రభుత్వ భూమిలోనే గుడిసెలేసుకున్నం' ఇది నేరం కాదు..అయినా పేదలపై దౌర్జన్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. పేదలు తల దాచుకునేందుకు గుంట భూమివ్వరు గానీ.. ఎమ్మెల్యేలకు క్యాంపు కార్యాలయాలు, ప్రగతి భవన్‌కు, రింగు రోడ్లకు మాత్రం భూములెక్కడివని ప్రశ్నించారు. బడా బాబులకు కార్పొరేట్లకు కార్పెట్లు పరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: చుక్కారాములు



పేదలు ప్రభుత్వ భూముల్లో వేసుకున్న ఇండ్లు ఒదిలిపెట్టి పోవటానికి సిద్ధంగా లేరని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు చెప్పారు. పట్టాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదన్నారు. ప్రభుత్వానికి పేదల గొంతు వినపడాలనే ధర్నా చౌక్ నుంచి నినదిస్తున్నామని చెప్పారు.

రాజీపడేదే లేదు..: టి సాగర్



కష్టజీవులైన నిరుపేదలు తాము ఉండటానికి ప్రభుత్వ భూ ముల్లో ఇండ్లే సుకుంటే.. వాటికి పట్టాలిచ్చి, ఇండ్లు కట్టించాల్సింది పోయి, వారిపై సర్కారు పోలీసులతో జులూం చేయిస్తున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ తెలిపారు. పేదలు చేస్తున్న పోరాటంలో విజయం సాధించే వరకు పోరాటం ఆగదనీ, రాజీపడేదే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పాడై పోతున్నాయన్నారు. పీఎంఏవైలో కోటి 20లక్షల ఇండ్లను ఇచ్చామంటున్నారనీ, ఈ రాష్ట్రానికి ఎన్నిండ్లు ఇచ్చారో..? ఎక్కడ ఇచ్చారో బీజేపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు.

పట్టించుకునేవారే కరువయ్యారు.. : జి నాగయ్య



సెంటు భూమి లేని పేదలు తమకు తల దాచుకునేందుకు గుంట భూమి కావా లని అడిగితే ప్రభుత్వం పట్టించుకోవటం లేదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై అనేక సార్లు అధికారులను కలిసి అర్జీలిచ్చామన్నారు. పేదలంతా ఒక్కటై దండు కట్టి ప్రభుత్వ భూముల్లో జెండాలు పాతారని చెప్పారు.

దబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలి: డీజీ నర్సింహారావు



అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను తక్షణం పూర్తి చేసి పేదలకు కేటాయించాలని పట్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీజీ నర్సింహారావు డిమాండ్ చేశారు. పేదలు ఇంటి కిరాయిలు కట్టలేక, ఇండ్ల స్థలాలు లేక దుర్భర జీవితాలు గడుపుతున్నారని చెప్పారు.

పేదలకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం..

పేదలకు న్యాయం చేసే వరకు పోరాటం ఆపేది లేదనీ, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సాగు భూములకు పట్టాలు, పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాంనాయక్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆశయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేశ్, జీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, మత్స్య కార్మికుల, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెల్లెల బాలకృష్ణ, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె వెంకటేశ్, భూపాల్, ఉపాధ్యక్షులు ఎస్‌వి రమ, బుర్రి ప్రసాద్, కోట రమేశ్ పి.శ్రీకాంత్, కూరపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే.. పేదల బతుకులు మారటం..: ఎండీ అబ్బాస్



పేదల బతుకులు మారకుండా దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందబోదని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ చెప్పారు. ఇప్పటికీ 50శాతం మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని చెప్పారు. అందరికీ విద్యా, వైద్యం, తిండి, బట్ట, ఇండ్లు ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

పూర్తయినా కేటాయించలే..: వెంకట్రాములు



ప్రభుత్వం ఇస్తామంటూ సాగదీస్తున్న డబుల్ బెడ్‌రూమ్‌లను పేదలకు ఎందుకు కేటాయించటం లేదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ప్రశ్నించారు. పేదలు గుడిసెలేసు కుంటే ఎందుకు ఖాళీ చేయమం టున్నారో అర్థం కావటం లేదన్నారు. వారికి ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పారు.

మోగిన ఎమ్మెల్సీ నగారా

న్యూఢిల్లీ : తెలుగురాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణలో ఒక ఉపాధ్యాయ, ఒక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదల అయింది. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనర్దన్ రెడ్డి పదవీ కాలం మార్చి 29తోనూ, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సయ్యద్ అస్సాన్ జాఫ్రి పదవీకాలం మే1తో ముగియనున్నది. అలాగే ఏపీలో 14 ఉపాధ్యాయ, పట్టభద్రుల, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ మార్చి 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మార్చి 16 వెల్లడిస్తారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసుల రెడ్డి, కడప, అనంతపురం, కర్నూల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, కడప, అనంతపురం, కర్నూల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. అనంతపురం, కడప స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు గుణపాటి దీపక్ రెడ్డి, బీటెక్ రవి (మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి)ల పదవీ కాలం మార్చి 29తో ముగియనున్నది. నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, పశ్చిమ గోదావరి స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు అంగర రామ్మోహన్, మంతెన వెంకట సత్యనారాయణ రాజు, తూర్పు గోదావరి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ చిక్కల రామచంద్రరావు, శ్రీకాకుళం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామ రాజు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బిఎన్ రాజ సింహులు, కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కెఈ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనుంది.రెండు రాష్ట్రాల్లో నోటిఫికేషన్ తేదీతో పాటు ఎన్నికల తేదీ, ఫలితాల వెల్లడి ఒకే రోజున జరగనున్నది.

ఎన్నికల షెడ్యూల్

నోటిఫికేషన్	ఫిబ్రవరి 16
నామినేషన్ల దాఖలకు ఆఖరు తేదీ	ఫిబ్రవరి 23
నామినేషన్ల పరిశీలన.	ఫిబ్రవరి 24
నామినేషన్ల ఉపసంహరణ.	ఫిబ్రవరి 27
పోలింగ్	మార్చి 13
ఎన్నికల ఫలితాలు	మార్చి 16

అమృత కాలం కాదు..విష కాలం

(మొదటిపేజీ తరువాయి)

పోరాడుతున్న లెఫ్ట్ ఫ్రంట్‌తో చేతులు కలపాలని మేము వారికి (టిప్రా మోతా) చెప్పాము. కానీ వారు స్పందించలేదు.ఈ ఎన్నికల్లో తమకు, వామపక్ష–కాంగ్రెస్ కూటమికి మధ్య విభేదాలతో బీజేపీ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నది" అని ఇంతక ముందు త్రిపురను పాలించిన రాచరిక కుటుంబానికి చెందిన టిప్రా మోతాను ఉద్దేశిస్తూ ఆమె అన్నారు.

త్రిపురలో ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. బీజేపీ ఎలాగైనా మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి మత, 'విద్వేష' రాజకీయాలకు ఇప్పటికే తెర లేపింది. అయితే, బీజేపీ వైఫల్యాలను ప్రజలకు తెలియపరుస్తూ సీపీఐ(ఎం) పార్టీ ప్రచారంలో ముందుకెళ్తున్నది.

ఉత్తరాఖండ్‌లో పేపర్ లీక్ నిరసనపై లాఠీచార్జ్..

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేస్తున్నాము" అని పన్వార్ అన్నారు.

ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. పోలీసు చర్యను ఖండించింది. యువత గళాన్ని బలవంతంగా అణచివేసేలా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించింది. యువతపై దాడులను నిరసిస్తూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో తమ పార్టీ ప్రదర్శలను చేపడుతుందని కాంగ్రెస్ తెలిపింది. యువత తప్పుదోవ పట్టొద్దనీ, నియామక పరీక్షలు పారదర్శకంగా జరపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అంతకముందు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ నిరసనకారులను కోరారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి - సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. గురువారం ఆమె అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. కంటి పరీక్షలు చేయించుకుని డాక్టర్లు సూచించిన కండ్లద్దాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సామాజిక కంటి పరీక్షల కార్యక్రమని అని తెలిపారు. సీఎస్‌తో పాటు రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీలు తాత మధు, కౌశిక్ రెడ్డి కూడా కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో ఉన్నారు.

ఆర్టీసీపై చర్చ వాయిదా

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

శాసనసభలో టీఎస్‌ఆర్టీసీపై చర్చను స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వాయిదా వేశారు. గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, పెద్ది సుదర్శన్ రెడ్డి, కాలె యాదయ్య, అంజయ్య యెల్గనమోని టీఎస్‌ఆర్టీసీ సరకు రవాణా, కొరియర్ సర్వీసులు, సంస్థ ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడానికి తీసుకుంటున్న చర్యలు, సబర్బన్ బస్సుల పెంపుదల అంశాలపై ప్రభుత్వానికి రాతపూర్వకంగా ప్రశ్నలు అడిగారు. అయితే ఈ అంశంపై ప్రభుత్వ వినతి మేరకు చర్చను వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. ఇదే అంశంపై శాసనమండలిలో ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి టీ హరీశ్‌రావు స్పందించి, సమాధానం చెప్పిన విషయం తెలిసిందే.

'బాధ్యులపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-దారుర్

మండలంలోని ధర్మపురం గ్రామంలో గత నెల జనవరి 23న దళిత యువకుడు రావులపల్లి అశోక్ అదే గ్రామానికి చెందిన గూడెం కొండారెడ్డి అశోక్‌ను కూలం పేరుతో దూషించాడు. కొడ్డలి కామతో, రాళ్లతో దాడి చేసేందుకు యత్నించారు. ఇదే విషయమై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదిలా ఉంటే గూడెం శ్రీనివాస్ రెడ్డి అశోక్ పొలం వద్దకు వెళ్లి బోరు మోటర్, పైపులు నరికి వేశారు. మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేసినా నేటికీ నిందితులపై కేసు పెట్టలేదు. దీంతో బాధితుడు గురువారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించారు. తనపై దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేశాడు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ నర్సింహులు పాల్గొన్నారు.

దత్తుకి మెరుగైన వైద్యం అందించాలి

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ పట్టణం శివారెడ్డిపేట్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు దత్తు ప్రమాదవశాత్తు గాయాలపాలై హైదరాబాద్‌లోని నిర్మల హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెతకు ఆనంద్ దత్తును గురువారం పరామర్శించారు. అతనికి మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

త్వరలోనే వికారాబాద్ కోర్టును సందర్శిస్తా

- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి
- కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిషిన వికారాబాద్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

త్వరలోనే వికారాబాద్ కోర్టును సందర్శిస్తానని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యల తోపాటు కోర్టు భవనం నిర్మించేందుకు అనువైన స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తొందరలోనే వికారాబాద్ కోర్టును సందర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొకట్ మాధవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్, న్యాయవాదులు గోవర్ధన్‌రెడ్డి, కమల్‌రెడ్డి, నాగరాజు, అశోక్‌కుమార్, యాదవ రెడ్డి, రాజశేఖర్, మల్లయ్య, రమేష్, బస్వరాజ్ పటేల్, ఆనందం, తదితర న్యాయవాదులు పాలుగొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

- టీవీఈయూ హెచ్ 82 యూనియన్



నవతెలంగాణ-దోమ

వికారాబాద్ డీఈ ఆఫీస్ దగ్గర జరగబోయే ధర్నాకు 82 యూనియన్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చినట్టు వికారాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు పర్మనెంట్ అని చెప్పి ఐదేండ్లు గడుస్తున్నా ఇప్పటికీ చేయలేదన్నారు. ఎలాంటి ఫెసిలిటీ లేక ఇబ్బందులు పడుతున్న మేనేజ్మెంట్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే ఏపీ ఎస్పీ రూల్స్ కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దోమ మండల నాయకులు కృష్ణ, సతీష్, కుల్కచర్ల మండల నాయకులు లక్ష్మణ్, రాఘవేందర్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



నవతెలంగాణ-మర్పల్లి

మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో గురువారం ఓ వ్యక్తి అనుమానస్పదంగా మృతిచెందాడు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్నాటక రాష్ట్రం కుంచారం మండలం లక్ష్మీసాగర్ గ్రామానికి చెందిన బుద్ధారం నర్సింలు(50) బతుకుదెరుకు కోసం రెండేళ్ల క్రితం పట్లూర్ గ్రామానికి వచ్చాడు. పట్లూర్‌లో అబ్దుల్‌రజాక్ వ్యవసాయక్షేతంలో పశువుల కాపరిగా పనిచేసేవాడు. గురువారం ఉదయం రజాక్ ఫౌంహౌజ్ సమీపంలోని గోపాల్ అనే రైతు పొలం వద్ద శవమై కనపించాడు. మృతుడు రోజు మద్యం తాగేవాడని, ప్రమాదవశాత్తు కింద పడి మరణించి ఉంటాడని కుటుంబసభ్యులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ అరుణ్ కుమార్‌గౌడ్ తెలిపారు.

పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు నివేదికలు వేగవంతం చేయాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు నివేదికలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. గురువారం పోడు భూములపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డీఆర్ఓ అశోక్‌కుమార్‌లతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 426 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించడంతో వీటికి పట్టాలు ఇస్తామని తెలిపారు. 2005 డిసెంబర్ 13 కంటే ముందు పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం యోచిస్తుందని దానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఆయన తెలిపారు. 2005 సంవత్సరం కంటే ముందు నుంచి పోడు భూముల్లో సాగు చేస్తున్నట్టుగా వచ్చే అర్జీలకు గ్రామ పెద్దల అవిడేవిట, రేషన్ కార్డు వివరాలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. అటవీ సంపదనను కాపాడాల్సిన బాధ్యతను గుర్తెరిగి అధికారులు ఇకపైన అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పోడు భూముల ప్రక్రియను ఈ నెల 13 నుంచి 17 వరకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కోటాజి, వికారాబాద్ ఆర్డీఓ విజయ కుమారి, తహసీల్దార్లు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం, కష్టపడే స్వభావం ఉండాలి



- డ్రీమ్ పెద్దగా ఉండాలి
- కసి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ఆత్మవిశ్వాసం, కష్టపడే స్వభావం ఉంటే ఏదైనా సాధ్యమని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ నిరుద్యోగ యువతకు గ్రూప్-2,3,4 ఉద్యోగాలకు అంబేద్కర్ భవన్‌లో మూడు నెలల పాటు నిర్వహించే ఉచిత శిక్షణా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలు వేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఒకే సంవత్సరంలో 96 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కృషి చేస్తుందని, ఇట్టి సువర్ణ అవకాశాన్ని అందిపుచ్చుకొని మంచి ఉద్యోగం సాధించాలన్నారు. వివిధ కేటగిరీలో ఉన్న ఉద్యోగాల నిమిత్తం 25 లక్షల మంది సిద్ధమవుతున్నారని సూచించారు. పోటీకి భయపడకుండా ముందుకు వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. విశ్వాసంతో ఏదైనా సాధించాలనే తపన ఉంటే మన ముందు ఉండే సమస్యలు ప్రతిది చిన్న విషయమేనని, విశ్వాసంతో ముందుకెళితే ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. ఆర్థిక సమస్యలతో పాటు ఎన్ని సమస్యలు వచ్చినా మీ లక్ష్యాన్ని అధిగమించి విజయం వైపు పయనించినప్పుడే కల సార్ధకమవుతుందని తెలిపారు. చదువు అనేది నిజాయితీగా ఉండాలి తప్పు, చదువులో నటిస్తూ.. మనల్ని మనం మోసం చేసుకోకూడదని కలెక్టర్ హితవు పలికారు. మన లక్ష్యానికి ఇబ్బంది కలిగించే స్నేహితులను దూరం పెట్టాలని, ఉపయోగపడే వారిని దగ్గర తీయాలని సూచిస్తూ.. ఎప్పుడూ సబ్జెక్టులోనే జీవించాలని, ఎప్పుడు వాటిపైనే చర్చ ఉండాలని, అదే మన సిలబస్ అయ్యి ఉండాలని, అప్పుడే లక్ష్యాన్ని చేరుకుంటామని కలెక్టర్ అన్నారు. అలాగే మొబైల్ వాడకాన్ని పూర్తిగా పక్కకు పెట్టాలని అప్పుడే చదువుకోవడానికి ఎక్కువ సమయం దొరుకుతుందని ఆయన సూచించారు. కసి, పట్టుదలతో చదివితే ఉద్యోగ సంపాదన సమస్యే కాదని కలెక్టర్ అన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం మాట్లాడుతూ గతంలో కోచింగ్ సెంటర్లు నడిపామని తెలిపారు. ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయినట్టు తెలిపారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓలు ఉమాపతి, వీరానందం, ఎంపీడీవో సత్తయ్య శ్రీ అనంత పద్మనాభ కళాశాల అధ్యాపకులు సోమయ్య, గోపాల్, హెచ్‌డబ్ల్యూఓలు శుక్లవర్ధన్ రెడ్డి, ఎం.రవీందర్, ప్రవీణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలి



- డీఎస్పీ సత్యనారాయణ

నవతెలంగాణ-ధరూర్

ప్రశాంతవంతమైన వాతావరణంలో ప్రజలు జీవించాలని, చిన్న, చిన్న విషయాలపై గొడవలు పడకూడ దని, సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలనీ వికారాబాద్ డీఎస్పీ సత్యనారాయణ సూచించారు. ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ధారూర్ సీఐ అప్పయ్య ఆధ్వర్యంలో పోలీసు కళాజాత నిర్వహిం చారు. బృందం సభ్యులు పాటలతో అందరినీ ఆకట్టుకు న్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన తర్వాతనే పిల్లలకు పెండ్లిలు చేయాలని సూచిం చారు. చిన్నతనంలో పెండ్లిలు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల రక్షణ తమ కర్తవ్యం అన్నారు. విద్యార్థులు చిన్న నాటి నుండే లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధారూర్ సీఐ అప్పయ్య, ధారూర్ ఎస్ఐ నరేందర్, గ్రామ సర్పంచ్ చంద్రకళ, ఉప సర్పంచ్ భారతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతోనే బాలుడి మృతి



- తప్పుడు వార్తలను ఖండించిన బాలుడి తండ్రి నంద భీమయ్య

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం వికటించి ఓ బాలుడు మృతి చెందాడనే విషయంలో వాస్తవం లేదని బాలుడి తండ్రి నంద భీమయ్య తెలిపారు. గురువారం గ్రామంలో ఎంపీటీసీ రాములు, ఉపసర్పంచ్ రఫీలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యశ్వంత్(12) అనే బాలుడు ఆర్ఎంపీ వైద్యం వికటించే మృతి చెందినట్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని, అందులో వాస్తవం లేదన్నారు. బాలుడు అనారోగ్యా నికి గురైతే నగరానికి తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడని తెలిపారు. అదేవిధంగా తాము ఆర్ఎంపీ డాక్టర్‌తో కుమ్మక్కైనట్లు వస్తున్న వా ర్తల్లో వాస్తవం లేదన్నారు. షఫీ, నంద వెంకటయ్య, ముద్దం అంజనేయులు, శ్రీనివాస్, గోపాల్ పాల్గొన్నారు.

పరిగి అభివృద్ధి కుంటుపడింది





- మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-పరిగి

స్థానిక ఎమ్మెల్యే వైఫల్యంతో పరిగి అభివృద్ధి కుంటుపడిందని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లటకు హాత్ సే హాత్ జోడో యాత్రను గురువారం పూడూరు మండలం మన్నెగూడలో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భారీ కాన్వాయ్‌తో మన్నెగూడ నుంచి పరిగి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దేశవ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని తీసుకువచ్చి దేశంలోని ప్రతి ఇంటింటికీ వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారని తెలిపారు. అందులో భాగంగానే మండలాల నాయకులను, కార్యకర్తలను చైతన్యం చేసి ప్రతి గ్రామంలో చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అమలకు ఆచరణ కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. ముఖ్యంగా సీఎం కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి మోసం చేశాడని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పి, నేటికీ పనులు ప్రారంభించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టును పరిగి వరకు పొడిగించుకుంటే రీడిజన్ పేరుతో సీఎం కేసీఆర్ తన సొంత జిల్లాకు తీసుకువెళ్లాడని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పా నుంచి మన్నెగూడ వరకు నాలులు లైన్ల రహదారి మంజూరీ చేయిస్తే ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని అన్నారు. వికారాబాద్ నుంచి పరిగి, కోస్గి మీదుగా వెళ్లే రైల్వేలైన్‌ను కాంగ్రెస్ హాయంలో మంజూరీ చేయిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. పరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే, ఎంపీ విఫలం అయ్యారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కె.హన్మంతు ముదిరాజ్, టౌన్ ప్రెసిడెంట్ ఎర్రగడ్డపల్లి కృష్ణ, నాయకులు భీం రెడ్డి, ఆంజనేయులు, విజయ్‌కుమార్‌రెడ్డి, సురేందర్, నారాయణ, ఆనంద్‌గౌడ్, జగన్, రామకృష్ణారెడ్డి, అభిరాం, ఎజాస్, చిన్న నర్సింహులు, ఆంజనేయులు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష

- ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-మర్పల్లి


మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే తప్పనిసరిగా కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని ఎస్ఐ అరుణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు, గురువారం మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన వ్యక్తి పట్టుబడ్డాడు. ఆయనను వికారాబాద్ జిల్లా కోర్టులో హాజరు పరచగా మూడు రోజులు జైలు శిక్ష విధించినట్టు ఎస్ఐ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - చౌడాపూర్

చౌడాపూర్ మండలం లింగంపల్లి గ్రామం వార్డు నెంబర్ వెంకటయ్య తల్లి గురువారం మృతి చెందింది. ఈ విషయం తెలియడంతో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి గ్రామ నాయకుల ద్వారా అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.







క్రికెట్ మ్యాచ్ లోగోను ఆవిష్కరణ



నవతెలంగాణ రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న జరిగే క్రికెట్ మ్యాచ్ లోగోను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో వ్యక్తి దారుణ హత్య



నవతెలంగాణ-మియాపూర్

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. సీఐ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం పటాన్‌చెరువుకు చెందిన ఏర్రోళ్ల ప్రవీణ్ (26) బుధవారం రాత్రి మియాపూర్ బస్టాప్ వెనక ఉన్న వైన్స్‌లో గుర్తు తెలియని వ్యక్తితో కలిసి మద్యం తాగాడు. మద్యం తాగుతున్న క్రమంలో ఇద్దరి మధ్య గొడవ జరిగినట్టు అనుమానిస్తు న్నారు. ఈ క్రమంలో ఆ గుర్తు తెలియని వ్యక్తి ప్రవీణ్‌ను బండరాయితో నెత్తిపైన గట్టిగా మోదడంతో అక్కడికక్కడే మరణించాడు. కాగా ప్రవీణ్ గతంలో యాక్సిడెంట్ గురై తలకు దెబ్బ తగలడంతో కొంత మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో మద్యానికి బానిస అయినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పీఎం స్వనిధిపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఎంపీ రంజిత్ రెడ్డి

- సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి కౌసల్ కిషోర్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పీఎం స్వనిధిలో తెలంగాణ నుంచి వచ్చిన దరఖాస్తులను ఎన్ని రద్దు చేశారో వివరాలు ఇవ్వాలని పార్లమెంట్‌లో ప్రశ్నోత్తరాల సమయంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారు. గురువారం పార్లమెంట్ సమావేశంలో ఎంపీ రంజిత్‌రెడ్డి ప్రశ్నాలకు సమాధానంగా కేంద్ర మంత్రి కౌసల్ కిషోర్ మాట్లాడుతూ జనవరి 31, 2023 వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించగా, తెలంగాణ నుంచి 6.85 లక్షల దరఖాసులు వచ్చాయని తెలిపారు. వీటిలో 59,604 దరఖాస్తులు ఈ స్కీమ్‌కు పనికిరావని అర్హత సాధించలేదన్నారు. అయితే 6.25 లక్షల దరఖాస్తులు అర్హత సాధించగా 22,391 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, 44,217 దరఖాస్తులు మంజూరయ్యాయని, కానీ దరఖాస్తుదారులు సంస్థలను ఏర్పాటు చేయలేదని, కొంత మంది జాతీయ బ్యాంకుల నుంచి ఖాతాలను తీయలేదన్నారు.

జనసేన సభ్యుడి కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత

- సినీ నటుడు, జనసేన పార్టీ నేత నాగేంద్రబాబు



నవతెలంగాణ- శంషాబాద్

తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకు లు, ప్రముఖ సినీ నటుడు నాగేంద్రబాబు అన్నారు. శంషాబాద్‌లోని బహదూర్ అలీ మక్త కాలనీకి చెందిన రాజేంద్రనగర్ నియోజకవర్గ పార్టీ క్రియాశీల సభ్యుడు కె. మురళీకృష్ణ గతేడాది జూన్ 24న రోడ్డు ప్రమాదానికి గురై ఉస్మానియా జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ జూన్ 30న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన గురువారం నగరంలో జరిగిన కార్యక్రమంలో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాదేండ్ల మనోహర్, తెలంగాణ ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజలింగం, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, సురే ష్, వెంకటేష్, గోపాల కృష్ణ, జిలేబి శ్రీను, శేఖర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఒయాసిస్'పై ఆరోపణలను ఖండిస్తున్నాం

- ఓయాసిస్ స్కూలు ఆఫ్ ఎక్స్ లెన్స్ యాజమాన్యం

నవతెలంగాణ- శంషాబాద్

ఈ నెల 8వ తేదీన నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన 'ఫీజులుం' కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఓయాసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. 8వ తేదీన శంషాబాద్ మండల పరిధిలోని అమ్మపల్లి ఒయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌తో పాటు శంషాబాద్ మండలంలోని ప్రయివేట్ కార్పొరేట్ స్కూల్స్‌పై 'ఫీజులుం' పేరుతో ప్రత్యేక కథనం ప్రచురించమైంది. దీనిపై అమ్మపల్లిలోని ఒయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ యాజమాన్యం స్పందించింది. ఓయాసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 2006 నుంచి స్కూల్‌ను దిగ్విజయంగా నడపుతున్నామని తెలిపింది. సీబీఎస్ఈ నిబంధనలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన అన్ని విధివిధానాలు, మార్గదర్శకాలను పాటిస్తూ పాఠశాల కొనసాగుతున్నదని చెప్పింది. తప్పుడు ప్రకటనలను ఖండిస్తున్నామని, ఫీజుల కోసం ఎవరిని బలవంత పెట్టడం లేదని తెలిపింది.

తాండ్ర కుమార్ విగ్రహావిష్కరణ సభలను జయప్రదం చేయండి

- ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్



నవతెలంగాణ-మియాపూర్

ఈ నెల 14 నుంచి 20 వరకు ఎంసీపీఐ (యు) పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి కామ్రేడ్ తాండ్రకుమార్ ప్రథమ వర్ధంతి, విగ్రహావిష్కరణ సభలున జయపద్రం చేయాలని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ కోరారు. గురువారం ముజాఫర్ అహ్మద్‌నగర్‌లో కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ గ్రామంలో 1962లో తాండ్ర రామచంద్రయ్య, లక్ష్మమ్మ దంపతులకు ఏడవ సంతానంగా కుమార్ జన్మించారని తెలిపారు. ప్రజల కోసం అనేక పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. అతన్ని స్మరిస్తూ నిర్వహించే కార్యక్రమాలను విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్‌కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు వి.తుకారాంనాయక్, కర్ర దానయ్య, తాండ్ర కళావతి, పల్లె మురళి, లసాని రాజు, ఇ.దశరత్‌నాయక్, సభ్యులు యం.రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి

- మున్సిపాలిటీల్లో వంద శాతం పూర్తి చేయాలి
- మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

మున్సిపాలిటీల్లో ఇంటి పన్ను వంద శాతం వసూలు చేసేలా, సమస్యలు పరిష్కరించేలా కమిషనర్లు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరీష్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో వలు అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలకు ఉన్న లక్ష్యాలను ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ కార్యలయాలలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఎఫ్, ఈఎస్ఐ వర్తించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటి పన్ను లక్ష్యాలను స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పూర్తి చేయాలని, షాపులకు మంజూరీ చేసే ట్రేడ్ లైసెన్స్ డాటా మొత్తం ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని తెలిపారు. సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కమిషనర్లకు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని రకాల పన్ను వసూలు డిజిటల్ రూపంలో వసూలు చేయాలని సూచించారు. మార్చి 31లోపు అన్ని మున్సిపాలిటీల్లో పన్నులు వసూలు చేసేలా కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు ఆర్టీసీ బస్సు..



- రోడ్డు పరిశీలించిన ఆర్టీసీ అధికారులు
- బండలేమూర్ నుంచి నారాయణపూర్ వరకు రోడ్డు పరిశీలన
- సీపీఐ(ఎం) బృందం వినతికి అధికారుల స్పందన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు, ఇబ్రహీంపట్నం నుంచి బండలేమూర్ మీదుగా నారాయణపూర్ వరకు ఆర్టీసీ బస్సు ట్రిప్పులు నడిపించేందుకు ఆర్టీసీ అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. సాధ్యసాధ్యాలను పరిశీలించారు. ఈ నెల 7న ఈ మార్గాల్లో బస్సు ట్రిప్పులు నడిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) బృందం ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు స్పందించిన ఆయన ఆర్టీసీ ఈడీకి బస్సు ట్రిప్పులను నడిపించే విషయమై రూట్ సర్వే చేయాలని ఆదేశించారు. దాంతో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఎస్‌టీఐ సౌజన్య ఆధ్వర్యంలో అధికారులు రోడ్డు పరిశీలించారు. ముందుగా ఇబ్రహీంపట్నం నుంచి మంగల్‌పల్లి, కొంగరకలాన్ మీదుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు, కలెక్టరేట్ నుంచి బొంగ్లూర్ ఔటర్ రింగురోడ్డు మీదుగా బస్సు నడిపించేందుకు సర్వే చేశారు. అదే విధంగా ఇబ్రహీంపట్నం నుంచి మంచాల, ఆరుట్ల, చెన్నారెడ్డిగూడ, బండాలేమూర్ మీదుగా నారాయణపూర్ వరకు బస్సులో వెళ్లి రోడ్డును పరిశీలించారు. వర్షాల కారణంగా బండలేమూర్ నుంచి పొర్లగడ్డ గడ్డతండా వరకు ఉన్న రోడ్డు వర్షాల కారణంగా చిద్రమైంది. సుమారు రెండున్నర ఏండ్లుగా ఈ మార్గంలో నడిచే బస్సు రద్దయింది. దాంతో ఈ మార్గంలో ఉన్న పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రోడ్డుకు సుమారు రూ.24లక్షల వ్యయంతో నిధులతో రోడ్డు బాగు చేశారు. రద్దయిన బస్సులు నడిపించాలని కోరుతూ సీపీ(ఎం) ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసి విన్నవించారు. అందులో భాగంగానే ఇబ్రహీంపట్నం ఆర్టీసీ అధికారులు ఈ మార్గంలో రోడ్డును పరిశీలిం చారు. ఆర్టీసీ బస్సు నడిచేందుకు అనువుగా ఉండడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. బస్సులు త్వరలోనే పునరుద్ధరించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారుల పరిశీలన సందర్భంగా గ్రామస్తులు కలిసి నారాయణపురం వరకు రోడ్డు మార్గాన్ని సైతం పరిశీలన చేసి ఆయా తండాల్లో గిరిజనులతో మాట్లాడారు. ఆర్టీసీ బస్సులు మళ్లీ ఈ మార్గంలో నడిపించేందుకు కృషి జరుగుతుండటంతో గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి-యాదాద్రి భువనగిరి జిల్లా సరిహద్దు గ్రామాల ప్రజలకు రవాణా వ్యవస్థ అందుబాటులోకి రానున్నదంతో ఆర్టీసీ అధికారులకు, ఆగిపోయిన బస్సును పునరుద్ధరించడం కోసం నిర్వీరామంగా కృషి సీపీఐ(ఎం) నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, మాజీ ఎంపీటీసీ వట్టి వెంకటేశ్, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి జోగు శ్రీనివాస్, నాయకులు జోగు జగదీశ్వర్, మలం జంగయ్య, జోగు దర్శన్, జర్పుల కిషన్, కరంటోత్ శంకర్, బద్దుల రమేష్, వలపు రంగయ్య, జారుపుల రవి, కొంకానీ అరవింద్, కెళ్లోత్ తండ గిరిజన నాయకుడు దుద్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా



- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి
- కొనసాగుతున్న ప్రగతి నివేదన యాత్ర

నవతెలంగాణ-మంచాల

తనను అభిమానించే ప్రజలను గుండెల్లో పెట్టి చూసుకుంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తను చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర 19వ రోజు మంచాల మండల పరిధిలోని తాళ్లపల్లిగూడలో గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో గ్రామ అభివృద్ధికి రూ.8.41కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. అంబేద్కర్ భవనం చుట్టూ గోడ నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఎమ్మెల్యే మంజూరు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారిని ఆదుకుంటోందన్నారు. ఇందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కుకుడాల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, ఎంపీపీ జటోత్ నర్మద లచ్చిరాం, మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, సర్పంచ్ కుకుడాల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పేసరి గాయాల సుకన్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దండేటికార్ రవి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మొద్దు సికిందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేష్, ఏఎంసీ డైరక్టర్ ఎండి జానీపాషా, యువజన విభాగం మండల అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి బద్రీనాథ్ గుప్త, గంట విజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నల్ల ప్రభాకర్, విద్యార్థి విభాగం మండల అధ్యక్ష, కార్యదర్శులు బొట్టు ప్రవీణ్ నాయక్, ఆవుల ప్రశాంత్‌యాదవ్, జపాల్ ఉప సర్పంచ్ బకున మల్లప్ప, తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



పరిగి మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర గురువారం చేపట్టారు. గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. ముందుగా కుల్కచర్ల మండల చౌరస్తాలో కాంగ్రెస్ జెండాను ఆయన ఎగురవేశారు.

నవతెలంగాణ-కుల్కచర్ల

రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ

- భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- మంత్రుల గ్రామాల్లోనూ నీటి ఎద్దడి
- రూ.30వేల కోట్లు ఖర్చు చేసిన అందని భగీరథ నీరు
- 9ఏండ్లలో ఒక్క ఇంటిని కట్టించని కేసీఆర్
- ఇబ్రహీంపట్నంలో ఓ ప్రయివేటు కార్యక్రమంలో ఎంపీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ఎన్ని ఇండ్లు కట్టి ఇచ్చారో చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి.. అంకెల గారడీ బడ్జెట్‌తో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో ఓ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు బడ్జెట్‌ను ప్రవేశ పెడుతూ రూ.2.90 లక్షల కోట్లు అని గొప్పగా చెప్పారని అన్నారు. గతంలోనూ ఈ విధంగానే చెప్పారని.. అందులో ఎంత ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ పూర్తిగా ఎన్నికల బడ్జెట్ మాదిరే ఉందని విమర్శించారు. ఇందులో పేద ప్రజలకు ఎన్ని ఇండ్లు కట్టిస్తామో చెప్పలేదన్నారు. కేసీఆర్ మానస పుత్రిక వంటి మిషన్ భగీరథ పూర్తిగా ఫెయిలైయిందని విమర్శించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి సొంత ఊరు నాగారంలో ప్రజలు తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఆ గ్రామ ప్రజల బాధ చూడలేక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిద్దామని చొరవ తీసుకుంటే.. గ్రామస్తులను బెదిరించి మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయిస్తానని ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ మంత్రి సొంతూరులో నీళ్ల సమస్య ఉందని.. కావాలంటే వెళ్లి అక్కడ పరిస్థితి తెలుసుకోవచ్చని తెలిపారు. దీనిపై మంత్రి ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. రూ.2లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ అంకెలకు మాత్రమే తప్ప ఖర్చు చేసేది శూన్యమని విమర్శించారు. ఎన్నికల తరుణంలో అంకెల గారడితో బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. గత బడ్జెట్ కేటాయింపుల్లో రూ.2లక్షల25 వేల కోట్లు ప్రవేశపెడితే కనీసం రూ.లక్షా 75వేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేదన్నారు. లేని నిధులను ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదాయమే లేనప్పుడు ఇన్ని లక్షల కోట్ల కేటాయించి ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని రూ.5లక్షల కోట్ల అప్పుల్లోకి తీసుకు వెళ్లిన ఘనత కేసిఆర్కే దక్కిందని విమర్శించారు.

సమస్యల అధ్యాయనానికి యాత్రలు

పార్లమెంట్ సమావేశాల అనంతరం ప్రతి నియోజకవర్గంలో బైక్ యాత్రలు నిర్వహించనున్నట్టు ఎంపీ కోమటిరెడ్డి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సమస్యల అధ్యయనానికి యాత్ర కొనసాగిస్తామన్నారు. పార్టీని బలోపేతం చేయడంతోపాటూ, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. నిధులు సాధిస్తామని చెప్పారు. టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి ట్రిబుల్ ఐటీ సబ్ స్టేషన్ పరిధిలోని చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందు వలన శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్‌కు అంతరాయం కలిగే ప్రాంతాలు జెవీ కాలనీ, కేంద్రీయ విహార్ కాలనీల ప్రజలు సహకరించాలని వారు కోరారు.

గచ్చిబౌలి హౌసింగ్ బోర్డ్ ఫీడర్ పరిధిలోని ఎపిహెచ్‌బి కాలనీ, డిఎల్ఎఫ్, డాగ్ పార్క్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌ను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

చందానగర్ పరిధిలో..

చందానగర్ పరిధిలోని రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేస్తున్న సందర్భంగా ఉదయం 11 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల మధ్యలో విద్యుత్ నిలిపివేస్తున్నట్టు అధికారులు తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు భిక్షపతి ఎన్ క్లేవ్, సురక్ష ఎన్ క్లేవ్, వేమన కాలనీ, జవహర్ నగర్ రోడ్డు నెంబర్ 1 నుంచి 6 వరకు, శ్రీదేవి థియేటర్ రోడ్డు, రాజేందర్‌రెడ్డి కాలనీ, శుభోదయ కాలనీ, సత్య ఎన్ క్లేవ్, అపర్ణ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేసినట్టు తెలిపారు.

ప్రతి గడప గడపకూ రాహుల్ గాంధీ సందేశం



- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్
- కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ-బంట్వారం

బంట్వారం మండల పరిధిలోని మద్వాపూర్ గ్రామంలో గురువారం హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నిర్వహించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ఈ కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4,000 కిలో మీటర్లు పాదయాత్ర పూర్తి చేసి ప్రజల కష్ట సుఖాలను పంచుకున్నడని తెలిపారు. గడప గడపకూ రాహుల్ గాంధీ సందేశాన్ని తెలియపర్చలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులలు, మతాలు అంటూ మనుషుల మధ్య చిచ్చు పెడుతూ వారి ఓట్లు ద్వారా గెలుస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని అన్నారు. వరంగల్ డిక్లరషన్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు ఏకకాలంలోనే రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. ధరణిని రద్దు చేస్తామని చెప్పారు. ఈ కార్యమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, జడ్పీటీసీ సంతోష, కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కో-ఆర్డినేటర్ రఘుపతి రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రత్నారెడ్డి, బ్లాక్ వన్ అధ్యక్షులు అనంతిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింలు, కో-ఆప్షన్ మెంబర్ తౌఫిక్ పాషా, మండల సీనియర్ నాయకులు వీరేశం, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గన్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలి



- జిల్లా కలెక్టర్‌కు ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ వినతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఎన్ఆర్ఈజీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలని ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రాక్టు ఉద్యోగులకు టైంస్కేల్ వర్తింపజేస్తూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల వేదికగా ముఖ్యమంత్రి ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. గత సెప్టెంబర్ లో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని సీఎం ప్రకటించాంని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న సమావేశాలలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ, సెర్ఫ్ ఉద్యోగులకు పే స్కేల్ ఏప్రిల్ నుండి అమలులోకి వస్తుందని ప్రకటన చేశారని చెప్పారు. కానీ ఈ ప్రకటనలో భాగంగా గ్రామీణాభివృద్ధి శాఖలో పని చేస్తున్న ఒక విభాగమైన సెర్ఫ్ కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్ధీకరణ చేసి, పే స్కేల్ ప్రకటించాలని, అదే శాఖలో పని చేయుచున్న రెండో విభాగమైన ఎన్ఆర్ఈజీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు ఈ ప్రకటనలో స్థానం కల్పించాలని కోరారు. 2006లో ఉపాధి హామీ నిర్వహణకు ప్రతి జిల్లా జిల్లా సెలెక్షన్ కమిటి వివిధ హెూదాల్లో ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా కాంట్రాక్టు పద్ధతిలో నియామకం చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 3,874 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు పని చేస్తున్నారని చెప్పారు. వీరికి పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జెఏసీ ఛైర్మెన్ నాగభూషణం, తిరుపతాచారి, ఆదిత్య, శ్వేత, బాలు, కష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి డబ్బులు చెల్లించాలి'

నవతెలంగాణ-దారుర్

మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు డబ్బులు రాక చాలా అవస్థలు పడుతున్నారు. మూడేండ్లుగా డబ్బులు సరిక పడక ఇబ్బందులు పడుతున్నామని కూలీలు తెలిపారు. దీనిపై వెంటనే వెరిఫికేషన్ చేసి తమకు న్యాయం చేయాలని కూలీలు కోరారు.



వివాహ వేడుకలలో పాల్గొన్న జడ్పీటీసీ కోట్ల మహిపాల్



నవతెలంగాణ-కొడంగల్

శంషాబాద్ మల్లికాగార్డెన్‌లో బండ్లగూడ నర్సింహగౌడ్ కూతురు వివాహానికి దౌల్తాబాద్ మండల జడ్పీటీసీ కోట్ల మహిపాల్, జడ్పీ చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డితో కలిసి వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్, ప్రకాష్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రకటన బ్యానర్లు పెట్టొద్దు

● ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్టి గుల్షన్



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రకటన బ్యానర్లు పెట్టడం సరైంది కాదని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్టి గుల్షన్ అన్నారు. కొడంగల్‌లోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయివేట్ కంపెనీలు, దుకాణాలకు సంబంధించిన ప్రకటన బోర్డులు ఏర్పాటు చేసిన, అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం సరైనది కాదన్నారు.



ఉప సర్పంచులకు గౌరవ వేతనం ఇవ్వాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఉప సర్పంచ్‌లకు గౌరవ వేతనాలు కల్పించాలని కోరుతూ పంచాయతీ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ ఉప సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాములు నాయక్, వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్‌ల ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ త్వరలోనే అమలు చేయాలని వినతిపత్రంలో వెల్లడించినట్టు తెలిపారు. మంత్రి స్పందించి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తో మాట్లాడి అతి త్వరలోనే ఈ సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు నారాయణ, నాయక్, మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రవిగౌడ్, చందు రాథోడ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు భేరి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు అండగా ఉంటాం

● సర్పంచ్ శాంతి తులసీరాం నాయక్




నవతెలంగాణ-కుల్కచర్ల

నిరుపేద గిరిజన కుటుంబాల యువతుల వివాహానికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామని సర్పంచ్ శాంతి తులసీరాం నాయక్ అన్నారు. కుల్కచర్ల మండలం పటేల్ చెరువుతండా గ్రామ పంచాయతీలో విస్లావత్ విశాల వివాహానికి గ్రామ సర్పంచ్ శాంతి కానుకగా అందిస్తున ఒక క్వింటాలు సోనా బియ్యం,15 కేజీల మంచి నూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాజు పంచాయత్ కార్యదర్శి అశోక్ కుమార్, నేనావత్ బాల్యానాయక్ సీతారాం నాయక్, కొర్ర చంద్రియనాయక్, రెడ్యా నాయక్, వెంకట్, బీఆర్ఎస్ అధ్యక్షులు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-శంకర్‌పల్లి



గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన గురువారం శంకర్‌పల్లి డంపింగ్ యార్డ్ సమీపంలో జరిగింది. ఎస్సై సంతోష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంకర్‌పల్లి డంపింగ్ యార్డు సమీపంలో ఉన్న బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాలు నుంచి రైస్ మిల్లుకు వచ్చే రోడ్డు మార్గంలో ఒక గుర్తు తెలియని వ్యక్తికి (65 నుంచి 70) ఫిట్స్ వచ్చి మృతి చెందినట్టు గుర్తించారు. ఈ మృద్దుని మెడలో ఎరుపురంగు దారం, దానికి నలుపు రంగు లాకెటు, ఎడమ కాలుకు నలుపు రంగుదారం కలిగి ఉందని తెలిపారు. ఈ మేరకు శంకర్‌పల్లి పోలీసు కేసు నమోదు చేసి చేవెళ్ల ప్రభుత్వాస్పత్రి మార్చురిలో భద్రపరిచారు. ఈ మృత దేహాన్ని గుర్తుపట్టిన వారు శంకర్‌పల్లి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

సీసీరోడ్డు పనులు పరిశీలన



నవతెలంగాణ-చందానగర్

చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ కాలనీ ఉషోదయ సిగ్నేచర్ సమిపంలో నుతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి గురువారం పరిశీలించారు. కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయలతో చందానగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా శ్రీశైలానికి తరలిన శివ స్వాములు



నవతెలంగాణ-కొడంగల్

శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర దౌల్తాబాద్ మండలం గుండెపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం నుంచి 25 మంది గురువారం శివస్వాములు ఇరుముడులు కట్టి పూజలు చేశారు. గ్రామంలో మ హిళల మంగళ హారతులు ఇవ్వగా, భజనలతో ఊరేగింపుతో శివస్వాముల పాదయాత్ర ప్రారంభించారు. గ్రామస్తులు శివస్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు. 41 రోజులపాటు కఠిన నియమాలతో మాలధారణ చేసి ఇరుముడులు కట్టుకుని శ్రీశైలంలో సమర్పించడంతో స్వాముల జన్మకు సార్థకత ఏర్పడుతుందని శివస్వాములు తెలిపారు.శివరాత్రి నాటికి తమ పాదయాత్ర శ్రీశైలం పుణ్యక్షేత్రానికి చేరుకుంటుందని శివస్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు జి.బసంత్, టి.రాములు, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో సీఎం కేసీఆర్ విఫలం



● వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే..
● రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ
● టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-మంచాల

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో 'హత్ సే హత్ జోడో యాత్ర' లో ఆయన పాల్గొన్ని, మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వడంలో విఫలమైయ్యారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిదేండ్లు గడిచినా గ్రామాల్లో కనీస అవసరాలు కూడా తీర్చలేదని ఎద్దేవా చేశారు. ప్రజలందరూ అధైర్యం పడవద్దని, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారున. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ, ఇంటి స్థలాలు ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇచ్చి, నిర్మాణానికి కూడా రూ. 3 లక్షలు అందజేస్తామన్నారు.

అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపీపీ గుండెమోనీ జయమ్మ మల్లేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పల్లాటి జయనందము, పీఏసీఎస్ డైరక్టర్ వేదిరే హనుమంతు రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ వాజీద్, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కావలి బుగ్గ రాములు, సీనియర్ నాయకులు వింజమూరి ప్రేమాకర్‌రెడ్డి, చేతాల సంజీవ, ఓరుగంటి లింగం గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏర్పుల సురేష్, కాంగ్రెస్ ఆరుట్ల గ్రామాధ్యక్షులు రావుల భాష, నాయకులు పల్లాటి జంగయ్య, రవీందర్, మోకిళ్ళ ఉపేందర్ రెడ్డి, కందకట్ల జైపాల్ రెడ్డి, మంగలారం మహేష్ తదితులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● బీజేపీ నేత గజ్జల యోగానంద్



నవతెలంగాణ- శేరిలింగంపల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ నాయకులు గజ్జల యోగానంద్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్‌లో భాగ్య నగర్ కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు యోగానంద్ పాదయాత్ర చేపట్టారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా ఆయన పరిశీలించడం జరిగిందన్నారు. వీటిలో ముఖ్యంగా డ్రయినేజీ, నీటి సమస్య ప్రధానమైనదని, ఇవే కాకుండా కరెంట్ తీగలు ఇండ్లపైన ప్రమాదకరంగా కిందకి వేళ్లాడుతున్నాయని తెలిపారు. డివిజన్‌లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయనీ, అంతేకాకుండా పారిశుధ్య సమస్య కారణంగా దోమలు విజృభించడంతో ప్రజలు ఆనారోగ్యపాలవుతున్నారని అన్నారు. రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండటంతో వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కొన్నేండ్లుగా నిర్మాణమవుతున్న డ్రయినేజీ వ్యవస్థ, తాగునీరు, విద్యుత్ సమస్యలు కనీసం పరిష్కా రానికి నోచుకోకపోవటం బాధకరమన్నారు.ఈ సమస్యలపై 'మీ సమస్య మా పోరాటం' ద్వారా త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో సైదులు, వెలగా శ్రీనివాస్, విజీత్‌వర్మ, నవీన్‌గౌడ్ , కృష్ణ రాజు, శేషయ్య, బి కోటేశ్వర రావు, లక్ష్మీ అన్నపూర్ణ, భాషా, కరుణాకర్, లక్ష్మినారాయణ, బాలాజీ, బ్రమయ్య, విజయ్, బాలకృష్ణ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ 'బి' గ్రేడ్ గుర్తింపు

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నేషనల్ అసైన్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్)' బి' గ్రేడ్ గుర్తింపునిచ్చినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారాం తెలిపారు. ఫిబ్రవరి 2, 3వ తేదీల్లో న్యాక్ బృందం కళాశాలను సందర్శించింది. కళాశాలలోని వసతులు, బోధన, బోధనేతర స్టాఫ్, రికార్డులను పరిశీలిం చారన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 'బి' గ్రేడ్ సాధించడం సంతోషమ న్నారు. దీంతో కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంద న్నారు. విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది సంతోషంలో మునిగి తేలారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజారాంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాంబాబు, రమేష్ బాబు, సోమ్లా, హరిప్రియ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగించుకోవాలి

● సర్పంచ్ అమృతమ్మఆంజనేయులు



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని గోడుగొనిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంను సర్పంచ్ అమృతమ్మ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు క్యాంపులకు ప్రజలు వచ్చి కంటి పరీక్షలు చేయించుకుని, కంటి అద్దాలు, మందులు తీసుకెళ్లాలని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, పేదల కంటి సమస్య లేకుండా ఉండేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లలిత, పంచాయతీ పాలవర్గం, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల మండల కేంద్రంలో పీఆర్టీయూ సంఘం 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నూతన భవన నిర్మాణ స్థలంలో జెండావిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్టీయూ ముందుంటుందన్నారు. 1971 లో సామల యాదగిరి స్థాపించిన సంఘం నాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు వెంకటయ్య ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, మండల విద్యాధికారి అబీబ్ అహ్మద్, రాష్ట్ర నాయకులు పెంటయ్య, సతీష్, నర్సింలు, తావూరియా, వెంకటయ్య జిల్లా నాయకులు మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, నరసింహారెడ్డి, సుధీర్, శివ ప్రసాద్ మండల నాయకులు శ్రీనివాస్, శేఖర్, సంతోష్, బస్వరాజ్, బాల్యా, దేవుల, దస్తయ్య, రమేష్ తిరుపతి రెడ్డి, వెంకటేశ్వరరావు,శంకర్, కృష్ణయ్య పాల్గొన్నారు.



వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం పోలేపల్లి గ్రామంలో రేణుకాఎల్లమ్మ దేవి జాతర మహోత్సవాలు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ చైర్మెన్ వెంకటేష్ తెలిపారు. గురువారం జాతరలో పల్లకి సేవా నిర్వహించారు. నేడు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సిండే మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించనున్నారు. ఈ జాతరలో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర భక్తులు, లక్షలు సంఖ్యలో హాజరయ్యారు.

నవతెలంగాణ-దుద్యాల

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

● వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి పి. శ్రీనునాయక్
● ఇందిరా పార్కు ధర్నాకు తరలిన ప్రజా సంఘాల నాయకులు



నవతెలంగాణ-షాద్ నగర్

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, ఇల్లు నిర్మించుకోవడానికి ఇండ్ల స్థలం, ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి. శ్రీను నాయక్ అన్నారు. గురువారం ఇందిరా పార్కులో నిర్వహించే ధర్నాకు ప్రజా సంఘాల నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేండ్లు గడుస్తున్నా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఫరూఖ్ నగర్ మండల పరిధిలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదన్నారు. ఇండ్ల స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు ఇస్తామని గత ఎన్నికలో చెప్పిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేవారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలనీ, స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం చేయాలన్నారు. లేనియెడలే భవిష్యత్తులో లబ్దిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.కృష్ణయ్య, రాములు, కురుమయ్య, పాండు, వెంకటేష్, చెన్నయ్య, గోపాల్, హనుమంతు, యాదయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు ధైర్యమే చదువు : సీడీపీవో





నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఆడపిల్లలకు ధైర్యమే చదవు అన్ని సీడీపీవో శోభారాణి అన్నారు. శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం ' బేటి బచావో బేటి పడావో' అనే కార్యక్రమం ద్వారా విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లీదండ్రులు తమ ఆడపిల్లలు చదువుకునేలా ప్రొత్స హించాలని కోరారు. 18 ఏండ్లు నిండిన తర్వాతే ఆడ పిల్లలకు పెండ్లీలు చేయాలని, ఎవరు కూడా బాల్య వివాహాలు చేయవద్దని హెచ్చరించారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం భాగంగా 7, 8 ,9వ తరగతులకు చెందిన విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీ ల్లో గెలుపొందిన వారికి పరీక్షా ప్యాడ్లు బహు మతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు యాశస్విని, భారతి, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ మధురవాణి, పాఠశాల ఉపాధ్యా యురాలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ప్రజా క్షేత్రంలో కేసీఆర్ ప్రభుత్వానికి శిక్ష తప్పదు



● జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి
● నేటి నుంచి శక్తి కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ సమావేశాలు

నవతెలంగాణ-ఆమనగల్

రాబోయే ఎన్నికల ప్రజా క్షేత్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి శిక్ష తప్పదని జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. గురువారం ఆమనగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆచారి స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. బీజేపీ జాతీయ కమిటీ పిలుపు మేరకు నేటి నుంచి ఈనెల 25వ తేదీ వరకు కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్న 95 శక్తి కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అదేవిధంగా నియోజక వర్గంలో 262 బూత్ కమిటీల్లో బీజేపీ జెండాలు ఆవిష్కరించి ఇంటింటికీ కమలం పువ్వు కార్యక్రమాన్ని నిర్వవహించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని చెప్పారు. మండలంలోని మంగళపల్లి గ్రామంలో శుక్రవారం ప్రారంభమయ్యే స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు విచ్చేయనున్నట్టు ఆచారి అన్నారు. ఈసమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ ఎన్నం శేఖర్‌రెడ్డి, నాయకులు వరి కుప్పల శ్రీను, లక్య నాయక్, పాతకోట శివ, కేకే శ్రీను, ఉప్పుల నర్సింహ, వరికుప్పల శ్రీనివాస్, గుండ్రాతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్టీయూ సంఘం ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-షాబాద్



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి పీఆర్‌టీయూ సంఘం ఎనలేని కృషి చేసిందని పీఆర్టీయూ మండలాధ్యక్షులు సుదర్శన్ అన్నారు. గురువారం షాబాద్‌లో పీఆర్టీయూ 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షాబాద్‌లో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ గత 52 ఏండ్లుగా పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యాదయ్య, సంఘం నాయకులు బందయ్య, నర్సింహులు, డేవిడ్‌రెడ్డి, లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్ గౌడ్, జయరాం, రవీందర్‌రెడ్డి, హన్మంతు, ఖాజ్పాషా, నర్సింలు, ప్రశాంత్, కృష్ణయ్య సింహాద్రినాయ ఎడు, గణేష్ తదితరులు ఉన్నారు.

నారాయణపురం బస్సురూట్‌ను పరిశీలన

నవతెలంగాణ-మంచాల



ఇబ్రహీంపట్నం నుంచి బండ లేమూర్ మీదుగా నారాయణపురం వెళ్లే, ఆర్టీసీ బస్సు రూట్‌ను గురువారం ఆర్టీసీ అధికారులు పరిశీలించినట్టు బండ లేమూర్ మాజీ సర్పంచ్ పొచమోనీ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ పురం బస్సును పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు వినతిప్రతం అందించడంతో ఆర్టీసీ అధి కారులు రోడ్డు పరిశీలించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వట్టి వెంకటేష్, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి జోగు శ్రీనివాస్

నిరుపేదలందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించడమే లక్ష్యం





● ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి

మండలం పడమటి తండా గ్రామపంచాయతీలో తాళ్లగుట్ట తండాలో గురువారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,తండా ప్రజలు గిరిజన నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో వివిధ కాలనీలో గల్లీలో పర్యటించి ప్రజల సమస్యల మేరకు తెలుసుకుని అత్యవసర పనులు ప్రజల కోరిక మేరకు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న శ్రీ సేవాలాల్ గుడి, మేరమ్మ, మహంకాళి గుడి నిర్మాణానికి సహకరిస్తానని హామీచ్చారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల బాధలు తెలుసుకోవాలంటే, ఆపదలో ఉంటే సాయం చేయడంలోనూ తాను ముందంజలో ఉంటానని తెలిపారు. భావితరాల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామన్నారు. ఇలాంటి నాయకులు కల్వకుర్తి నియోజకవర్గానికి ఉండటమే అదృష్టమని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి కృష్ణనాయక్, మాజీ సర్పంచ్ ఫూల్యా నాయక్, వార్డు మెంబర్లు గోపాల్ కస్ని రఘు, పద్మ, శంకర్, గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్‌గౌడ్, గ్రామ పెద్దలు లక్ష్మణ్, రతన్, మేగ్యా, తాచిర్య, సేవ్య, బోడియా, రాము, కేశ్య గ్రామస్తులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివద్ధికి ప్రోసిడింగ్ అందజేత



నవతెలంగాణ-తలకొండపల్లి

మండలం కోరింతకుంటతండా గ్రామంలో పలు అభివృద్ధి పనుల కోసం ఉపసర్పంచ్ మూడవత్ రవీందర్ గురువారం హైదరాబాద్‌లోని జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కోరింతకుంట తండా గ్రామానికి అభివృద్ధికి సహకరించాలని కోరగా, వెంటనే స్పందించిన జడ్పీటీసీ నిధుల నుంచి రూ. 5 లక్షల ప్రోసిడింగ్ గ్రామ ఉపసర్పంచ్ మూడవత్ రవీందర్‌కు అందజేశారు. దీంతో వారంతా జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్‌కు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డమీదతండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్, గ్రామ ఉపసర్పంచ్ మూడవత్ రవీందర్, బాలు, సక్రు, చందర్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్థంభ, నవగ్రహ విగ్రహాప్రతిష్ఠాపన మహెూత్సవాలు



నవతెలంగాణ-షాబాద్

సర్దార్ నగర్ గ్రామంలో రెండు రోజుల పాటు ధ్వజస్థంభ, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహెూత్సవాలు నిర్వహిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ మునగపాటి స్వరూప నర్సిం హులు తెలిపారు. గురు వారం మండపారాధన, పంచామృత అభిషేకం, ధాన్య ధివాసం, రు ద్రహెూమం, చండీహెూమం కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా పురోహితులు ధ్వజాస్థంబాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కొత్తూరు

గ్రామంలో విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉండి ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని గూడూరు గ్రామ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా విమర్శించారు. గూడూరు నుంచి వ్యవసాయ పొలాలకు వెళ్లే విద్యుత్ లైను హనుమాన్ ఆలయ సమీపంలో కొంత కాలంగా విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని ఆయన కోరారు.

కంటి చూపుతోనే రంగుల ప్రపంచాన్ని చూడగలం : ఎంపీపీ



నవతెలంగాణ-కొడంగల్

కంటి చూపుతోనే రంగుల ప్రపంచాన్ని చూడగలమని ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ అన్నారు. దౌల్తాబాద్ మండలం ఈర్లపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కండ్లల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమం సీఎం కేసీఆర్ ప్రారంభించారన్నారు. 18 ఏండ్లు పై బడిన ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకుని, లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ రమాదేవి, భాను ప్రకాష్, రవీందర్, వెంకట్ రాములు, బందేప్ప, వెంకటయ్య, కిషన్ పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బషీరాబాద్

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం తాండూర్ అంబేద్కర్ చౌక్ దగ్గర పీఆర్టీయూ టీఎస్ సంఘం 52వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పీర్టీయూ మండల అధ్యక్షులు కె. నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, పీర్టీయు జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు మహేష్ కుమార్, ఈశ్వర్, మండల ఉపాధ్యాయులు గోవింద్, రాములు, మురహరి, మొలాన, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

శివస్వాములకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-దోమ

కఠోర దీక్షలు చేస్తూ ఉపవసాలతో శివనామ స్మరణతో 41 రోజులు మాల ధరించి ప్రత్యేక భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న శివమాల స్వాములకు దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి ముస్లిం ఆశావర్కర్లు పండ్లు పంపిణీ చేశారు.శివస్వాముల చేసే దీక్షలు చాలా గొప్పవని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ ఫర్జన అతియా, శివస్వాములు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగించుకోవాలి

సర్పంచ్ కల్పనవెంకటేష్



నవతెలంగాణ-దోమ

కంటి వెలుగు ప్రోగ్రాంను గ్రామస్తులు సద్వినియోగించుకోవాలని సర్పంచ్ అలిగేరి కల్పన వెంకటేష్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని గంజిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్స్ బి.నర్సమ్మ, ఎం.లావణ్య కె. వెంకటమ్మా, కె.రాజు, ఆర్.ముంగిలి బై, దిటిటి శ్రీనివాస్, గ్రామ పెద్దలు శేఖర్, మోహన్ సింగ్, స్యాధుల, వెంకట్ రాములు, దశరథ్, శ్రీనివాస్, రాంసింగ్, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితులు ఉన్నారు.



సీసీ కెమెరాలతోనే నేరాలు నియంత్రణ





- ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం
- ఎస్పీ కోటిరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

నేరాల నియంత్రణలో, గ్రామాల సంరక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని కుల్కచర్ల గ్రామంలో 30, పుట్టపహాడ్ గ్రామంలో 16, కుసుమసముద్రంలో 16, తిరుమలపూర్ గ్రామంలో 16, కామునిపల్లిలో 12, కుల్కచర్ల అయ్యప్పస్వామి దేవాలయంలో 04, బండవెల్కచెర్ల గ్రామంలో, పాంబండ దేవాలయంలో 16 నూతనంగా ఏర్పాటు చేసిన 110 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ..ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. గ్రామస్తులు, పోలీసులు స్నేహంతో ఉంటు, ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాలలో నేరగాళ్ళ ఆటలు సాగవని దొంగతనం కేసులలో, ఆక్సిడెంట్ కేసులలో, శాంతిభద్రతలను విఘాతం కల్గించిన కేసులలో, ఈవ్ టీజింగ్ కేసులలో అనేక కేసులు ఛేదించినట్టు వెల్లడించారు. యువకులు ఆవేశంలో క్రిమినల్ కేసులలో పరోక్ష్యంగా గానీ, ప్రత్యేక్షంగా గానీ పాల్పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. పెద్దలు, ఉపాధ్యాయులు ఆ యువకులకు అవగాహన కల్పించి, వారిని ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని కోరారు. ప్రజలందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యమ్మహరిశ్చందర్, జెడ్పీటీసీ రాందాస్ నాయక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు రాజు, టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేరి రాంరెడ్డి, స్థానిక ఎంపిటిసి సిహెచ్ ఆనందం, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జానకిరామ్, డి.ఎస్.పి కరుణ సాగర్ రెడ్డి, సీఐ వెంకట్రామయ్య, స్థానిక ఎస్సై గిరి, దోమ ఎస్ఐ విశ్వజన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, యువజన సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





డబ్బులు దండుకునేందుకే ధరణి



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-కొత్తూరు

ధరణి ఓ మోసమని డబ్బులు దండుకునేందుకు ధరణి పథకాన్ని తీసుకువచ్చారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీర్లపల్లి శంకర్ ఆరోపించారు. 'హాత్ సే హాత్ జోడో' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మల్లాపూర్, మల్లాపూర్‌తండా, మక్తగూడ, పెద్దగుట్ట తండా, గూడూరు, రెడ్డిపాలెం, అక్కినేని గూడ కుమ్మరి గూడ, స్టేషన్ తిమ్మాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాల వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగారు. గ్రామాల్లో ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ చేయబోయే అభివృద్ధి గురించి వివరించారు. అమ్మలు అక్కలు చెల్లెళ్లు తలుచుకుంటే కాంగ్రెస్ రాజ్యం మళ్లీ వస్తుందంటూ సూచించారు. మహిళా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇచ్చే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పథకం ద్వారా పేదోడు నడ్డి విడిచి డబ్బులు దండుకునేందుకే ధరణిని తీసుకువచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు నేరుగా రూ.2 లక్షలు మాఫీ చేస్తుందన్నారు. రుణమాఫీతో పాటు ఎకరాకు 10 వేల రూపాయల పెట్టుబడి అందజేస్తామని హామీనిచ్చారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేవనీ గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్‌కు ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని, మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తీసుకు వస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ అధ్యక్షులు జంగ నరసింహ, నాయకులు బాబర్ ఖాన్, ఎమ్మె సత్తయ్య, గూడూరు ఉపసర్పంచ్ దయానంద్‌గుప్తా, గూడూరు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సర్వీ గారి దయాకర్ రెడ్డి, నాయకులు వడ్డే శేఖర్, యెల్లారం ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దేపల్లి కుమార్‌గౌడ్, తీగాపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఉప్పలి మల్కయ్య



నవతెలంగాణ-యాలాల

ప్రజాసంఘాల నాయకులను ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేసినా, ఉద్యమాలు ఆపలేరని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఉప్పలి మల్కయ్య అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ సమీపంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారు. పేదలకు ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు కేవీపీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పలి మల్కయ్య బయలుదేరగా యాలాల పోలీసులు గురువారం ఉదయం నాలుగు గంటలకే ఇంటి నుంచి పోలీసులు అడ్డుకుని ముందస్తు అరెస్ట్ చేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దొరల రాజ్యం నడుస్తుండడం దుర్మార్గమన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఎనిమిదేండ్లలో బీఆర్ఎస్ పాలనలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వకపోవడం గమనార్హం. ప్రజాస్వామ్య దేశంలో పేదల పక్షాన ఆందోళన, నిరసన, తెలియజేసే హక్కును ప్రభుత్వాలు హరించడం సరైంది కాదన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి, పేదలందరికీ ఇండ్ల నిర్మాణానికి సొంత ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో ఉన్న అయ్యప్ప కొండ దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి. రేగట్టి శ్రీలత శ్రీనివాస్ (సహారా శ్రీను) ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరిగిన విగ్రహాల ప్రతిష్ఠాపన మహెూత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి.ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభమైన విగ్రహాల ప్రతిష్ఠాపన మహెూత్సవాల్లో గణపతి, భవాని, రామలింగేశ్వర స్వామి, నంది, వీరభద్ర స్వామి, నాగులు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను గురుసిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వామి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలతో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, చంద్రశేఖర శివాచార్య, నయనాచారి, రేగట్టి కౌసల్య చిన్న చంద్రయ్య, రేగట్టి అంబిక మురళి, గజ్జె నరేష్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య, సీనియర్ నాయకులు గోరటి నర్సింహ, అర్చకులు మల్లికార్జున్, శివ స్వాములు సాయిలు, నాగిళ్ల శీను, అశోక్, అంజయ్య, వెంకటయ్య, గుండ్రాతి కుమార్ గౌడ్, వెంకట్, పద్మ ప్రశాంత్, గణేష్, మహేష్, దుర్గాప్రసాద్, నరేష్, శేఖర్, యాది, చెర్రీ, కుమార్, గోవర్ధన్, జంగయ్య దేవరాజు, శివ గౌడ్, నరేష్, శ్రీహరి, సిద్దు, వెంకటేష్, బాలస్వామి, అంజి, రాజు పాల్గొన్నారు.



మినీ అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం అండ

- మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-చేవేళ్ల

మినీ అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మినీ అంగన్‌వాడీ టీచర్స్ (బీ ఆర్ఎస్‌కేవీ) రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్‌ను కలిసి మినీ అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ల విధులు, ఆయా విధులు రెండు పనులు మినీ అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్నారని అన్నారు. చాలీ చాలని వేతనాలతో మినీ అంగన్‌వాడీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వెల్లడించారు. మినీ అంగన్వాడీ టీచర్లకు ఏలాంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్‌వాడీలుగా గుర్తించాలని మంత్రి వర్యులు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో మినీ అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అ్యక్షురాలు ఏ.వరలక్ష్మి, రంగారెడ్డి జిల్లా మినీ అంగన్వాడీ అధ్యక్షురాలు భారతి, మహేశ్వరి, శంకరమ్మ, హేమలత, శమంత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

చలో ఇందిరాపార్క్ మహాధర్నాకు తరలిన నాయకులు



నవతెలంగాణ-తుర్కయాంజల్

అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలనీ, ఇండ్ల స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు నిర్మాణానికి కేటాయించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. గురువారం ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపు మేరకు హైదరాబాదులోని ఇందిరా పార్క్ సమీపంలో నిర్వహించిన మహా ధర్నాకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ నుంచి ఆర్డీవో కార్యాలయంలో అర్జీలు పెట్టుకున్న వందలాది మంది నిరుపేదలు రాగన్నగూడలోని తుర్కయంజాల్ మున్సి పాలిటీ కార్యాలయం నుంచి సీఐటీయూ నాయకులు డి. కిషన్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు మంచాల మాజీ జడ్పీటీసీ పగడాల యాదయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్‌లు జెండా ఊపి ప్రారంభించారున. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు బోడ సామేల్, డి. జగదీష్, ప్రకాష్ కారత్, రామకృష్ణారెడ్డి, ముసలయ్య, పంది జంగయ్య, తుర్క యంజాల్ మున్సిపాలిటీ ప్రజాసంఘాల నాయకులు తులసి గారి, నరసింహ ఇల్లూరి భాస్కర్, కందుకూరి శారద, కొండిగారి శంకర్, మల్యాద్రి రత్నమ్మ, యాదగిరి, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, కుటుంబ పాలనతో విసిగిపోతున్న ప్రజలు

- కాంగ్రెస్ సీనియర్ నేత కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ-షాద్ నగర్

అవినీతి కుటుంబ పాలనతో ప్రజలు విసుగు చెందారని, కుటుంబ పాలనకు చమరగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కొన సాగుతున్న 'హాత్ సే హాత్ జోడో యాత్ర' మున్సి పాలిటీలోని 15, 16 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు రోజులు దగ్గర పడ్డాయన్నారు. కన్యా కుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ యాత్రకు దేశంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చిందన్నారు.తెలంగాణ ప్రజలందరూ సోనియా గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. 60 రోజులపాటు షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుని, వారి పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు. ప్రజల ఆదర అభిమానాలతోనే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి వారి ఆశయాలను సుసాధ్యం చేస్తామని హామీ ఇస్తూ యాత్రను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, బి. యస్ సుధీర్,ఎడ్లశ్రీకాంత్ గౌడ్, పరుశురాం, పెండ్లిమడుగు వంశీగౌడ్, ఉదయ్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కాట సుధీర్, మెరజ్, మాదారం నరసింహ, సోమ్లా నాయక్, జాండ్ల గూడెం శ్రీనివాస్‌గౌడ్, టైగర్ రవీందర్‌నాయక్, జనార్ధన్‌రెడ్డి, ఎలికట్ట అశోక్, అనిమి మహేష్, శివ, బోయినపల్లి నరేష్, సురేందర్, ఆవుల శ్రీకాంత్, విరమోని శ్రీను, సురేందర్, విష్ణు మూర్తి, లింగారెడ్డి గూడా వెంకటేష్, మహేందర్, ఇబ్రహీం, మహేందర్, ప్రశాంత్ , సబ్బేర్, నిస్సార్ సమ్మి, విష్ణు, రజనీకాంత్, శ్రీశైలం,సద్దాం, మహేందర్, పవన్, సల్మాన్, వెంకటేష్, రాజు, బాలు,రుద్విన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం





నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన నక్కపోతు లలిత అనారోగ్యంతో బాధపడుతు బుధవారం మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, తలకొండపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్ గురువారం బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తన ట్రస్ట్ ద్వారా మతురాలి కుటుంబానికి స్థానిక నాయకులతో రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, నాయకులు రామచంద్రయ్య గౌడ్, కె.రమేష్, రాజు, దుర్గం కృష్ణయ్య యాదవ్, చెనమోని రమేష్, జలందర్, యాదగిరి, సురేష్ గౌడ్, ఆంజనేయులు, శేఖర్, తిరుపతి నాయక్, అబ్బు, రమేష్ పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

మండలం దేవుని పడకల్ గ్రామంలో గురువారం కాడమోని వెంకటేష్ ఇటీవల అకాల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబానికి గంగపుత్ర సంఘం పెద్దలు, యువకులు కలిసి తమవంతుగా బాధిత కుటుంబ సభ్యులకు రూ. 7700లు ఆర్థిక సహాయం అందజేసి, ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సర్పంచ్ శ్రీశైలం, లింగయ్య, లక్ష్మయ్యసత్తయ్య,

చెంగోల్‌లో ముగిసిన మల్లికార్జున స్వామి ఉత్సవాలు



నవతెలంగాణ-తాండూర్ రూరల్

తాండూరు మండలం చెంగోల్ గ్రామ శివారులోని మల్లికార్జున స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం వైభోగంగా జరిగింది. ఆలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయంలో రుద్రా భిషేకం, బోనాలు, పల్లకి సేవ, భజన కార్యక్రమమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో తాండూరు సాయిపుత్ర హెూమ్స్ అధినేత భావనోళ్ల శంకర్ యాదవ్, చంద్రకళ దంపతులు, పార్వతి దేవి తరుపున సూర్యవంశీ ప్రియపవన్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, హన్మయ్యల ఆధ్వర్యంలో సాయిపుత్ర హెూమ్స్ అధినేత భావనోళ్ల శంకర్ యాదవ్, చంద్రకళ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహచారు.అనంతరం ఆలయ కమిటి ప్రతిధులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం, శివపార్వతుల కళ్యాణోత్సవంలో తాండూరు జెడ్పీటీసీ గౌడ్ మంజుల, సర్పంచ్ మల్లీశ్వరీ గౌడ్, ఎంపీటీసీ రత్నమాల రాము, రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఈఓ శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ వేణుగౌడ్, మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేశం, తాండూరు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు, పెద్దేముల్ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్‌తో 'భీమదేవరపల్లి బ్రాంచి' చిత్ర బృందం

మంచి సందేశాత్మక చిత్రం

ఏబి సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ పతాకంపై అంజి వల్లుమాన్, రాజవ్వ, సుధాకర్ రెడ్డి, డా॥కీర్తి లత గౌడ్, అభిరామ్, రూప శ్రీనివాస్, సాయి ప్రసన్న నటీనటులుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'భీమదేవరపల్లి బ్రాంచి'. డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, నాయకులు అద్దంకి దయాకర్ ఈ చిత్రంలో నటించటం విశేషం. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్ర టీజర్‌ను గురువారం మంత్రి కేటీఆర్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్ర టీజర్‌ను చూసి చాలా ఇంప్రెస్ అయ్యాను. మంచి మెసేజ్ ఉన్న సినిమా అని అర్థం అవుతోంది. పూర్తి సినిమాను తప్పకుండా చూస్తాను' అని తెలిపారు.

'ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. దర్శకుడు రమేష్ చెప్పాల మంచి విషయాన్ని కామెడీ వేలో చెప్పడంతో జనాలకి ఈ సినిమా ఈజీగా రీచ్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాం. సినిమాని త్వరలోనే విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అని నిర్మాత డా॥ బత్తిని కీర్తి లత గౌడ్ అన్నారు.

సినిమాగా ఇదీ దాసరి చరిత్ర



నట్టికుమార్

దాసరి లాంటి పెద్దలు చేసిన మంచి పనులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాల్సిన కొంతమంది నేటి సినీ పెద్దలు అలాంటి వాటికి తిలోదకాలు ఇచ్చే స్థితికి చేరుకోవడం దారుణమని నిర్మాత నట్టి కుమార్ విమర్శించారు.

గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, '7 లక్షల మెడిక్లెయిమ్ పాలసీని కౌన్సిల్‌లోని ప్రతీ సభ్యుడికీ అందజేయాలి. నిధులు తక్కువగా ఉంటే కనీసం 5 లక్షల పాలసీ అయినా అందరికీ వర్తింపచేయాలి. సినీ పరిశ్రమ నిలబడటానికి దాసరి లాంటి పెద్దలు కారణం. అందుకే ఆయన సినీ జీవిత ప్రయాణాన్ని పలు అంశాలతో నేటి తరానికి అందించాలన్న సంకల్పంతో 'ఇదీ దాసరి చరిత్ర' పేరుతో ఓ సినిమాను తీయాలని నిర్ణయించుకున్నాను. అయితే ఇది బయోగ్రఫీ కాదు. మే 4న దాసరి బర్త్ డే సందర్భంగా ఈ సినిమాను ప్రారంభిస్తాం. ఏపీ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అడ్వైజర్ అలీ ఇంతవరకు సినీ పరిశ్రమ వారితో ఎలాంటి మీటింగ్ పెట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. అలాగే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చిన్న నిర్మాతల కంటే పెద్దవాళ్లతోనే సత్ సంబంధాలు కలిగి ఉంటున్నారు. ఆయన కూడా అందరినీ కలుపుకుపోవాల్సిన అవసరం ఉంది. రాబోయే నిర్మాతల మండలి ఎన్నికల్లో స్వార్థపూరితంగా వ్యవహరించే వ్యక్తులకు ఓట్లు వేయవద్దని కోరుతున్నాను. ఇకనైనా మంచి మార్పు కోసం అందరూ ముందుకు రావాలి' అని తెలిపారు.

నవచిత్రం

అందర్నీ మెప్పించే అమిగోస్



అషిక రంగనాథ్, కళ్యాణ్‌రామ్

కళ్యాణ్‌రామ్ త్రిపాత్రాభినయంలో నటించిన చిత్రం 'అమిగోస్'. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నూతన దర్శకుడు రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ నేపథ్యంలో గురువారం చిత్ర బృందం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో హీరో కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ, 'సినిమా అవుట్‌పుట్ పై అందరం చాలా నమ్మకంతో ఉన్నాం. ఓ మంచి కాన్సెప్ట్‌తోపాటు ఈ సినిమాలో నేను మూడు పాత్రల్లో నటించటం చాలా సంతోషంగా ఉంది. మూడు పాత్రలను చేసే విషయంలో అన్ని రకాల సవాళ్ళను ఎదుర్కొన్నాను. నూతన దర్శకుడు రాజేంద్రరెడ్డి ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు. అలాగే మా నిర్మాతలు సినిమా నిర్మాణంలో ఎక్కడా రాజీపడలేదు. నేడు మీ ముందుకు రాబోతున్న ఈ సినిమా తప్పకుండా మిమ్మల్ని అలరిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు.

'ఇలాంటి మంచి సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం కళ్యాణ్‌రామ్ ఎంతో కష్టపడ్డారు. ఆయనతో నటించటం చాలా గౌరవంగా భావిస్తున్నాను. ఈ సినిమా ఫలితం కోసం అందరం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాం' అని నాయిక అషిక రంగనాథ్ అన్నారు.

నిర్మాతలు నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ మాట్లాడుతూ, 'బింబిసార' వంటి ఘన విజయం సాధించిన తర్వాత కళ్యాణ్‌రామ్ నటించిన సినిమా కావడంతో ఈ సినిమాపై అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఆ అంచనాలకు మించి ఈ సినిమా ఉంటుందని కచ్చితంగా చెప్పగలం. కళ్యాణ్‌రామ్ కెరీర్‌లోనే కాకుండా మా బ్యానర్‌లోనూ మరో మంచి సినిమా అవుతుంది' అని చెప్పారు.

పేద విద్యార్థుల చదువు కోసం పోరాటం



సంయుక్త మీనన్, ధనుష్, వెంకీ అట్లూరి, సూర్యదేవర నాగవంశీ

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం 'సార్' (తెలుగు)/ 'వాతి'(తమిళం).

శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు.

ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఈనెల 17న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. ఇటీవల ఏఎంబీ సినిమాస్‌లో ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా కథానాయకుడు ధనుష్ మాట్లాడుతూ, 'ఇది నాకు చాలా ప్రత్యేకమైన రోజు. ఇది నా మొదటి తెలుగు సినిమా. చాలా సంతోషంగా ఉంది. ఒకప్పుడు తెలుగు సినిమా, తమిళ సినిమా, కన్నడ సినిమా, హిందీ సినిమా అనేవాళ్ళు. కానీ ఇప్పుడు ఇండియన్ సినిమా అనడం సంతోషించదగ్గ విషయం. ఈ కథ చాలా బాగుంటుంది. పేద విద్యార్థుల చదువు కోసం ఓ మాస్టారు చేసే పోరాటమే ఈ సినిమా. నాకు ఇంతమంచి సినిమా ఇచ్చినందుకు వెంకీ అట్లూరికి ధన్యవాదాలు. అలాగే చినబాబు, నాగవంశీకి, త్రివిక్రమ్‌కి, సంయుక్త మీనన్, హైపర్ ఆది, మా టీమ్ అందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

'లాక్‌డౌన్ సమయంలో ఈ కథ రాసుకుని, వంశీకి నెరేట్ చేస్తే, ఆయనకు నచ్చింది. లాక్ డౌన్ కావడంతో అప్పుడు హీరోలు పెద్దగా కథలు వినే ధైర్యం చేయలేదు. కానీ ధనుష్ మాత్రం కథ చెప్పడానికి రమ్మన్నారు. ఈ సినిమా ఆయన చేసినా, చేయకపోయినా ఆయనకు కథ చెప్పానన్న సంతృప్తి నాకు చాలు అనుకున్నాను. కానీ ఆయన కథ వినగానే ఈ సినిమా చేస్తున్నాను అనడంతో నాకు ఆ ఆనందంలో మాటలు రాలేదు. నాకు ఈ అవకాశమిచ్చిన వంశీకి, ధనుష్‌కి జీవితాంతం రుణపడి ఉంటాను. ఓ మంచి సినిమా చేశామనే సంతృప్తి ఉంది' అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

నాయిక సంయుక్త మీనన్ మాట్లాడుతూ,'ఇందులో ఓ మంచి పాత్ర పోషించినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమా అందరినీ అలరిస్తుంది' అని అన్నారు. ఈ వేడుకలో ఈ చిత్రంలో నటించిన స్టూడెంట్స్, టీమ్‌తో కలిసి 'మాస్టారు.... మాస్టారు' గీతాన్ని హీరో ధనుష్ ఆలపించడం విశేషం.

ఆటలు



ఫార్ములా-ఈ రయ్ రయ్

- నేడు ఫార్ములా ఈ ప్రాక్టీస్ రేసు
- సిద్ధమైన హైదరాబాద్ స్ట్రీట్‌సర్క్యూట్

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రతిష్టాత్మక ఎఫ్ఐఏ ఫార్ములా-ఈ రేసుకు రంగం సిద్ధమైంది. సుమారు దశాబ్దకాలం అనంతరం భారత్ ఓ ఎఫ్ఐఏ ఫార్ములా రేసుకు ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్‌లో జరుగనున్న తొలి ఫార్ములా-ఈ రేసు కావటంతో మోటార్‌స్పోర్ట్స్ వర్గాల్లో విపరీత ఆసక్తి కనిపిస్తోంది. 11 జట్లు, 22 మంది డ్రైవర్లు నేటి నుంచి హైదరాబాద్ స్ట్రీట్‌సర్క్యూట్‌పై రయ్‌రయ్ అనిపించనున్నారు. ఫార్ములా-ఈ రేసులో భారత్‌కు చెందిన మహీంద్రా జట్టుకు హైదరాబాద్ గ్రాండ్ ప్రీ ఆతిథ్య రేసుగా నిలువనుంది. ఫార్ములా-ఈ రేసుతో మోటార్‌స్పోర్ట్స్‌కు సరికొత్త జోష్‌తో పాటు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

నేడు ప్రాక్టీస్ రేసు

ఫార్ములా-ఈ రేసు కోసం 2.835 కిలోమీటర్ల హైదరాబాద్ స్ట్రీట్‌సర్క్యూట్ సిద్ధమైంది. ఇప్పటికే 11 జట్ల జెన్ 3 రేసింగ్ కార్లు గ్యారేజ్‌లకు చేరుకున్నాయి. నేడు సాయంత్రం 4.25-5.15వరకు వరకు తొలి ప్రాక్టీస్ రేసు జరుగనుంది. ప్రధాన రేసులో పాల్గొనే రేసర్లు సహా ప్రతి జట్టులోని యువ రేసర్లు సైతం ప్రాక్టీస్ రేసులోకి దిగే అవకాశం ఉంది. 50 నిమిషాల జరిగే ప్రాక్టీస్ సెషన్‌లో రెండు గ్రూపులు 25 నిమిషాల చొప్పున ట్రాక్‌పై దూసుకెళ్లనున్నాయి.

ఉచిత ప్రవేశం : ఫార్ములా-ఈ ఈవెంట్‌కు రూ.1000 నుంచి రూ.1,25,000 వరకు టికెట్లను వివిధ విభాగాల్లో అందుబాటులో ఉంచారు. టికెట్లు కొనుగోలు చేయని అభిమానులు ఫార్ములా-ఈ మజా ఆస్వాదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ అవకాశం కల్పించింది. నేడు ప్రాక్టీస్ రేసును టికెట్ లేకుండా ఉచితంగా వీక్షించే అవకాశం ఇచ్చింది.



'మల్లయుద్ధ' రెజ్లింగ్ చాంపియన్‌షిప్ ఆరంభం



- ఉత్సాహంగా తొలి రోజు కుస్తీ పోటీలు

హైదరాబాద్ : ముఖేశ్ గౌడ్ మెమోరియల్ 'మల్లయుద్ధ' రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు గురువారం ఎల్బీ స్టేడియంలో ఘనంగా ఆరంభమయ్యాయి. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన రెజ్లింగ్ క్రీడాకారులను గుర్తించి, జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యేందుకు అవసరమైన ఉపకార వేతనాలు అందించే బృహత్తర లక్ష్యంతో శ్రేష్ఠ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కుస్తీ పోటీలను మాజీ మంత్రి, బిజెపీ జాతీయ ఉపాధ్యక్షులు డికె అరుణ ప్రారంభించారు. ' ముఖేశ్ గౌడ్ రెజ్లర్‌గా కెరీర్‌ను మొదలుపెట్టారు. ఆయన స్మారకార్థం రూ.35 లక్షల నగదు బహుమతితో కుస్తీ పోటీలను ఈ స్థాయిలో నిర్వహించటం అభినందనీయం. శ్రేష్ఠ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్ర రెజ్లర్లు ఉన్నత స్థాయికి చేరుకోవాలని' డికె అరుణ ఆకాంక్షించారు. శ్రేష్ఠ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విక్రమ్ గౌడ్‌తో కలిసి డికె అరుణ పోటీలను ప్రారంభించారు. తొలి రోజు పురుషుల అండర్-15, అండర్-17 విభాగాల్లో కుస్తీ పోటీలు జరిగాయి. 17 విభాగాల్లో 700 మంది రెజ్లర్లు పోటీపడుతున్న రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్ పోటీలు ఫిబ్రవరి 12న ముగియనున్నాయి.

రవీంద్రజాలం

జామ్తాలో టీమ్ ఇండియా జాతర. బంతితో రవీంద్ర జడేజా (5/47) ఐదు వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టగా.. బ్యాట్‌తో కెప్టెన్ రోహిత్ శర్మ (56 బ్యాటింగ్) అజేయ అర్ధ సెంచరీతో దండెత్తాడు. కీలక టాస్ ఓడినా.. అటు బంతితో, ఇటు బ్యాట్‌తో అదరగొట్టిన టీమ్ ఇండియా నాగ్‌పూర్‌లో తొలి రోజు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగులకే కుప్పకూలగా, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 77/1తో కొనసాగుతుంది.


- జడేజా ఐదు వికెట్ల ప్రదర్శన
- ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 177/10
- రోహిత్ అజేయ అర్ధ సెంచరీ
- భారత్ తొలి ఇన్నింగ్స్ 77/1

నవతెలంగాణ-నాగ్‌పూర్

రవీంద్ర జడేజా (5/47) పునరాగమనంలో మాయ చేశాడు. లంచ్ తర్వాత ఆసీస్‌ను ఖతం చేసిన జడేజా..బోర్డర్-గవాస్కర్ తొలి టెస్టులో భారత్‌కు ఆరంభ ఆధిక్యత అందించాడు. జడేజాకు తోడు అశ్విన్ (3/42) మెరవటంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగులకే కుప్పకూలింది. ఓ దశలో 2/2 నుంచి 84/2తో కోలుకున్న ఆస్ట్రేలియా.. చివరి ఐదు వికెట్లను 15 పరుగులకే చేజార్చుకుంది. మార్నస్ లబుషేన్ (49, 123 బంతుల్లో 8 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (37, 107 బంతుల్లో 7 ఫోర్లు), అలెక్స్ కేరీ (36, 33 బంతుల్లో 7 ఫోర్లు), పీటర్ హ్యాండ్స్‌కాంబ్ (31, 84 బంతుల్లో 4 ఫోర్లు) ఆస్ట్రేలియాకు గౌరవప్రద స్కోరు అందించారు. కెప్టెన్ రోహిత్ శర్మ (56 బ్యాటింగ్, 69 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధ సెంచరీతో కదం తొక్కాడు. కెఎల్ రాహుల్ (20, 71 బంతుల్లో 1 ఫోర్) రోహిత్‌తో కలిసి శుభారంభం అందించాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి అశ్విన్ (0 బ్యాటింగ్) జతగా రోహిత్ అజేయంగా నిలిచాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో మరో 100 పరుగుల వెనుకంజలో నిలిచింది.

సెషన్ 1 : షమి, సిరాజ్ దూకుడు

టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి రోజు పిచ్ నుంచి పరుగులు రాబట్టే ఆలోచనలో ఉన్న ఆస్ట్రేలియాకు పేసర్లు షాక్ ఇచ్చారు. మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్ తొలి మూడు ఓవర్లలోనే ఆసీస్‌ను కంగారు పెట్టారు. డెవిడ్ వార్నర్ (1) వికెట్‌ను షమి గాల్లో ఎగరేయగా.. ఖవాజ (1)ను సిరాజ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. 2/2తో ఆస్ట్రేలియా కష్టాల్లో పడింది. మార్నస్ లబుషేన్ (49), స్టీవ్ స్మిత్ (37) ఈ దశలో కంగారూలను నిలబెట్టారు. మూడో వికెట్‌కు 82 పరుగుల విలువైన భాగస్వామ్యం జోడించారు. ఆరంభంలోనే ఓపెనర్లను అవుట్ చేసిన టీమ్ ఇండియా.. ఆ తర్వాత వికెట్ కోసం చెమటోడ్చింది. భారత బౌలర్లను స్మిత్, లబుషేన్ పరీక్షించారు. లంచ్ విరామ సమయానికి ఆస్ట్రేలియా 76/2 వద్ద నిలిచింది.



సెషన్ 2 : స్పిన్ మాయజాలం

ఉదయం సెషన్లో పేసర్ల దెబ్బ నుంచి కోలుకున్న ఆస్ట్రేలియాను.. లంచ్ తర్వాత స్పిన్నర్లు వేటాడారు. వరుస బంతుల్లో మార్నస్ లబుషేన్ (49), మాట్ రెన్షా (0)లను వెనక్కి పంపిన జడేజా.. భారత్‌ను రేసులోకి తీసుకొచ్చాడు. జడేజా మాయజాలంతో ఆసీస్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. స్టీవ్ స్మిత్ (37)ను సైతం తెలివిగా అవుట్ చేసిన జడేజా.. పీటర్ హ్యాండ్స్‌కాంబ్ (31), టాడ్ మర్ఫీ (0)లను సైతం సాగనంపి పునరాగమనంలో ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అశ్విన్ సైతం వికెట్ల వేటలో జతకలవటంతో ఆస్ట్రేలియా 63.5 ఓవర్లలో 177 పరుగులకే కుప్పకూలింది. అలెక్స్ కేరీ (36) వికెట్‌తో టెస్టుల్లో అశ్విన్ 450 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. టీ విరామ సమయానికి 174/8తో నిలిచిన ఆస్ట్రేలియా.. మూడో సెషన్ ఆరంభంలోనే చివరి రెండు వికెట్లు చేజార్చుకుంది.

సెషన్ 3 : రోహిత్ శర్మ అర్థ సెంచరీ

ఆస్ట్రేలియా బ్యాటర్లు తంటాలు పడిన పిచ్‌పై భారత కెప్టెన్ రోహిత్ శర్మ (56 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీ సాధించాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే పాట్ కమిన్స్‌పై మూడు బౌండరీలు బాదిన రోహిత్ శర్మ ధనాధన్ ఆరంభాన్ని అందించాడు. సుమారు ఏడాది తర్వాత టెస్టు మ్యాచ్ ఆడుతున్న రోహిత్ శర్మ జామ్తా పిచ్‌పై కదం తొక్కాడు. వైస్ కెప్టెన్ కెఎల్ రాహుల్ (20)తో కలిసి తొలి వికెట్‌కు 76 పరుగులు జోడించాడు. తొలి రోజు మరో ఏడు బంతుల్లో ముగియనుండగా కెఎల్ రాహుల్ వికెట్ కోల్పోయాడు. అరంగేట్ర స్పిన్నర్ టాడ్ మర్ఫీ (1/13) ఆసీస్‌కు బ్రేక్ సాధించాడు. నైట్‌వాచ్‌మన్ రవిచంద్రన్ అశ్విన్ (0 నాటౌట్) తోడుగా రోహిత్ శర్మ అజేయంగా నిలిచాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 77/1 పరుగులతో కొనసాగుతుంది.

స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : డెవిడ్ వార్నర్ (బి) షమి 1, ఉస్మాన్ ఖవాజ (ఎల్బీ) సిరాజ్ 1, మార్నస్ లబుషేన్ (స్టంప్డ్) భరత్ (బి) జడేజా 49, స్టీవ్ స్మిత్ (బి) జడేజా 37, మాట్ రెన్షా (ఎల్బీ) జడేజా 0, పీటర్ హ్యాండ్‌కాంబ్ (ఎల్బీ) జడేజా 31, అలెక్స్ కేరీ (బి) అశ్విన్ 36, పాట్ కమిన్స్ (సి) కోహ్లి (బి) అశ్విన్ 6, టాడ్ మర్ఫీ (ఎల్బీ) జడేజా 0, నాథన్ లయాన్ నాటౌట్ 0, స్కాట్ బొలాండ్ (బి) అశ్విన్ 1, ఎక్స్‌ట్రాలు : 15, **మొత్తం : (63.5 ఓవర్లలో ఆలౌట్) 177.**

వికెట్ల పతనం : 1-2, 2-2, 3-84, 4-84, 5-109, 6-162, 7-172, 8-173, 9-176, 10-177.

బౌలింగ్ : మహ్మద్ షమి 9-4-18-1, మహ్మద్ సిరాజ్ 7-3-30-1, రవీంద్ర జడేజా 22-8-47-5, అక్షర్ పటేల్ 10-3-28-0, రవిచంద్రన్ అశ్విన్ 15.5-2-42-3.

భారత్ తొలి ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ నాటౌట్ 56, కెఎల్ రాహుల్ (సి,బి) టాడ్ మర్ఫీ 20, రవిచంద్రన్ అశ్విన్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 1, మొత్తం : (24 ఓవర్లలో ఓ వికెట్) 77.

వికెట్ల పతనం : 1-76.

బౌలింగ్ : పాట్ కమిన్స్ 4-1-27-0, స్కాట్ బొలాండ్ 3-1-4-0, నాథన్ లయాన్ 10-3-33-0, టాడ్ మర్ఫీ 7-0-13-1.

భరత్, సూర్యకుమార్ అరంగేట్రం



నాగ్‌పూర్‌లో టెస్టులో ఇద్దరు క్రికెటర్లు అరంగేట్రం చేశారు. తెలుగు తేజం శ్రీకర్ భరత్, సూర్యకుమార్ యాదవ్‌లు తొలి టెస్టు తుది జట్టులో నిలిచారు. మాజీ చీఫ్ కోచ్ రవిశాస్త్రి నుంచి ఈ ఇద్దరు టెస్టు క్యాప్‌లు అందుకున్నారు. పంత్ పోషించిన వికెట్ కీపర్, డ్యాషింగ్ బ్యాటింగ్ బాధ్యతలను భరత్, సూర్య పోషించనున్నారు.

నేడు కీలకం!

భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టులో రెండో రోజు కీలకం కానుంది. జామ్తా స్పిన్ స్వర్గధామం. తొలి రోజు మధ్యాహ్నం నుంచే బంతి గింగిరాలు తిరుగుతోంది. జడేజా, అశ్విన్‌లు చివరి 8 వికెట్లు పంచుకున్నారు. ఆస్ట్రేలియా 200 పరుగులైనా చేయకుండానే ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు అమోఘంగా రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు సైతం మెప్పించే దిశగా సాగుతున్నారు. సుదీర్ఘ విరామం అనంతరం టెస్టు మ్యాచ్ ఆడుతున్న రోహిత్ శర్మ ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. తొలి రోజు మూడో సెషన్లో 24 ఓవర్లలోనే బారత్ 77 పరుగులు చేసి మంచి స్థితిలో కొనసాగుతుంది.

అయితే, తొలి టెస్టులో రెండో రోజు ఆట ఫలితాన్ని శాసించనుంది. ఈ పిచ్‌పై పరుగులు చేయటం అంత సులువు కాదు. ఆ విషయం ఆస్ట్రేలియా బ్యాటింగ్‌తోనే అర్థమైంది. ఆసీస్ సైతం ఓ దశలో 84/2తో నిలిచినా.. వరుస వికెట్లతో చతికిల పడింది. ప్రస్తుతం భారత్ మంచి స్థితిలోనే నిలిచినా.. తొలి ఇన్నింగ్స్‌లో 250-300 పరుగులు చేయటం అత్యవసరం. రెండో ఇన్నింగ్స్‌లో 150 పైచిలుకు టార్గెట్‌ను ఛేదించటం సైతం జామ్తా పిచ్‌పై శక్తికి మించిన పని అవుతుంది. ఈ సంగతి భారత డ్రెస్సింగ్‌రూమ్‌కు బాగా తెలుసు. తొలి ఇన్నింగ్స్‌లో 100 పరుగుల లోటు అధిగమించి.. మరో 150 పరుగుల ఆధిక్యమైనా సొంతం చేసుకోవాలి. అప్పుడే నాగ్‌పూర్ టెస్టును గుప్పిట నిలుపుకోవచ్చు. విరాట్ కోహ్లి, చతేశ్వర్ పుజారా స్పిన్ ఆడటంలో ఇబ్బందులు పడటం భారత్‌కు ఆందోళనకరం. రిషబ్ పంత్ తరహాలో ధనాధన్ దంచుడు బాధ్యత సూర్యకుమార్ యాదవ్ తీసుకునే అవకాశం ఉంది. కె.ఎస్ భరత్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ సైతం పూర్తి స్థాయి బ్యాటర్ బాధ్యతలు పోషించగలరు. ఇది భారత్‌కు ప్రధాన బలం. నేడు వీలైనంత ఆధిక్యం సాధిస్తేనే రెండో ఇన్నింగ్స్‌లో కఠిన పిచ్‌పై లక్ష్యాన్ని సులువుగా ఛేదించేందుకు వీలుంటుంది. రోహిత్ అండ్ కో నేడు ఏం చేస్తుందో చూడాలి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815